



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

బుధవారం | 12 నవంబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 22

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం, కార్తీక మాసం బహుల పక్షం అష్టమి తె.3.58 వరకు, ఆశ్లేష రా.12.16, వర్జ్యం మ.1.14 నుంచి 2.49 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.28 నుంచి 12.07 వరకు

# ఏ ఒక్కడిని వదిలిపెట్టను

- ఉగ్రమూకలకు ప్రధాని మోడీ హెచ్చరిక
- ఢిల్లీ పేలుడుపై స్పందించిన ప్రధాని
- 12కు చేరుకున్న మృతుల సంఖ్య
- హుటాహుటిన హోంశాఖ అధికారులతో సమావేశం
- కేసు ఎన్ఐఏకి అప్పగించాలని నిర్ణయం
- ఘటనని తీవ్రంగా పరిగనిస్తున్నామన్న రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్




దేశ రాజధాని దిల్లీలో జరిగిన పేలుడు ఘటనను ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. నిందితులను ఎట్టిపరిస్థితుల్లో కూడా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. భూటాన్ పర్యటనకు వెళ్లి ప్రధాని మోదీ, ఆ దేశ రాజధాని థింపులో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన భయంకర కారు పేలుడు ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం భూటాన్ పర్యటనలో ఉన్న ఆయన, అక్కడ జరిగిన ఒక అధికారిక సమావేశంలో మాట్లాడుతూ ఈ ఘటనపై తన బాధను వ్యక్తం చేశారు. "ఎర్రకోట వద్ద చోటుచేసుకున్న పేలుడు నన్ను తీవ్రంగా కలచివేసింది. అమాయకుల ప్రాణాలు కోల్పోవడం బాధాకరం," అని ప్రధాని తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.




## అందెశ్రీ పాడెమోసీన సీఎం రేవంత్ రెడ్డి

- అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రులు
- జయ జయహే తెలంగాణ" గీతం ఇక పార్యాంశం చేర్చేందుకు నిర్ణయం తీసుకున్న మంత్రివర్గం
- ఆయన పేరుతో ఒక స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తాం
- వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తాం
- ప్రతీ పాట తెలంగాణలో స్ఫూర్తిని నింపిందన్న సీఎం

ప్రముఖ కవి, రచయిత, ఉద్యమ గొంతుక, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ పార్థీవ దేహాన్ని సందర్శించి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు వారికి ఘనంగా నివాళులర్పించారు. ఎంతోకాలంగా అత్యంత సన్నిహితంగా మెలిగిన అందెశ్రీ ఆకస్మిక మరణంతో భారమైన హృదయంతో ముఖ్యమంత్రి వారి అంతిమయాత్రలో పాల్గొని అశ్రునివాళి అర్పించారు. అంతిమయాత్రలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు అందెశ్రీ పాడె మోశారు. వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, సాహితీప్రియులు అక్షరయోధుడికి కడసారి వీడ్కోలు పలికారు.

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు




- ఐటీ, ఆటో షేర్ల దన్నుతో దూసుకెళ్లిన మార్కెట్లు
- 336 పాయింట్లు పెరిగి 83,871 వద్ద ముగిసిన సెన్సెక్స్
- 120 పాయింట్లు లాభపడి 25,695 వద్ద స్థిరపడిన నిఫ్టీ

## జూబ్లీహిల్స్ హస్తగతం షురూ




- ఎగ్జిట్ పోల్స్‌లో వెల్లడి
- అత్యంత భారీ మెజారిటీతో గెలుపు ఖాయం
- రెండో స్థానానికి కారు పార్టీ పరిమితం
- ఉనికి చాటుకోనున్న కమలం పార్టీ

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## బిహార్‌లో మళ్లీ అధికారం ఎన్‌డీఏదే

- పలు ఎగ్జిట్ పోల్స్ సర్వేలు అటే మొగ్గు
- 243 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నిక
- మెజార్టీ సీట్లు గెలుచుకోనున్న కూటమి
- మహిళలకు రూ.10 వేల నగదు పంపిణీ ప్రభావం ఎక్కువే
- మహాఘట్ బంధన్‌కు 37.9 శాతం ఓట్లకే పరిమితం




బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎగ్జిట్ పోల్స్ సర్వేలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. వీటిలో ఎన్డీఏ కూటమినే అధికారం చేపట్టబోతున్నట్లు మెజార్టీ సర్వేలు వెల్లడించాయి. పీపుల్స్ సర్వే, టైమ్స్ నౌ, ఆపరేషన్ చాణక్యలు ఎన్డీఏకే పట్టం కట్టాయి. 243 అసెంబ్లీ స్థానాలకు గాను జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమినే విజయం వరించినున్నట్లు పలు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి.

## మత్స్యకారుల అభివృద్ధికి కృషి

- గతంలో ఎన్నడూ లేని విధంగా దాదాపుగా 123 కోట్ల బడ్జెట్ కేటాయించాం
- పారదర్శకత కోసం సైన్ బోర్డు ఏర్పాటు చేశాం
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మత్స్య శాఖ క్రియాశీలకంగా మారేలా ప్రణాళికలు
- సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం
- రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

మత్స్యకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని హెచ్ఐసీసీ నోవాటెల్లో ఏర్పాటు చేసిన వరల్డ్ ఆక్వా కల్చర్ ఇండియా 2025 కాన్ఫరెన్స్ కు మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై మత్స్య శాఖపై రూపొందించిన పాటను విడుదల చేశారు.




## అంతా ఇంతే!




ఇవాల్టి నుంచి మనింటికి ఎవరూ రారు, మన మందు, మన తిండి మనమే తినాలి !

## ముగిసిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్

- 48.42 శాతం పోలింగ్ నమోదు
- 14న ఓట్ల లెక్కింపు ప్రక్రియ
- పోలింగ్ సరళి కోసం ప్రత్యేక యాప్
- ఓటర్లను తరలించేందుకు పోటీ పడ్డ పార్టీలు
- ఒక్కో పార్టీ నుండి డివిజన్‌కు వందల సంఖ్యలో ఆటోల తరలింపు
- వృద్ధులు, దివ్యాంగులను తీసుకెళ్లి ఓటేయించిన వైనం




జూబ్లీహిల్స్‌ ఉపఎన్నిక పోలింగ్ నిన్న మంగళవారం నాడు ముగిసింది. నిన్న సాయంత్రం 5 వరకు 48.42 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. సాయంత్రం 6 గంటల లోపు క్యూలైన్లలో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఈనెల 14న ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుంది. జూబ్లీహిల్స్ బైపోల్ ప్రచారం నెల రోజులుగా హోరాహోరిగా సాగింది. ముగ్గురు ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు 58 మంది ఈ ఉపఎన్నిక బరిలో నిలిచారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో 4 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు. ఓటు హక్కును వినియోగించుకునేందుకు 139 ప్రాంతాల్లో 407 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలవబోతుంది




- ఎగ్జిట్ పోల్స్ ఇదే విషయం చెప్పాయన్న మహేశ్ కుమార్ గౌడ్
- ప్రజలంతా నవీన్ వైపు నిలిచారని వ్యాఖ్య

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్, ఎగ్జిట్ పోల్ ఫలితాలపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించబోతోందని ఆయన జోస్యం చెప్పారు. అన్ని ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలంతా నవీన్ యాదవ్ వైపు నిలిచారని ఆయన పేర్కొన్నారు.

## ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా కృషి చేయాలి

- రాష్ట్రంలో 2.74 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు
- 73,696 మంది రైతులు భాగస్వామ్యమయ్యారు
- వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి




ఆయిల్ పామ్ ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సచివాలయంలో మంగళవారం ఆయిల్ పామ్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి తుమ్మల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 2.74 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, ఇందులో 73,696 మంది రైతులు భాగస్వామ్యమయ్యారని తెలిపారు.



"చిత్రం మనసు చెప్పే మాట."
- లియోనార్డో డా విన్సీ



"పుస్తకాలు మానవతకు వారసత్వం."
- జార్జి బెర్నార్డ్ షా



"కవిత్వం మన ఆత్మను శాంతిపరుస్తుంది."
- రూమీ

# ముగిసిన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్

## 48.42 శాతం పోలింగ్ నమోదు

- 14న ఓట్ల లెక్కింపు ప్రక్రియ
- పోలింగ్ సరళి కోసం ప్రత్యేక యాప్
- ఓటర్లను తరలించేందుకు పోటీ పడ్డ పార్టీలు
- ఒక్కో పార్టీ నుండి డివిజన్కు వందల సంఖ్యలో ఆటోల తరలింపు
- వృద్ధులు, దివ్యాంగులను తీసుకెళ్లి ఓటేయించిన వైనం





తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ నిన్న మంగళవారం నాడు ముగిసింది. నిన్న సాయంత్రం 5 వరకు 48.42 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. సాయంత్రం 6 గంటల లోపు క్యూలైన్లలో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఈనెల 14న ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుంది. జూబ్లీహిల్స్ బైపోల్ ప్రచారం నెల రోజులుగా హోరాహోరిగా సాగింది. ముగ్గురు ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు 58 మంది ఈ ఉపఎన్నిక బరిలో నిలిచారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో 4 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు. ఓటు హక్కును వినియోగించుకునేందుకు 139 ప్రాంతాల్లో 407 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రతతో పాటు 139 డ్రోన్లతో నిరంతర నిఘాను ఉంచి భద్రతా సిబ్బంది పర్యవేక్షించారు. అక్కడక్కడా చిన్న చిన్న ఉద్రిక్తలు తలెత్తగా పోలీసులు వాటిని అదుపులోకి తెచ్చారు. కాంగ్రెస్ తరఫున నవీన్ యాదవ్, బీఆర్ఎస్ తరఫున మాగంటి గోపీనాథ్ భార్య సునీత, బీజేపీ తరఫున లంకల దీపక్రెడ్డి పోటీ చేస్తున్నారు. ఈ నెల 14న వీరి భవితవ్యం బహిర్గతం కానుంది. ప్రత్యేక యాప్లో పోలింగ్ సరళి : పోలింగ్ సరళిని ఎన్నికల సంఘం ఆన్లైన్లో ప్రత్యేక యాప్ ద్వారా నమోదు చేసింది. ప్రిసైడింగ్ అధికారి ప్రతి రెండు గంటలకు ఒకసారి ఈ వివరాలను నమోదు చేశారు. ఓటర్ల సెల్ఫోన్లను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించలేదు. సెల్ఫోన్ల డిపాజిట్ కోసం కేంద్రాల వద్ద ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. 58 మంది అభ్యర్థులు పోటీ చేస్తుండటంతో నాలుగు బ్యాలెట్ యూనిట్లు వినియోగించారు. ఒక్కో యూనిట్లో 16 మంది పేర్లు, ఫొటోలు ఉన్నాయి. చివరి బ్యాలెట్ యూనిట్లో 59వ నంబరుగా నోటా బటన్ అనేది ఉంటుంది.

గత ఎన్నికల్లో జూబ్లీహిల్స్లో పోలింగ్ శాతం : జూబ్లీహిల్స్లో పోలింగ్ శాతం కీలకంగా మారనుంది. గత ఎన్నికల సరళిని చూస్తే ఎప్పుడూ కూడా 50 శాతం దాటలేదు. 2024లో 45.59 శాతం మంది ఓట్లు వేశారు. 2023లో 47.58 శాతం మాత్రమే ఓట్లు పోలయ్యాయి. అదే 2019లో 39.89 శాతం, 2018లో 45.59 శాతం, 2014లో 50.18 శాతం ఓటింగ్ శాతం నమోదు అయింది. ఈ నియోజకవర్గంలో మొత్తం 4 లక్షల ఓట్లు ఉండగా, 2 లక్షల ఓట్లయినా పోల్ అవుతాయా అనేది ప్రశ్నగా మిగిలింది. ఈసారి పోలింగ్ శాతాన్ని పెంచేందుకు అదనంగా 1 గంట సమయాన్ని పొడిగించారు. ఓటర్లను తరలించేందుకు పార్టీల నేతలు పోటాపోటీ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటర్లను తరలించేందుకు పార్టీల నేతలు పోటాపోటీగా ఏర్పాట్లు చేసుకున్నారు. నివాస స్థలాలకు దూరంగా బూత్లు ఉండటంతో వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణులను తామంటే తాము తరలిస్తామని ముందే ఒప్పందం చేసుకుంటూ పోటీ పడ్డారు. ఇరుకైన రహదారులుండే బస్తీలు అధికంగా ఉండటంతో ఒక్కో పార్టీ డివిజన్కు వందల సంఖ్యలో ఆటోలను సైతం బుక్ చేసుకున్నాయి. వృద్ధులు, దివ్యాంగులను తీసుకెళ్లి ఓటేసిన అనంతరం క్షేమంగా ఇంటికి చేరుస్తామని హామీ ఇచ్చారు.

## జూబ్లీహిల్స్లో కాంగ్రెస్ గెలవబోతుందన్న టీపీసీసీ చీఫ్

- ఎగ్జిట్ పోల్స్ ఇదే విషయం చెప్పాయన్న మహేశ్ కుమార్ గౌడ్
- ప్రజలంతా నవీన్ వైపు నిలిచారని వ్యాఖ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్, ఎగ్జిట్ పోల్ ఫలితాలపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించబోతోందని ఆయన జోస్యం చెప్పారు. అన్ని ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలంతా నవీన్ యాదవ్ వైపు నిలిచారని ఆయన పేర్కొన్నారు. ఉప ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమను ముందుండి నడిపించారని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. నవీన్ యాదవ్ తప్పకుండా గెలుస్తారని, ఆయన విజయం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ టీపీసీసీ చీఫ్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంలో తాము సఫలీకృతం చెందామని ఆయన అన్నారు.

# ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా కృషి చేయాలి

- రాష్ట్రంలో 2.74 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు
- 73,696 మంది రైతులు భాగస్వామ్యమయ్యారు
- వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆయిల్ పామ్ ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సచివాలయంలో మంగళవారం ఆయిల్ పామ్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి తుమ్మల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 2.74 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, ఇందులో 73,696 మంది రైతులు భాగస్వామ్యమయ్యారని తెలిపారు. 2021-22 నుండి ఇప్పటి వరకు 2.28 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చినట్టు వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 1.25 లక్షల ఎకరాల లక్ష్యం నిర్ధేశించగా, ఇప్పటివరకు 31,158 ఎకరాల్లో మాత్రమే సాగు జరిగినట్టు చెప్పారు. మార్చి నాటికి మిగిలిన 93,842 ఎకరాలు సాగులోకి రావాల్సి ఉందని సూచించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ "రాష్ట్రవ్యాప్తంగా ఆయిల్ పామ్ సాగుకు 12 లక్షలకు పైగా అనువైన భూమి ఉంది. వచ్చే నాలుగు సంవత్సరాలపాటు ప్రతి ఏడాది రెండు లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా పని చేయాలి. మూడు సంవత్సరాల్లో పది లక్షల ఎకరాల విస్తీర్ణంలో సాగుతో తెలంగాణ దేశంలోనే ఆయిల్ పామ్ ఉత్పత్తిలో మొదటి రాష్ట్రంగా నిలుస్తుంది" అని అన్నారు.

గత ఐదు సంవత్సరాల్లో రాష్ట్రానికి 6.54 లక్షల ఎకరాల లక్ష్యం కేటాయించగా, కేవలం 2.28 లక్షల ఎకరాలు మాత్రమే సాగులోకి వచ్చిందని తెలిపారు. ఆయిల్ పామ్ విస్తరణలో నిర్లక్ష్యం వహించే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తక్కువ పురోగతి ఉన్న జిల్లాలుగా వరంగల్, నారాయణపేట, వనపర్తి, రాజన్న సిరిసిల్ల, గద్వాల్, కరీంనగర్, నిజామాబాద్, జగిత్యాల, ఆదిలాబాద్ జిల్లాలను గుర్తించినట్టు తెలిపారు. ఈ జిల్లాల్లో ఆయా కంపెనీలు లక్ష్యాలకు అనుగుణంగా వేగంగా పనిచేయాలని మంత్రి ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగు విస్తరణలో కంపెనీలు మరింత బాధ్యతతో వ్యవహరించాలని, ప్రతి కంపెనీ తమ పరిధిలోని జిల్లాల్లో సరిపడా సిబ్బందిని నియమించుకొని, రైతులతో ప్రత్యక్ష సంబంధం కలిగి ఉండాలని సూచించారు. తోటల యాజమాన్యంలో నీటి వినియోగం, ఎరువుల పంపిణీ, అంతర పంటలు, కలుపు నివారణ వంటి అంశాలపై పూర్తి దృష్టి సారించాలని చెప్పారు. కొత్త తోటలలో గెలల దిగుబడులు తగ్గకుండా పర్యవేక్షణ చేయడం, విజయవంతమైన రైతుల అనుభవాలను కొత్త రైతుల ప్రోత్సాహానికి వినియోగించడం అవసరమని సూచించారు. తక్కువ ఎత్తు, తక్కువ ఆకు పొడవు, అధిక దిగుబడి ఇచ్చే కొత్త వెరైటీ మొలకలను దిగుమతి చేసుకోవాలని, రాబోయే ఏడాదికి ఆయిల్ పామ్ మొక్కల డిమాండ్ పెరగనున్నందున ప్రతి కంపెనీ తన లక్ష్యానికి అనుగుణంగా నర్సరీలను ఏర్పాటు చేసుకొని, నాణ్యమైన మొక్కలు రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించారు.

రైతుల సందేహాల నివృత్తి కోసం కంపెనీలు తమ పరిధిలో రైతు సలహా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, రైతు వేదికల కార్యక్రమాల్లో కంపెనీ ప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొని రైతులతో చర్చించాలని ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగు విస్తరణలో విజయవంతమైన రైతులను ప్రతి రైతువేదిక కార్యక్రమంలో మాట్లాడించేందుకు ప్రయత్నించాలన్నారు. వచ్చే సంవత్సరానికల్లా ప్రతి ఉమ్మడి జిల్లాలో ఒక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ స్థాపించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఆయిల్ పామ్ విస్తరణలో వ్యవసాయ, ఉద్యాన, సెరికల్చర్, సహకార శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తక్కువ పురోగతి ఉన్న జిల్లాలపై ఉద్యానశాఖ సీనియర్ అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని, ప్రతి జిల్లాలో లక్ష్యానికి అనుగుణంగా విస్తరణ కార్యక్రమాలు జరిగేటట్టు మార్గదర్శనం చేయాలన్నారు.

రాష్ట్రంలో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీల పురోగతిపై మంత్రి సమీక్షిస్తూ, త్వరలో ప్రారంభం కానున్న ఫ్యాక్టరీల వివరాలు వెల్లడించారు. నర్మెట్ట (సిద్దిపేట)లో ఆయిల్ ఫెడ్ ఫ్యాక్టరీ 30-120 టన్నుల సామర్థ్యంతో నవంబర్ 2025లో, పెద్దపల్లి జిల్లాలో తిరుమల ఆయిల్ ఫ్యాక్టరీ 15 టన్నుల సామర్థ్యంతో జనవరి 2026లో, ఖమ్మంలో గోద్రేజ్ అగ్రోవెట్ ఫ్యాక్టరీ 15-60 టన్నుల సామర్థ్యంతో జనవరి 2026లో, వనపర్తిలో ప్రీ యూనిక్ ఫ్యాక్టరీ 15-30 టన్నుల సామర్థ్యంతో ఫిబ్రవరి 2026లో, కల్లూరు గూడెం (ఖమ్మం)లో ఆయిల్ ఫెడ్ ఫ్యాక్టరీ 15-60 టన్నుల సామర్థ్యంతో జూన్ 2026లో, బీచుపల్లి (గద్వాల్)లో ఆయిల్ ఫెడ్ ఫ్యాక్టరీ 15 టన్నుల సామర్థ్యంతో జూన్ 2026లో, ములుగు జిల్లాలో కె.ఎన్ బయో సైన్సెస్ ఫ్యాక్టరీ 10 టన్నుల సామర్థ్యంతో ఆగస్టు 2026లో ప్రారంభం కానున్నట్లు వివరించారు.

"రాష్ట్రాన్ని ఆయిల్ పామ్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధిగా మార్చడం ద్వారా రైతుల ఆదాయ వనరులు పెంచడం, దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఆయిల్ పామ్ విస్తరణతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, రైతుల ఆదాయాలు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. ఈ సమావేశంలో ఉద్యానశాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషా, ఆయిల్ పామ్ కంపెనీల ప్రతినిధులు, ఉద్యానశాఖ అధికారులు పాల్గొన్నారు.

## " సీఎం ప్రజావాణి "ని సందర్శించిన రాష్ట్ర అధికారుల బృందం

- సీఎం ప్రజావాణి స్ఫూర్తిగా ముందుకు సాగుతామన్న అధికారులు
- సీఎం ప్రజావాణి ఇంచార్జ్ జీ. చిన్నారెడ్డితో భేటీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : " సీఎం ప్రజావాణి " ని తెలంగాణ రాష్ట్ర వివిధ శాఖల అధికారుల బృందం మంగళవారం సందర్శించింది. మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో నిర్వహించిన సీఎం ప్రజావాణి పనితీరును అధికారుల బృందం సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించారు. సీఎం ప్రజావాణి సమస్యల పరిష్కారంలో అమలు చేస్తున్న తీరును స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుతామని ఆ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డితో అధికారులు భేటీ అయ్యారు. సీఎం ప్రజావాణి అమలు తీరును, ప్రజల సమస్యల పరిష్కారంలో అనుసరిస్తున్న వైఖరిని అధికారులు చిన్నారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన వివిధ శాఖల అధికారులు సీఎం ప్రజావాణిని సందర్శించి ఇక్కడి అనుభవాలతో తమ తమ జిల్లాల్లో కూడా ఇదే తరహా పద్ధతిని అనుసరిస్తామని అధికారులు పేర్కొన్నారు. సీఎం ప్రజావాణి సమన్వయ అధికారులు రాకేష్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, లక్ష్మినారాయణ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ' నక్కలగండి' నిర్వాసితులను పరామర్శించిన కల్వకుంట్ల కవిత

- సీఎం, మంత్రులను కలుస్తానని హామీ
- నిర్వాసితులకు అండగా ఉంటానని భరోసా



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నల్గొండ జిల్లాలోని ' నక్కలగండి' నిర్వాసితులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల పరామర్శించారు. ఈ సందర్భంగా వారి గోడు ను ఆమె తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ఎన్టీఆర్ హయాంలో రూపకల్పన చేసిన ఎస్ఎల్ బీసీ ఆధారంగా నక్కల గండి ప్రాజెక్ట్ కట్టాలని నిర్ణయించారు. 2009లో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం 545 కోట్లతో ప్రాజెక్ట్ ప్రణాళిక సిద్ధం చేసింది. అప్పటికీ తెలంగాణ ఉద్యమం సాగుతుండటంతో పనులు జరగలేదు. తెలంగాణ వచ్చే వరకు కూడా ఎస్ఎల్ బీసీ ప్రాజెక్ట్ పనులు నత్తనడకన సాగాయి. తెలంగాణ వచ్చాక 8 కిలోమీటర్ల వరకు టన్నెల్ తవ్వే ప్రయత్నం జరిగింది. కానీ సాంకేతిక కారణాలతో ప్రాజెక్ట్ పనులను ఆపాల్సి వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సాంకేతిక లోపాలను పట్టించుకోలేదు. దాంతో పెద్ద ప్రమాదం జరిగి ఎనిమిది మంది చనిపోయారు. ఇప్పటికి నక్కల గండి సహా మరో రెండు తాండాల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. మొథ్యా తాండా ప్రజల పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. అసలు ఈ ప్రభుత్వం ఎస్ఎల్ బీసీని ఎప్పుడు పూర్తి చేస్తుందో చెప్పాలి. ఈ కాంట్రాక్ట్ కూడా మంత్రి పొంగులేటికి చెందిన సంస్థదే. పనులు ఏ మాత్రం నాణ్యతతో చేయటం లేదని చెబుతున్నారు. చిన్న వరదకే జాలు వారుతోంది. అసలు సరిగా పనులు చేయటం లేదు. పైగా 2007 నాడే భూములు తీసుకున్నారు. కానీ ఇప్పటికీ చాలా మందికి సరైన పరిహారం రాలేదు. ఎంతో మంది పిల్లలు ఇప్పుడు పెద్దవాళ్లు అయ్యారు. 18 ఏళ్లు నిండిన వాళ్లకు కూడా ప్రభుత్వం పరిహారం ఇవ్వాలి. అప్పట్లో గజం 70 రూపాయలు అని లెక్క గట్టారు. కానీ ఇప్పుడు రేట్లు భారీగా పెరిగాయి. ఇప్పుడు రెండు లక్షలు ఇస్తామని అంటున్నారు. ఆ రేటుకే ఇళ్లను ఇవ్వాలని బెదిరిస్తున్నారు. అందుకు ఇక్కడి ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదని చెబుతున్నారు. మొన్న బర్లపాడు తాండా మొత్తం మునిగిపోతే కూడా ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పటికీ రైతుల చేతుల్లోనే వారి పొలాలు ఉన్నాయి. కానీ ప్రభుత్వ రికార్డులలో లెక్కలు లేవు. దీంతో రైతులకు రైతుభరోసా, లోన్లు, కరెంట్ ఇలా ఏమీ రావటం లేదు. రైతుల విషయంలో ప్రభుత్వానికి ఎందుకు పట్టి లేదు. ఎస్ఎల్ బీసీ టన్నెల్ పూర్తి అయ్యే వరకు కూడా రైతుల పొలాలకు అన్ని ప్రయోజనాలు అందించాలి. మార్పు అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏమీ చేస్తోంది. ఇక్కడి ఎమ్మెల్యే గారు వచ్చి ప్రజల దయనీయ పరిస్థితిని చూడాలి. అసలు ఎస్ఎల్ బీసీకే కేంద్రం నుంచి పూర్తి స్థాయిలో అనుమతి రాలే. టన్నెల్ పూర్తైనే అయితేనే నక్కల గండి ప్రాజెక్ట్ చేయాల్సి ఉంటుంది. నక్కల గండి ప్రాజెక్ట్ కోసం 2300 ఎకరాలు భూమిని సేకరించారు. మరో 700 ఎకరాలు అటవీ భూమి సేకరించాల్సి ఉంది. ఇప్పటి వరకు అటవీ భూమిని ప్రభుత్వానికి ఇవ్వలేదు. టన్నెల్ పనులు పూర్తి కాలేదు. అటవీ భూమి ఇప్పటి వరకు ఇవ్వలేదు. మరీ టన్నెల్ పనులు ఎన్నటికీ పూర్తి చేస్తారో చెప్పాలి. ప్రాజెక్ట్ అయ్యే వరకు రైతుల భూములకు మామూలు రైతుల ఇచ్చినట్లుగానే ప్రయోజనాలు ఇవ్వాలి. దాని గురించి మనం అడగాలి. అడగకపోతే ఇబ్బంది అవుతుంది. మీ తరఫున నేను ప్రభుత్వాన్ని అడుగుతా. సీఎం ని, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలుద్దాం. మనకు భేషజాలు లేవు. ఎమ్మెల్యే వస్తలేదన్న విషయం కూడా చెబుదాం. పోయిన ఇళ్లకు సంబంధించి కూడా రివైజ్డ్ ఎస్టిమేషన్ వేయాలని కోరుదాం. ముందుగా మంత్రిగారిని అడుగుదాం. ఆయన ద్వారా పనికాకపోతే త్వరాత సీఎం ను కూడా అడుగుదాం అని కవిత అన్నారు.

## జూబ్లీహిల్స్ హస్తగతం ఖరూ

- ఎగ్జిట్ పోల్స్లో వెల్లడి
- అత్యంత భారీ మెజారిటీ గెలుపు ఖాయం
- రెండో స్థానానికి కారు పార్టీ పరిమితం
- ఉనికి చాటుకోనున్న కమలం పార్టీ




హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఉపఎన్నికల పోలింగ్ విజయవంతంగా ముగిసింది. అయితే.. గెలుపు మాదంటే మాదని ప్రధాన పార్టీలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఓవైపు భారీ మెజారిటీతో గెలవబోతున్నామని కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ చెబుతుంటే.. జూబ్లీలో గెలుపు నాదే అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతా ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే.. ఎన్నికల పోలింగ్ తర్వాత విడుదల అయ్యే ఎగ్జిట్ పోల్స్ ఏ పార్టీకి ఎంత శాతం ఓట్లు రానున్నాయి..? జూబ్లీలో ఏ పార్టీ గెలవబోతుంది..? అనే వివరాలను కొన్ని పొలిటికల్ సర్వేలు ప్రకటించాయి.

ఎగ్జిట్ పోల్స్..

పబ్లిక్ పల్స్.. బీఆర్ఎస్: 41.8 శాతం, ఐఎన్సీ: 48.5 శాతం, బీజేపీ: 6.5 శాతం, ఇతరులు: 3.2 శాతం

స్మార్ట్ పోల్ సర్వే.. బీఆర్ఎస్: 42.1 శాతం, ఐఎన్సీ: 48.2 శాతం, బీజేపీ: 7.6 శాతం, ఇతరులు: 2.1 శాతం

రేస్ సర్వే.. బీఆర్ఎస్: 41 శాతం, ఐఎన్సీ: 46 శాతం, బీజేపీ: 8 శాతం, ఇతరులు: 2 నుంచి 5 శాతం

చాణక్య స్ట్రేటజీస్: బీఆర్ఎస్: 43 శాతం, ఐఎన్సీ: 46 శాతం, బీజేపీ: 6 శాతం, ఇతరులు: 5 శాతం

హెచ్ఎంఆర్.. బీఆర్ఎస్: 43.18 శాతం, ఐఎన్సీ: 48.31 శాతం, బీజేపీ: 5.84 శాతం, ఇతరులు: 2.67 శాతం

నాగన్న సర్వే.. బీఆర్ఎస్: 41 శాతం, కాంగ్రెస్: 47 శాతం, బీజేపీ: 8 శాతం

# కల్తీ నెయ్యి గాళ్ళను వెనకేసుకొస్తున్న వైసీపీ

- తిరుమల లడ్డూను అపవిత్రం చేశారు
- లడ్డూ స్కామ్ విలువ రూ.250 కోట్లు ..
- దీనిని దాచుకున్నవారు వెలుగులోకి రావాలి
- ప్రభుత్వ చీఫ్ విఫ్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిని శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తీవ్రంగా విమర్శించారు. ఆయనపై 31 క్రిమినల్ కేసులు ఉన్నాయని, 16 నెలలు జైలు శిక్ష అనుభవించి, 16 ఏళ్లుగా బెయిల్పై తిరుగుతున్నారని దుయ్యబట్టారు. సీబీఐ పిలిచినా కోర్టుకు రాకుండా, కేవలం వీడియో కాల్స్ ద్వారానే హాజరవుతానని చెప్పి రాజ్యాంగాన్ని సైతం పక్కన పెట్టారని ఆరోపించారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. 2014లో తెలుగుదేశం పార్టీ చేతిలో ఓడిపోయిన జగన్, 2019లో ఓటమి భయంతో సొంత బాబాయి వివేకానంద రెడ్డి హత్యను సానుభూతి కోసం 'ట్రంప్ కార్డు'గా ఉపయోగించుకుని గెలిచారని సంచలన ఆరోపణ చేశారు. అంతేకాకుండా, ఇసుక, లిక్కర్, అక్రమ మైనింగ్, గంజాయి మాఫియాలతోపాటు అత్యాచారాలు వంటి వాటి ద్వారా అక్రమ సంపాదనకు పాల్పడి, చివరికి దేవాలయాలను కూడా వదలకుండా అక్రమ సంపాదన ఎలా చేయాలో తన మనుషులకు నేర్పిన హీన చరిత్ర ఆయనదన్నారు. హిందువుల మనోభావాలపై, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల నమ్మకంపై గత ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణి ప్రదర్శించిందని ఆరోపించారు. వెంకటేశ్వర స్వామిని ఏమాత్రం కొలవని వై.వి. సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి వంటి నాస్తికులను టీటీడీ ఛైర్మన్లుగా నియమించి, ఈ పవిత్ర సంస్థను అపవిత్రం చేశారన్నారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో కూడా నాస్తికుడిని ఛైర్మన్గా నియమించడం జరిగిందని గుర్తు చేశారు. అమరావతిలో టీటీడీ ఆలయం కోసం చంద్రబాబు నాయుడు కేటాయించిన స్థలాన్ని జగన్ ముఖ్యమంత్రిగా ఉండి కుదించడం కూడా హిందూ మతంపై కక్ష కట్టడానికి నిదర్శనమన్నారు. జగన్మోహన్ రెడ్డి ఏ మతస్థుడో స్పష్టంగా చెప్పలేరని, సాంప్రదాయం ప్రకారం స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించలేదు. జగన్మోహన్ రెడ్డి సతీమణి తిరుమలకు రాదని ఓట్ల కోసం ఇంట్లో తిరుమల సెట్టింగ్ వేయించుకుని నాటకాలు ఆడుతున్నారని, పంతులు తీర్థం ఇస్తే దులుపుకున్నారని విమర్శించారు. ఇది కేవలం 'కల్తీ నెయ్యి' కాదని, సబ్బులు, పెయింట్లు తయారీకి వాడే రసాయనాలను కలిపి 'నెయ్యి వాసన' వచ్చే లిక్విడ్ను తయారు చేసి లడ్డూలో వాడారని ఆమె స్పష్టం చేశారు. ఈ విధంగా 63 లక్షల కిలోల కల్తీ నెయ్యి/రసాయనాలు ఉపయోగించి, రూ.250 కోట్లకు పైగా డబ్బును దోచుకున్నారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ హెచ్చరించినా పట్టించుకోలేదని, అయితే సుప్రీంకోర్టు ఆదేశాలతో వచ్చిన సిట్ నివేదికలో ఈ కల్తీ నిజమని తేలిందని పేర్కొన్నారు. రసాయనాలు సరఫరా చేసిన బోలే బాబా అనే వ్యక్తి వైష్ణవి కంపెనీ ద్వారా వై.వి. సుబ్బారెడ్డితో ఒప్పందం కుదుర్చుకున్నారని, ఈ విషయంలో వై.వి. సుబ్బారెడ్డికి కూడా సిట్ నోటీసులు ఇచ్చిందని తెలిపారు. వై.వి. సుబ్బారెడ్డి అన్నప్రసాదాల్ని మలినం చేస్తే, కరుణాకర్ రెడ్డి హయాంలో పరికామణిలో దొంగతనం జరిగిందని, దాని నుంచి అతన్ని కాపాడటానికి అతని ఆస్తులు రాయించుకోవడానికి ప్రయత్నించారని ఆరోపించారు. కల్తీ నెయ్యి స్కామ్ కు సంబంధించి సిట్ విచారణలో వై.వి. సుబ్బారెడ్డి నిజాలు బయట పెడతారా లేదా అనేది రాష్ట్ర ప్రజలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న విషయం. ఒకవేళ ఆయన నిజాలు చెబితే వెనుక ఉన్నవారి నుంచి ఆయనకు 'గొడ్డలి పోటుకో' లేదా 'గుండె పోటుకో' గురయ్యే ప్రమాదం ఉందా అనే సందేహాలు భయాలు ప్రజల్లో ఉన్నాయి. ఈ మొత్తం వ్యవహారం వెనుక ఎవరు ఉన్నారో, దోచుకున్న రూ. 250 కోట్లు ఎక్కడ ఉన్నాయో తేలాలని ప్రజలు ఆశిస్తున్నారు. తిరుమల లడ్డూను హిందువులు అత్యంత పవిత్రంగా పిల్లల అన్నప్రాశనలో సైతం వాడతారని, అలాంటి దాన్ని అపవిత్రం చేయడం కోట్ల మంది మనోభావాలను దెబ్బతీయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎన్టీఆర్ నుండి చంద్రబాబు నాయుడు గారి వరకు టీటీడీ అభివృద్ధికి పాటుపడ్డారని ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత టీటీడీ ఛైర్మన్గా బి.ఆర్. నాయుడు గారిని నియమించడం వల్ల లడ్డూ, ఉచిత భోజనం నాణ్యత బ్రహ్మాండంగా మెరుగుపడ్డాయి. స్వయంగా వైసీపీ మాజీ మంత్రి పోలవరం ప్రాజెక్టుల గురించి తెలియని, ఇరిగేషన్ ప్రాజెక్టులంటే ఏమిటో తెలియని వ్యక్తి, గత ఐదేళ్లుగా 'లంబాడీ డ్యాన్సులు వేసుకుంటూ' కాలం గడిపి, చంద్రబాబు నాయుడు గారిని, ఆయన సతీమణిని దుర్భాషలాడిన వ్యక్తి ఎప్పుడూ ఇతరులను విమర్శించే 'మాట్లాడితే అశుభం తప్ప శుభం పలకని' అంబటి రాంబాబు కూడా టీటీడీ భోజనం బాగుందని వీడియో విడుదల చేశాడు. మరీ ఇతను ఏ గొడ్డలిపోటుకు గురిఅవుతాడో తెలియదు. ఉచిత భోజన శాలలో కాకుండ కాంప్లేక్స్ లో ఉన్న భోజన వసతి ఏర్పాటు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి బీఆర్ నాయుడు గారిది. కమాండ్ కంట్రోల్ సిస్టమ్ పెట్టి అనేక విధాలుగా టీటీడీ అభివృద్ధి పథకంలోకి తీసుకెళ్లడమే కాకుండా దళితవాడల్లో సహా 500కు పైగా దేవాలయాలు కట్టి హిందూ ధర్మాన్ని కాపాడాలని ఈ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. టీటీడీని అపవిత్రం చేసి భక్తులకు ఉన్న నమ్మకాన్ని వైసీపీ నేతలు తుడిచిపారేశారు. వై.వి. సుబ్బారెడ్డిని ఈ స్కామ్ వెనుక ఉన్న అందరినీ ఖచ్చితంగా శిక్షించాలని దోచుకున్న రూ.250 కోట్లు ఎక్కడ ఉన్నాయో నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. కరుణాకర్ రెడ్డి కూడా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు అతనికి కూడా నోటీసులు ఇవ్వాలి. సిట్ బృందం మరింత దూకుడు పెంచి హిందూ మతం యొక్క నమ్మకాన్ని కాపాడాలని కోరారు. కిలో నెయ్యిలో ఒక 20 కిలోల రసాయనలు కలిపితే అది కల్తీ నెయ్యి అంటారు. నెయ్యి అనేది లేకుండా రసాయనాలతో ఒక లిక్విడ్ ను తయారు చేసి నెయ్యి అనే నామకరణం చేసి దాన్ని తీసుకొచ్చి లడ్డూలో కలిపారు. కల్తీ నెయ్యి కలిసిన లడ్డూ తిని అనారోగ్యం పాలైన వారందరిని ఆ వెంకటేశ్వరస్వామే కాపాడారని అన్నారు.

## విచారణకు హాజరుకాలేను

- మరో వారం టైమివ్వండి
- టిటిడి మాజీ ఛైర్మన్ సుబ్బారెడ్డి
- 13న హాజరుకావాల్సిందేనంటున్న సిట్

ఏపీస్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కల్తీ నెయ్యి స్కాంలో టీటీడీ మాజీ ఛైర్మన్ సుబ్బారెడ్డిని 13న సిట్ విచారణకు హాజరు కావాలం టూ నోటీసులు జారీ చేసింది. కానీ తనకు ఆ రోజు కుదరదని.. 15 తరు వాత విచారణకు హాజరు అవుతా నని.. వారం రోజులు గడువు కావాల ని సమాధానం ఇచ్చారు. అనుమానాలన్నీ ఆయన చుట్టు ముసురుకుంటున్న సమయంలో ఇలా వాయిదా కోరడం మరింత అనుమానాస్పదంగా మారింది. నోటీసులపై ఆయన కోర్టుకెళ్లి విచారణను ఆలస్యం చేసేందుకు ప్రయత్నించే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయాలు వినపడుతున్నాయి. ఇప్పటికే బ్యాంక్ లావాదేవీల వివరాలు అడిగారని కోర్టుకెళ్లారు. మరో వైపు టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డి సిట్ ఎదుట విచారణకు హాజర్యాయరు. అలిపిరి వద్దనున్న సిట్ కార్యాలయానికి ఆయన వచ్చారు. కల్తీ నెయ్యి కొనుగోలు వ్యవహారం పై సీట్ డీఐజీ మురళి లాంబ ఆయనను ప్రశ్నించారు. కంగారుపడి వెళ్లిపోయారు. కల్తీ నెయ్యి వ్యవహారం ఈవోకి తెలియకుండా ఉండదు. ధర్మారెడ్డి ఐదు సంవత్సరాల పాటు టీటీడీలో పెత్తనం చెలాయించారు. మొదట ఆయన జేఈవోగా వచ్చారు. ఈవోను కూడా పట్టించుకోకుండా అన్నీ చక్కబెట్టారు. తర్వాత ఆయనకు అర్హత లేకపోయినా ఈవోగా పోస్టింగ్ ఇచ్చారు. సాధారణంగా ఐఏఎస్లకు మాత్రమే అర్హత ఉంటుంది. కానీ ధర్మారెడ్డి రక్షణ శాఖలో ఓ ఉద్యోగి మాత్రమే.

## రానున్న రోజుల్లో 10 కోట్ల మంది లాక్ పతిలు

- కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్
- వాటర్ షెడ్ మహోత్సవ్పై రెండు రోజుల జాతీయ సదస్సులో కేంద్రమంత్రి

గుంటూరు : రానున్న రోజుల్లో 10 కోట్ల మందిని లాక్ పతి దిదిలుగా మార్చుటకు చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ప్రతి ఏడాది లక్ష రూపాయల ఆదాయం కనీసం రావాలని, ప్రస్తుతం రెండు, మూడు కోట్లుగా ఉన్న లాక్ పతి దిదిల సంఖ్య పెంచుటకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. వాటర్ షెడ్ మహోత్సవ్ పై రెండు రోజుల జాతీయ సదస్సు రెండవ రోజు గుంటూరు గ్రామీణ మండలం వెంగళాయపాలెంలో మంగళవారం జరిగింది. ఈ జాతీయ సదస్సులో కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య వ్యక్తిగా వచ్చానని, రైతు సేవకుడిగా వచ్చానని, వారి సేవ దైవ సేవగా భావిస్తానని అన్నారు. నారా చంద్ర బాబు నాయుడు గొప్ప ముందు చూపు గల వ్యక్తి అని, పవన్ కళ్యాణ్ దృష్టి, నరేంద్ర మోడీ ఆలోచనా విధానం వలన ఈ ముగ్గురి ఆలోచనా విధానం గొప్ప సమ్మేళనంగా ఉందన్నారు. వెంగళాయపాలెం వంటి చెరువుకు దేశంలో ఇతర ప్రాంతాల్లో చేపడతామని చెప్పారు. రానున్న రోజుల్లో 10 కోట్లు మందిని లాక్ పతి దిదిగా చేయాలని ప్రయత్నం జరుగుతుందని అన్నారు. మహిళా స్వావలంబనకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ప్రధాన మంత్రి ఆవాస యోజన క్రింద ప్రతి ఒక్కరూ పక్కా గృహం కలిగి ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని, ఇందుకు జిల్లా కలెక్టర్, శాసన సభ్యులు సర్వే నిర్వహించి ఏ ఒక్కరు గుడిసెల్లో ఉండకుండా చూడాలని సూచించారు. వివిధ కార్యక్రమాల క్రింద ఉత్పాదన పెంచే విధానం ఉందని, అందరూ మూడు పంటలు వేసుకునే విధంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు.



"ప్రతీ కళాకారుడు తన భావాలను చిత్రంగా చూపుతాడు."
- పాబ్లో పికాసో



"సాహిత్యం జీవితం నడిపే బలమైన దారి."
- హార్పర్ లీ



"పదాలు మనసు గుండెల్లో గీతలు వేస్తాయి."
- టి.ఎస్. ఎలియట్

# అందెశ్రీ పాడెమోసిన సీఎం

● అంత్యక్రియల్లో పాల్గొన్న రేవంత్, మంత్రులు ● "జయ జయహే తెలంగాణ" గీతం ఇక పాఠ్యాంశం చేర్చేందుకు నిర్ణయం తీసుకున్న మంత్రివర్గం ● ఆయన పేరుతో ఒక స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తాం ● వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తాం ● ప్రతీ పాట తెలంగాణలో స్ఫూర్తిని నింపిందన్న సీఎం





తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రముఖ కవి, రచయిత, ఉద్యమ గొంతుక, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ పార్థీవ దేహాన్ని సందర్శించి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు వారికి ఘనంగా నివాళులర్పించారు. ఎంతోకాలంగా అత్యంత సన్నిహితంగా మెలిగిన అందెశ్రీ ఆకస్మిక మరణంతో భారమైన హృదయంతో ముఖ్యమంత్రి వారి అంతిమయాత్రలో పాల్గొని అశ్రునివాళి అర్పించారు. అంతిమయాత్రలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు అందెశ్రీ పాడె మోశారు. వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, సాహితీప్రియులు అక్షరయోధుడికి కడసారి వీడ్కోలు పలికారు. మొదట లాలాపేట్ జయశంకర్ స్టేడియం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్‌కేసర్ ఎన్ఎఫ్‌సీ నగర్ వరకు అంతిమ యాత్ర సాగింది. అందెశ్రీ సతీమణి మల్లుబాయి , కుమార్తెలు వాక్కులమ్మ, వెన్నెల, వేకువ, కుమారుడు దత్తు సంప్రదాయం పద్ధతిలో కర్మకాండలను నిర్వహించగా, అధికారిక లాంఛనాలతో అందెశ్రీ అంత్యక్రియలు పూర్తయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ పశువుల కాపరిగా, తాపీ మేస్త్రిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా రాష్ట్ర సాధనలో గొప్ప పాత్ర పోషించిన వ్యక్తి అందెశ్రీ అని కొనియాడారు. వారిని కోల్పోవడం తెలంగాణ సమాజంతో పాటు వ్యక్తిగతంగా నాకు తీరని లోటు అన్నారు. టీ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఆయనను కలిసి తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారానికి వారి పాత్ర ఉండాలని కోరానన్నారు. ప్రజాగాయకుడు గద్దర్ అన్నతో పాటు అందెశ్రీ కూడా ప్రజల్లో స్ఫూర్తి నింపారన్నారు. ఆయన రాసిన ప్రతీ పాట తెలంగాణలో స్ఫూర్తిని నింపిందని వ్యాఖ్యానించారు. అందుకే ఆయన రాసిన "జయ జయహే తెలంగాణ" గీతాన్ని పాఠ్యాంశంగా చేర్చేందుకు మంత్రివర్గంలో నిర్ణయం తీసుకుంటామన్నారు. ఆయన పేరుతో ఒక స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అంతే కాకుండా వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఆయన పాటల సంకలనం "నిప్పుల వాగు" ఒక భగవద్గీతగా, బైబిల్ గా, ఖురాన్ గా తెలంగాణ సమస్యలపై పోరాడేవారికి గైడ్ గా ఉపయోగపడుతుందన్నారు. అందుకే 20 వేల పుస్తకాలను ముద్రించి తెలంగాణలోని ప్రతీ లైబ్రరీ లో "నిప్పుల వాగు" ను అందుబాటులో ఉంచుతామన్నారు. అందెశ్రీ కి పద్మశ్రీ ఇవ్వాలని గత ఏడాది కేంద్రానికి లేఖ రాశామని, ఈ సంవత్సరం కూడా కేంద్రానికి లేఖ రాస్తామన్నారు. వారికి పద్మశ్రీ గౌరవం దక్కేలా కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి సహకరించాలన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గా వారిని పద్మశ్రీ తో గౌరవించుకునేందుకు కృషి చేద్దామన్నారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులతో కలిసి అందెశ్రీ కుటుంబ సభ్యులను సీఎం రేవంత్ రెడ్డి ఓదార్చారు. అంతిమ సంస్కార కార్యక్రమాన్ని దగ్గరుండి పరిశీలించడం గమనార్హం. సాహిత్య సమరయోధుడి అంతిమయాత్రలో ముఖ్యమంత్రి తో పాటు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , జూపల్లి కృష్ణారావు , ధనసరి అనసూయ సీతక్క , పొన్నం ప్రభాకర్ , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి , కే కేశవరావు , టీ పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## త్రాగు నీటి సమస్య రాకుండా చూడండి

● గ్రేటర్ హైదరాబాద్‌లో తగిన చర్యలు తీసుకోండి
● అధికారులకు సీఎస్ కె రామకృష్ణారావు ఆదేశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రేటర్ హైదరాబాద్ లో రానున్న రోజులలో త్రాగు నీటి సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం డా.బీ.ఆర్. అంబే ద్కర్ తెలంగాణ సచివాలయంలో హైదరాబాద్ వాటర్ వర్క్స్ విభాగం పని తీరుపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఈ మేరకు మంజీర, సింగూరు, గోదావరి ఫేజ్ –2,ఫేజ్ ౹3 పనులపై సమీక్ష చేశారు. భూసేకరణ, పైప్ లైన్ల నిర్మాణం పై అధికారులతో చర్చించారు. ఇరిగేషన్, రెవెన్యూ, అటవీ, రోడ్లు, భవనాల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వ నిర్దేశించిన ప్రాజెక్టులను పూర్తి చేయడానికి సహకరించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, హైదరాబాద్ వాటర్ వర్క్స్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, హెచ్ఎండీఏ కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పీసీసీఎఫ్ డాక్టర్ సి. సువర్ణ, రంగారెడ్డి, మిషన్ భగీరథ ఈఎన్‌సీ కృపాకర్ రెడ్డి పాల్గొన్నారు.

### టీడీపీ కేంద్ర కార్యాలయంలో
## మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : టీడీపీ కేంద్ర కార్యాలయ ంలో నేడు స్వాతంత్ర్య సమరయో ధుడు, భారత తొలి విద్యామంత్రిగా విశేష సేవలందించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేదు కలను ఘనంగా నిర్వహించారు. అనంతరం నేతలు మాట్లాడుతూ.. మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతీయ విద్యా వ్యవస్థకు చేసిన విశేష సేవలను స్మరించుకున్నారు. సమగ్ర విద్యకు ప్రాధాన్యం ఇచ్చిన దూరదృష్టి నాయకుడని, ఆయన ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షు లు పల్లా శ్రీనివాసరావు, పోలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య,తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుడికి మంత్రి లోకేష్ అండ

### హామీ ఇచ్చిన విధంగా సొంత నిధులతో ట్రై స్కూటీ అందజేత



మంగళగిరి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నిమ్మల రామా నాయుడును అభినందించేందుకు కోనసీమ జిల్లా మండపేట నియోజక వర్గం చెన్నూరు నుంచి పాలకొల్లుకు ఆటోలో వచ్చిన దివ్యాం గుడు మెర్ల వెంకటేశ్వరరావుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్ లో వెంకటేశ్వరరావును కలిసి హామీ ఇచ్చిన విధంగా ట్రై స్కూటినీ స్వయంగా అందజే శారు. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు, నిమ్మల రామా నాయుడు చేస్తున్న పనులను చూసి అభినంది ంచేందుకు వెంకటే శ్వరరావు గత నెలలో పాలకొల్లులోని మంత్రి నిమ్మల కార్యాల యానికి ఆటోలో వచ్చారు. దీంతో అవకాశం వచ్చినప్పుడు తప్పకుండా కోరిక నెరవేరుస్తానని, ట్రై సైకిల్ అందజేస్తామని మంత్రి నిమ్మల హామీ ఇచ్చారు. దివ్యాంగుడి స్పందన చూసి చలించిన మంత్రి నారా లోకేష్.. తన సొంత నిధులతో వెంకటేశ్వరరావుకు ట్రై స్కూటీ అందజేస్తానని హామీ ఇచ్చారు మంత్రి లోకేష్ ను స్వయంగా కలిసి ట్రై స్కూటీ అందుకోవడం పట్ల వెంకటేశ్వరరావు ఆనందం వ్యక్తం చేశారు.


**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

కూకట్‌పల్లి సర్కిల్-24, ఎస్ఎల్‌పి జోన్:GHMC
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం.22/GHMC/KPC-24/EE/2025-26, తేది: 11-11-2025

**పని పేరు:** డెవలప్‌మెంట్ పనులు. **అంచనా వ్యయం : 32.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం :** 12-11-2025 ఉ॥ 11.30 గం॥ల నుండి **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 15-11-2025 ఉ॥ 11.30 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** శ్రీ డి. గోవర్ధన్ గౌడ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, GHMC, కూకట్‌పల్లి సర్కిల్-24, సెల్: 9154299633. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://tender.telangana. gov.in వద్ద చూడవచ్చును

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
కూకట్‌పల్లి సర్కిల్-24, GHMC

DIPR.RO.No.10473-PP/CL/Advt/1/2025-26 , Dt: 11-11-2025


# మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తున్నాం

● గతంలో ఎన్నడూ లేని విధంగా దాదాపుగా 123 కోట్ల బడ్జెట్ కేటాయించాం ● పారదర్శకత కోసం సైన్ బోర్డు ఏర్పాటు చేశాం ● రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మత్స్య శాఖ క్రియాశీలకంగా మారేలా ప్రణాళికలు ● మధ్యాహ్న భోజనం పథకంలో చేపల ఆహారం కోసం కృషి ● సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం ● రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మత్స్యకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని హెచ్ఐసీసీ నోవాటెల్లో ఏర్పాటు చేసిన వరల్డ్ ఆక్వా కల్చర్ ఇండియా 2025 కాన్ఫరెన్స్ కు మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై మత్స్య శాఖపై రూపొందించిన పాటను విడుదల చేశారు. ప్రధానంగా ఈ కాన్ఫరెన్స్ లో మత్స్య సంపద, మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి పైన ప్రధాన చర్చ చేయనున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు.ఈ సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి గారు మాట్లాడుతూ మత్స్యకారుల కుటుంబానికి చెందిన వ్యక్తిగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం గర్వంగా ఉందన్నారు.ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ నుండి ఇప్పటి వరకు మత్స్య శాఖ ను ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన వ్యక్తికి ఇవ్వలేదని,మొదటి సారిగా కాంగ్రెస్ ప్రభుత్వం నాకు మంత్రిగా అవకాశం ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.గతంలో నిర్వీర్యానికి గురైన మత్స్య శాఖను పునర్నిర్మాణం చేస్తూ నేను మంత్రిగా బాధ్యతలు తీసుకున్న మొదటి క్యాబినెట్లోనే మత్స్య శాఖకు దాదాపుగా 123 కోట్ల బడ్జెట్ కేటాయించిందని తెలిపారు.మత్స్యకారులందరి తరుపున సీఎం రేవంత్ రెడ్డి కి మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా ఒక కోటి 40 లక్షలతో రూపాయలతో మత్స్యకారులకు ఇన్సూరెన్స్ కల్పించడం జరిగిందని తెలిపారు.తెలంగాణ గోదావరి,కృష్ణా నదులు మధ్య ఉండటమే కాకుండా గొలుసు కట్టు చెరువులు ఒక గొప్ప వరం అన్నారు.ఈ నీటి వనరులు మత్స్య సంపదకు ఇది ఎంతగానో దోహద పడుతుందన్నారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మత్స్య శాఖ క్రియాశీలకంగా మారేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. తెలంగాణలో ఉన్న దాదాపుగా 26వేల నీటి వనరుల్లో చేప పిల్లల పంపిణీ చేస్తున్నామని తెలిపారు.వీటిల్లో 84 కోట్ల చేప పిల్లలు,10 కోట్ల రొయ్య పిల్లలను విడుదల చేస్తున్నామని స్పష్టం చేశారు. పారదర్శకతకు కేర్ ఆఫ్ అడ్రెస్స్ గా రిజర్వాయర్లలో అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో,పెద్ద చెరువుల్లో రాదో సమక్షంలో, చిన్న చెరువుల్లో ఎంఆర్ఓ ఆధ్వర్యంలో చేపపిల్లల పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు.అంతేకాకుండా చేపపిల్లల పంపిణీ సంబధించిన వివరాలు తెలియజేస్తూ చెరువు వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎలాంటి భేషజాలకు పోకుండా అందరి సహకారంతో రాష్ట్రంలో మత్స్య శాఖ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.తెలంగాణలో భారీగా చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలకు చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి గారితో చర్చించి మధ్యాహ్న భోజనం పథకంలో చేపలు ఆహారం అమలయ్యేలా చూస్తామని స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, తెలంగాణ ఫిషరీస్ డైరెక్టర్ నిఖిల ఐఏఎస్, ఎన్ఎఫ్‌డీబీ సీఈఓ బెహరా,జాయింట్ సెక్రటరీ నీతు కుమారి,జాయ్ కృష్ణ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఐకార్,పీవీఎన్ఆర్ వెటర్నరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జ్ఞానప్రకాష్,ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్,తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ విద్యాదినోత్సవం

### పలువురికి అవార్డులను ప్రదానం చేసిన మంత్రి అజారుద్దీన్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : విద్య, సామాజిక సంక్షేమం మైనారిటీ అభ్యున్నతి రంగాలలో చేసిన సేవలకు గాను రాష్ట్ర ప్రభుత్వం పలువురికి అవార్డులను ప్రదానం చేసింది. జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో తెలంగాణ ఉర్దూ అకాడమీ నిర్వహించిన కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్ ఈ అవార్డులను అందజేశారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జాతీయ అవార్డును విద్య, ఉర్దూ భాష మరియు సాహిత్యం మరియు సామాజిక సేవ రంగాలలో అత్యుత్తమ కృషి చేసిన వ్యక్తులకు ప్రతి సంవత్సరం ప్రదానం చేస్తారు. ఈ కార్యక్రమంలో 2024 , 2025 సంవత్సరాలకు అవార్డు లు ప్రదానం చేశారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జాతీయ అవార్డు 2025ను విద్యావేత్త మొహమ్మద్ లతీఫ్ ఖాన్ కు ప్రదానం చేసింది. అంతే కాకుండా లతీఫ్ ఖాన్ కు రూ. 2 లక్షల 25 వేల చెక్కును బహుకరించారు. ఆయనతో పాటు మరి కొందరు ఉద్యోగులను ఘనంగా సన్మానించి ఒక ప్రశంసా పత్రం ఒక జ్ఞాపికతో సహ సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్సిటీట్యూట్స్ సొసైటీ (టీజీఎంఆర్ఈఐఎస్) రీజినల్ లెవల్ కో ఆర్డినేటర్ అవార్డులను కూడా మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్ అందజేశారు. కమాండేషన్ సర్టిఫికేట్ అవార్డులు అందుకున్న వారిలో వరంగల్‌కు చెందిన డాక్టర్ తంగ సతీష్ కు బెస్ట్ ఆర్ఎల్‌సీ అవార్డును మంత్రి అజారుద్దీన్ అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ తంగ సతీష్ కు ఒక ప్రశంసా పత్రం మరియు ఒక జ్ఞాపికను అందుకోవడం విశేషం. రీజినల్ లెవల్ కో ఆర్డినేటర్గా ఉంటు మైనారిటీ శాఖ నుండి బెస్ట్ అనిపించుకుంటూ అవార్డులను పొందారు. విలువ ఆధారిత, సరసమైన విద్యను అందరికీ, ముఖ్యంగా అణగారిన వర్గాల విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా కూడా అవార్డులను అందించారు. సామాజిక మరియు విద్యా పరివర్తన కోసం ఒక ఉద్యమంగా కృషి చేస్తున్నవారిని మంత్రి అజారుద్దీన్ ఘనంగా సన్మానించారు.


THIS IS A PUBLIC ANNOUNCEMENT FOR INFORMATION PURPOSES ONLY AND IS NOT A PROSPECTUS ANNOUNCEMENT AND DOES NOT CONSTITUTE AN INVITATION OR OFFER TO ACQUIRE, PURCHASE OR SUBSCRIBE TO SECURITIES. **NOT FOR RELEASE, PUBLICATION OR DISTRIBUTION, DIRECTLY OR INDIRECTLY, OUTSIDE INDIA.**

INITIAL PUBLIC OFFERING OF EQUITY SHARES ON THE MAIN BOARD OF BSE LIMITED (**"BSE"**) AND NATIONAL STOCK EXCHANGE OF INDIA LIMITED (**"NSE"** AND TOGETHER WITH BSE, THE **"STOCK EXCHANGES"**) IN COMPLIANCE WITH CHAPTER II OF THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (ISSUE OF CAPITAL AND DISCLOSURE REQUIREMENTS) REGULATIONS, 2018, AS AMENDED (**"SEBI ICDR REGULATIONS"**)

**PUBLIC ANNOUNCEMENT**

*(Please scan this QR Code to view the DRHP)*

ardee

**ARDEE ENGINEERING LIMITED**

Our Company was originally formed as a partnership firm 'Ardee Engineering Company' pursuant to a partnership deed dated January 18, 2008 in Hyderabad, Andhra Pradesh, registered under the Indian Partnership Act, 1932 bearing firm registration number 253 of 2008, issued by Government of Andhra Pradesh dated February 6, 2008. Subsequently, pursuant to a certificate of incorporation dated July 20, 2020, issued by the Registrar of Companies, Central Registration Centre the partnership firm was converted into and was registered as a private limited company under the provision of Chapter XXI of the Companies Act, 2013 under the name 'Ardee Engineering Private Limited'. Further, pursuant to a board resolution dated June 3, 2024 and shareholders' resolution dated June 5, 2024, 'Ardee Engineering Private Limited' was converted into a public limited company and the name of our Company was changed to 'Ardee Engineering Limited', and a fresh certificate of incorporation dated August 5, 2024 was issued by the Registrar of Companies, Central Registration Centre. For details in relation to the changes in the name of our Company, see ***"History and Certain Corporate Matters – Brief history of our Company"*** on page 255 of the draft red herring prospectus dated March 27, 2025 (**"DRHP"**) filed with Securities and Exchange Board of India (**"SEBI"**).

**Corporate Identity Number:** U29100TG2020PLC141953
**Registered and Corporate Office:** 8-2-334/K/1, Flat Nos. 101, 102 and 103, Aditya Court, Road No.5, Banjara Hills, Hyderabad - 500 034, Telangana, India.
**Contact Person:** Disha Jindal, Company Secretary and Compliance Officer | **Tel:** +91 40 2354 3451 | **E-mail:** compliance@ardee.co.in | **Website:** www.ardee.co.in

**OUR PROMOTERS: CHANDRA SEKHAR MOTURU, RAGDEEP MOTURU, ARUNDEEP MOTURU AND KRISHNA KUMARI MOTURU**

**NOTICE TO INVESTORS ("NOTICE")**

**INITIAL PUBLIC OFFERING OF UP TO [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹5 EACH ("EQUITY SHARES") OF ARDEE ENGINEERING LIMITED (OUR "COMPANY" OR THE "ISSUER") FOR CASH AT A PRICE OF ₹[●] PER EQUITY SHARE OF FACE VALUE OF ₹5 EACH (THE "OFFER PRICE") AGGREGATING UP TO ₹5,800.00 MILLION (THE "OFFER") COMPRISING A FRESH ISSUE OF UP TO [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹5 EACH BY OUR COMPANY AGGREGATING UP TO ₹5,000.00 MILLION (THE "FRESH ISSUE") AND AN OFFER FOR SALE OF UP TO [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹5 EACH AGGREGATING UP TO ₹800.00 MILLION BY CHANDRA SEKHAR MOTURU (THE "PROMOTER SELLING SHAREHOLDER") AND SUCH OFFER BY THE PROMOTER SELLING SHAREHOLDER, THE "OFFER FOR SALE", AND TOGETHER WITH THE FRESH ISSUE, THE "OFFER"). THE OFFER SHALL CONSTITUTE [●]% OF THE POST-OFFER PAID-UP EQUITY SHARE CAPITAL OF OUR COMPANY.**

In reference to the DRHP dated March 27, 2025 filed with SEBI and Stock Exchanges, investors may note the following:

1. Our Company, in consultation with the BRLMs, has undertaken a second tranche of a pre-IPO placement of 3,53,100 Equity Shares of face value ₹5 at an issue price of ₹425.00 per Equity Share (including a premium of ₹420.00 per Equity Share) for an amount of ₹ 150.07 million by way of a private placement in accordance with Section 42 of the Companies Act, 2013 and Rule 14 of the Companies (Prospectus and Allotment of Securities) Rules, 2014, each as amended (**"Second Pre-IPO Placement"**). The Second Pre-IPO Placement has been undertaken pursuant to the approval of our Board and Shareholders, dated November 3, 2025 and November 5, 2025 respectively, and Equity Shares through the Second Pre-IPO Placement have been allotted pursuant to Board resolution dated November 10, 2025. Further, as part of the Second Pre-IPO Placement, two Share Subscription Agreements each dated November 5, 2025 (**"SSAs"**) have been entered into between the Company and (i) Delta Innovative Research LLP and (ii) Century Flour Mills Private Limited (collectively, the **"Allottees"**).
2. The details of the Pre-IPO Placement are as follows:

| S. No. | Date of allotment | Number of Equity Shares allotted of face value ₹5 | Details of the allottee | Nature of consideration | Reason/ Nature of allotment | Percentage of pre-Offer share capital of our Company | Issue price per Equity Share (in ₹) | Total consideration (in ₹ million) |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | November 10, 2025 | 3,06,000 | Delta Innovative Research LLP | Cash | Private Placement | 0.76% | 425.00 | 130.05 |
| 2 | | 47,100 | Century Flour Mills Private Limited | Cash | Private Placement | 0.12% | 425.00 | 20.02 |
| | **Total** | **3,53,100** | | | | | | **150.07** |

3. None of the Allottees are connected with our Company, Promoters, members of the Promoter Group, Directors, Key Managerial Personnel, Group Companies and the directors and key managerial personnel of our Group Companies.
4. Please note that the Equity Shares issued pursuant to the Pre-IPO Placement, being the pre-Offer equity share capital shall be subject to lock-in, in accordance with Regulation 17 of SEBI ICDR Regulations.
5. Our Company has appropriately intimated the aforementioned allottees, prior to allotment pursuant to the Pre-IPO Placement that there is no guarantee that our Company may proceed with the Offer or that the Offer may be successful and will result into listing of the Equity Shares on the Stock Exchanges

The above notice is to be read in conjunction with the DRHP. Further, our Company shall suitably update the relevant section in the RHP and Prospectus to be filed by our Company with the RoC, SEBI and the Stock Exchanges, to reflect the factual position pursuant to the Pre-IPO Placement as on the date of the RHP and Prospectus.

All capitalized terms used in this Notice shall, unless the context otherwise requires, have the same meaning as ascribed in the DRHP and the Public Announcement dated July 25, 2025.

| BOOK RUNNING LEAD MANAGERS | | REGISTRAR TO THE OFFER |
|---|---|---|
| IIFL CAPITAL | JM Financial | |
| **IIFL Capital Services Limited**<br>*(formerly known as IIFL Securities Limited)*<br>24th floor, One Lodha Place, Senapati Bapat Marg Lower Parel (West), Mumbai - 400 013, Maharashtra, India<br>**Tel:** + 91 22 4646 4728<br>**E-mail:** ardee.ipo@iiflcap.com<br>**Investor grievance e-mail:** ig.ib@iiflcap.com<br>**Contact person:** Yogesh Malpani / Khushi Bhatia<br>**Website:** www.iiflcapital.com<br>**SEBI registration number:** INM000010940 | **JM Financial Limited**<br>7th Floor, Cnergy, Appasaheb Marathe Marg<br>Prabhadevi, Mumbai - 400 025<br>Maharashtra, India<br>**Tel:** +91 22 6630 3030<br>**E-mail:** ardee.ipo@jmfl.com<br>**Investor grievance e-mail:** grievance.ibd@jmfl.com<br>**Contact person:** Prachee Dhuri<br>**Website:** www.jmfl.com<br>**SEBI registration number:** INM000010361 | **Bigshare Services Private Limited**<br>S6-2, 6th Floor, Pinnacle Business Park<br>Mahakali Caves Road, next to Ahura Centre<br>Andheri East, Mumbai - 400 093, Maharashtra, India<br>**Tel:** +91 22 6263 8200<br>**E-mail:** ipo@bigshareonline.com<br>**Investor grievance e-mail:** investor@bigshareonline.com<br>**Contact person:** Vinayak Morbale<br>**Website:** https://www.bigshareonline.com<br>**SEBI registration number:** INR000001385 |

For **ARDEE ENGINEERING LIMITED**
On behalf of the Board of Directors
Sd/-
**Disha Jindal**
Company Secretary and Compliance Officer

Date: November 11, 2025
Place: Hyderabad, Telangana

**ARDEE ENGINEERING LIMITED** is proposing, subject to applicable statutory and regulatory requirements, receipt of requisite approvals, market conditions and other considerations, to make an initial public offering of its Equity Shares and has filed the DRHP with SEBI and the Stock Exchanges on March 27, 2025. The DRHP is available on the website of SEBI at www.sebi.gov.in, as well as on the websites of the Stock Exchanges i.e. BSE and NSE at www.bseindia.com and www.nseindia.com, respectively, on the website of the Company at www.ardee.co.in and the websites of the BRLMs i.e. IIFL Capital Services Limited *(formerly known as IIFL Securities Limited)* and JM Financial Limited at www.iiflcapital.com and www.jmfl.com, respectively. Any potential investors should note that investment in equity shares involves a high degree of risk and for details relating to such risk, see ***"Risk Factors"*** on page 33 of the DRHP. Potential Bidders should not rely on the DRHP filed with SEBI and the Stock Exchanges for making any investment decision.

This announcement does not constitute an offer of the Equity Shares for sale in any jurisdiction, including the United States, and the Equity Shares may not be offered or sold in the United States in absence of registration under the U.S. Securities Act of 1933 or an exemption from registration. Any public offering of the Equity Shares to be made in the United States will be made by means of a prospectus that may be obtained from the Company and that will contain detailed information about the Company and management, as well as financial statements. However, the Equity Shares are not being offered or sold in the United States

Adfactors 300/25

## కృత్రిమ మేధస్సు -వాస్తవ నష్టాలు

ప్రపంచవ్యాప్తంగా సాంకేతికతలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్న కృత్రిమ మేధస్సు రంగం ప్రస్తుతం ఒక పెద్ద ఆర్థిక చర్చకు కేంద్రంగా మారింది. ఈ రంగంలో జరుగుతున్న భారీ పెట్టుబడులు, పెరిగిపోతున్న మార్కెట్ విలువలు చూస్తుంటే ఇది నిజంగానే ఒక అద్భుతమైన అభివృద్ధి పర్వమా, లేక ఏదో ఒక రోజు పగిలిపోయే పెద్ద బుడగనా అనే సందేహం అనేకమంది ఆర్థిక నిపుణులలో, విశ్లేషకులలో తలెత్తుతోంది. ప్రస్తుతం ఏఐ మార్కెట్లో జరుగుతున్న పెట్టుబడుల తీరు అనేక అనుమానాలకు తావిస్తోంది. పెద్ద సాంకేతిక సంస్థలు తమలో తాము వృత్తాకార లావాదేవీలను నడుపుతున్నాయనేది ప్రధాన విమర్శ. ఒక సంస్థ, ఏఐ సేవలు అందించే మూడో సంస్థలో భారీగా పెట్టుబడి పెడుతుంది. ఆ రెండో సంస్థ, చిప్ తయారుచేసే మూడో సంస్థ యొక్క ఉత్పత్తులను కొనుగోలు చేస్తుంది. తిరిగి, ఆ మూడో సంస్థ, మొదటి రెండు సంస్థల్లో వాటాలను తీసుకునే విధంగా ఈ ప్రక్రియ కొనసాగుతుంది. ఈ విధంగా, అంతర్గత లావాదేవీల ద్వారా సంస్థలు తమ ఉత్పత్తులకు కృత్రిమంగా ఎక్కువ ధర నిర్ణయించుకుంటూ, తమ విలువలను అసాధారణంగా పెంచుకుంటున్నాయి. ఈ పద్ధతి నిజమైన ఆర్థిక పురోగతిని కాకుండా, కేవలం ప్రవాహపు హెచ్చుదలనే మాత్రమే సృష్టిస్తోందని, తద్వారా ఏఐ ఒక భారీ ఆర్థిక బుడగగా మారుతోందనే ఆందోళన పెరుగుతోంది.

పెట్టుబడుల హోరు ఎంత ఉన్నప్పటికీ, వాస్తవ ఫలితాల విషయంలో ఏఐ నిరాశాజనక స్థాయిని గణాంకాలు తెలియజేస్తున్నాయి. ప్రముఖ పరిశోధనా సంస్థలు చేసిన అధ్యయనాల ప్రకారం, ఉత్పాదక ఏఐకి సంబంధించిన ప్రయోగాత్మక ప్రాజెక్టులలో అత్యధిక శాతం, అంటే దాదాపు 95శాతం ప్రాజెక్టులు, సంస్థలు ఆశించిన స్థాయిలో ఆదాయాన్ని గానీ,కార్యాచరణ సామర్థ్యాన్ని గానీ పెంచడంలో విఫలమయ్యాయి. కోట్ల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ ఉత్పాదకత పెంపుదల, ఆచరణలో పూర్తిస్థాయి ప్రయోజనాలను అందించలేకపోతున్నాయి. అంటే, ఏఐ కోసం ఖర్చు చేసిన ప్రతీ రూపాయికి తగిన రాబడి దక్కడం లేదనేది స్పష్టమవుతోంది. ఈ రంగంలో జరుగుతున్న ఖర్చుకు, దాని ద్వారా వస్తున్న వాస్తవ లాభాలకు మధ్య ఉన్న ఈ పెద్ద అంతరం ఏఐ ఒక ఆర్థిక బుడగ వైపు దూసుకెళ్తోందనే భయాలను మరింత బలం చేకూర్చుతోంది.

ఈ పరిస్థితులను ఏఐ రంగంలోని ప్రముఖ నాయకులు సైతం పరోక్షంగా అంగీకరిస్తున్నారు. ఓపెన్ ఏఐ యొక్క ముఖ్య కార్యనిర్వహణాధికారి కూడా గతంలో ఏఐ పరిశ్రమ ప్రస్తుతం ఒక బుడగ దశలో ఉందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఈ సాంకేతిక అద్భుతాలు సృష్టిస్తాయనే ఆశాభావం ఉన్నప్పటికీ, ప్రస్తుత మార్కెట్ లో ఎంతోమంది పెట్టుబడిదారులు భారీ నష్టాలను చవిచూసే ప్రమాదం ఉందని ఆయన పరోక్షంగా హెచ్చరించారు. ఈప్రకటనలు, ఇతర సాంకేతిక నిపుణులు సైతం ఏఐ విభాగం లో ఉద్యోగాల నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయడం వంటి చర్యలు, ఏఐ పై ఉన్న అంచనాలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయనే విషయాన్ని బలపరుస్తున్నాయి. మొత్తంగా, ఏఐ లోని కొంత భాగం నిజమైన విప్లవాన్ని తీసుకొచ్చినా, దాని చుట్టూ అల్లుకున్న అతిశయోక్తి మరియు ఆర్థిక లావాదేవీలు కలగలిసి దీనిని 2000 సంవత్సరంలో పేలిన డాట్-కామ్ బుడగ వంటి పరిస్థితికి చేర్చే ప్రమాదం ఉందని కథనాలు వెలువడుతున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ మేధస్సు మార్కెట్లో నెలకొన్న అస్థిరత భారత ఆర్థిక వ్యవస్థ పై ఒక ప్రత్యేకమైన ప్రభావాన్ని చూపుతోంది. ఒకవైపు, ఏఐ సాంకేతికతను స్వీకరించడంలో భారతదేశం ముందుంది. ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, విద్య వంటి రంగాలలో సమర్థతను పెంచడానికి, ఖర్చులను తగ్గించడానికి ఏఐ యొక్క సామర్థ్యాన్ని దేశీయ సంస్థలు గుర్తించాయి. భారత ప్రభుత్వం కూడా 'భారత్ఏఐ' వంటి కార్యక్రమాల ద్వారా ఏఐ ను స్థానిక భాషల్లోకి తీసుకురావడానికి కృషి చేస్తోంది. భారతీయ సాంకేతిక నిపుణుల సమృద్ధి మరియు బలమైన డిజిటల్ మౌలిక సదుపాయాల కారణంగా, 2027 నాటికి భారత ఏఐ మార్కెట్ సుమారు 17 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఈ కారణంగా, ఏఐ యొక్క బూమ్ దశ కొనసాగితే, భారతదేశంలోని సాంకేతిక మరియు మార్కెట్ సేవల సంస్థలు పెద్ద ఒప్పందాలను, కొత్త వ్యాపార అవకాశాలను పొందుతాయి, తద్వారా దేశ స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) వృద్ధికి దోహదపడతాయి.

ఒకవేళ గ్లోబల్ ఏఐ మార్కెట్ నిజంగానే ఒక 'బుడగ'గా పేలిపోతే, దాని ప్రభావం భారతదేశంలోని పెట్టుబడులు, సంస్థలపై ఉంటుంది. భారతీయ మార్కెట్ లో ఏఐ కి ప్రత్యక్ష సంబంధం ఉన్న సంస్థలు తక్కువగా ఉన్నప్పటికీ, గ్లోబల్ సాంకేతిక దిగ్గజాలకు సాంకేతిక సేవలు అందించే భారతీయ ఐటీ సంస్థల వృద్ధి అంచనాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. గతంలో, ఏఐ అంశం ఆధారంగా పుంజుకున్న కొన్ని దేశీయ సంస్థల వాటాల విలువ కూడా ప్రపంచ మార్కెట్ లోని లాభాల స్వీకరణ కారణంగా ఒడిదొడుకులను చవిచూశాయి. ప్రముఖ ఆర్థిక విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ప్రపంచ పెట్టుబడిదారులు ఏఐ కేంద్రిత మార్కెట్ ల నుండి దూరం జరిగితే, ఆ పెట్టుబడులు తిరిగి భారతదేశం వంటి విస్తృత, బలమైన మౌలిక వసతులున్న దేశీయ మార్కెట్ లకు మళ్లే అవకాశం ఉంది. ఈ పరిస్థితి భారతదేశానికి ఒక అవకాశం కూడా కావచ్చు.

భారతదేశానికి సంబంధించి ఏఐ యొక్క అతిపెద్ద సవాలు మరియు అవకాశం ఉద్యోగాల విషయంలోనే ఉంది. ఏఐ ఉత్పాదకతను పెంచుతున్నప్పటికీ, డేటా ఎంట్రీ, కాల్ సెంటర్ వంటి పునరావృత పనులలో ఉద్యోగాలను కోల్పోయే ప్రమాదం ఉంది. అయితే, మరోవైపు, ఏఐ సాంకేతికతలను రూపొందించడం, అమలు చేయడం, నిర్వహించడం కోసం కొత్త తరహా నైపుణ్యం కలిగిన నిపుణుల అవసరం పెరుగుతోంది. నీతి ఆయోగ్ అంచనా ప్రకారం, 2030 నాటికి డేటా అనోటేషన్, ఏఐ ఇంజనీరింగ్ వంటి రంగాలలో భారతదేశంలో 40 లక్షల కొత్త ఉపాధి అవకాశాలు సృష్టించబడతాయి. ఏఐ అభివృద్ధికి కావలసిన సాంకేతిక ఉత్పత్తుల్లో భారతదేశం ప్రధాన పాత్ర పోషించగలిగితే, ప్రపంచ సరఫరా శృంఖలంలో దేశం యొక్క స్థానం మరింత బలోపేతం అవుతుంది. ఈ విధంగా, ఏఐ బూమ్ లేదా బుడగ ఏది వచ్చినా, దానిని ఎదుర్కోవడానికి అవసరమైన నైపుణ్యం పెంపుదల, స్థానిక సాంకేతిక పరిష్కారాల అభివృద్ధి మరియు ఆర్థిక విధానాల పటిష్టతపై భారతదేశం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

కృత్రిమ మేధస్సు రంగంలో ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న 'బూమ్' లేదా 'బబుల్' పరిస్థితులను ఎదుర్కొనేందుకు భారతదేశం ముందుగా తన మానవ వనరులను బలోపేతం చేసుకోవాలి. ఏఐ సాంకేతికత విస్తరణతో పాత ఉద్యోగాలు కనుమరుగై, కొత్త ఉపాధి మార్గాలు పుట్టుకొస్తాయి. ఈ మార్పులకు సిద్ధంగా ఉండటానికి, దేశంలోని విద్యా వ్యవస్థ నైపుణ్యాల పెంపుదల మరియు పునఃనైపుణ్యాల పెంపుదలపై దృష్టి పెట్టాలి. ముఖ్యంగా, డేటా సైన్స్ ,మెషిన్ లెర్నింగ్ వంటి విభాగాలలో ఉన్నత విద్య, వృత్తి విద్యా కోర్సులను విస్తృతం చేయాలి. సాఫ్ట్వేర్ సంస్థలు తమ ఉద్యోగులకు ఏఐ -సంబంధిత శిక్షణను తప్పనిసరి చేయాలి. ఈ విధంగా, ఏఐ అనేది ఉద్యోగాలను తొలగించే ఒక ముప్పుగా కాకుండా, దేశీయ యువతకు అంతర్జాతీయ స్థాయిలో కొత్త అవకాశాలు కల్పించే సాధనంగా మారాలి.

ఆర్థికంగా స్థిరంగా ఉండటానికి, భారతదేశం కేవలం ఏఐ వినియోగదారుగా కాకుండా,ఏఐ సాంకేతికత రూపకర్తగా ఎదగాలి. ప్రపంచ దిగ్గజాలపై ఆధారపడటాన్ని తగ్గించుకుంటూ, స్థానిక అవసరాలకు అనుగుణంగా స్వదేశీ ఏఐ నమూనాలలో పెట్టుబడులు పెట్టాలి. భారతీయ భాషలు, సంస్కృతులు, శిక్షణ పొందిన 'భాషా నమూనాలను అభివృద్ధి చేయాలి. దీనితో పాటు, ఏఐ కి అవసరమైన కీలకమైన మౌలిక సదుపాయాలను, ముఖ్యంగా సెమీకండక్టర్లు మరియు అధునాతన గణన సామర్థ్యాన్ని దేశీయంగా అభివృద్ధి చేయాలి. ప్రభుత్వం ఉత్పత్తి-అనుబంధ ప్రోత్సాహకాల పథకం వంటి వాటి ద్వారా ఏఐ ఉపకరణాల ఉత్పత్తిని ప్రోత్సహించాలి. ఈ విధంగా, ప్రపంచ సరఫరా గొలుసులో భారతదేశం కీలకమైన ఉత్పత్తి కేంద్రంగా మారగలిగితే, ప్రపంచ మార్కెట్ లోని బబుల్ ఎఫెక్ట్ నుండి కొంతవరకు రక్షణ లభిస్తుంది

ఏఐ వినియోగం పెరిగే కొద్దీ నైతికత, భద్రత మరియు గోప్యత వంటి అంశాలపై భారతదేశం కఠినమైన నియమాలను రూపొందించుకోవాలి. ఏఐ సాంకేతికతలను పారదర్శకంగా, వివక్షారహితంగా ఉపయోగించేందుకు స్పష్టమైన నిబంధనల చట్రాన్ని త్వరితగతిన రూపొందించాలి. దత్తాంశ రక్షణ బిల్లు వంటి చట్టాలను పటిష్టంగా అమలు చేయడంతో పాటు, ఏ ఐ యొక్క దుర్వినియోగాన్ని అరికట్టేందుకు సైబర్ భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయాలి. చివరిగా, ఏఐ రంగంలో పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు మరియు ప్రైవేట్ సంస్థల మధ్య బలమైన భాగస్వామ్యాన్ని ఏర్పరచాలి. ఈ సమగ్రమైన సన్నద్ధత, ప్రపంచ మార్కెట్ లో ఏఐ బూమ్ కొనసాగినా లేదా బుడగ పేలినా, భారతదేశం తన వృద్ధి పథాన్ని కొనసాగించడానికి సహాయపడుతుంది.

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి**

**మెయిల్ : suryaeditpage@gmail.com**


SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.


# 'క్రిప్టో రేసు'లో భారత్ వెనుకంజ!



**• దేశ ఆర్థిక విధానంలో సాంకేతిక ఆవిష్కరణలకు పెద్దపీట వేస్తున్న థాయ్ • పన్ను భారం లేకపోవడం వల్ల వెల్లువెత్తనున్న అంతర్జాతీయ పెట్టుబడిదారులు • పలు దేశాలలో క్రిప్టో లాభాలపై పన్నులు లేకుండా లేదా చాలా తక్కువ పన్నులతో నియంత్రణ • ప్రపంచ క్రిప్టో హబ్లుగా అభివృద్ధి చెందుతున్న పలు దేశాలు • భారత్‌లో మాత్రం అనిశ్చిత వైఖరితో అధిక పన్ను భారం- వెనక్కి తగ్గుతున్న దేశీయ పెట్టుబడిదారులు**

**తేజస్విని**
**హైదరాబాద్**

**(నిన్నటి సంచిక తరువాయి)**

మికా చట్టంతో పాటు, యూరోపియన్ యూనియన్ డిజిటల్ యూరో ను ప్రవేశపె ట్టేందుకు కూడా సన్నాహాలు చేస్తోంది. ఇది కేంద్రీయ బ్యాంకు మద్దతుతో కూడిన డిజిటల్ కరెన్సీ. డిజిటల్ యూరో, యూరోపియన్ ప్రజలకు నగదుకు ప్రత్యామ్నాయంగా పనిచేయడం ద్వారా వేగవంతమైన, సురక్షితమైన లావాదేవీలను అందిస్తుంది. అదే సమయంలో, ఈ సిబిడిసి ద్వారా యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ ద్రవ్య విధానంపై తన నియంత్రణను నిలుపుకోవచ్చు. ఈ ద్వంద్వ విధానం %-% ప్రైవేట్ క్రిప్టో ఆస్తులకు కఠినమైన నియంత్రణ మరియు ప్రభుత్వ ఆధ్వర్యంలోని డిజిటల్ కరెన్సీకి ప్రోత్సాహం %-% యూరోపియన్ యూనియన్ తన సాంప్రదాయ ఆర్థిక వ్యవస్థను ఆధునీకరించడానికి మరియు భవిష్యత్తు డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు సిద్ధం కావడానికి ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది.

**జపాన్:** జపాన్ క్రిప్టోకరెన్సీలను గుర్తించి, వాటిని నియంత్రించిన తొలి దేశాలలో ఒకటి. 2017లోనే, జపాన్ పేమెంట్ సర్వీసెస్ యాక్ట్ కింద క్రిప్టోకరెన్సీలకు చట్టపరమైన ఆస్తి హోదా కల్పించింది. ఈ చర్య క్రిప్టో ఆస్తులు చట్టబద్ధంగా ట్రేడింగ్ చేయడానికి మరియు పన్ను విధించడానికి మార్గం సుగమం చేసింది. జపాన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఏజెన్సీ క్రిప్టో ఎక్స్ఛేంజీలకు కఠినమైన లైసెన్సింగ్ మరియు పెట్టుబడిదారుల రక్షణ నిబంధనలను అమలు చేస్తుంది. దీనికి కారణం, గతంలో పెద్ద ఎక్స్ఛేంజ్ హ్యాకింగ్ల వల్ల జపాన్ తీవ్రంగా నష్టపోవడం. అందుకే, జపాన్ యొక్క నియంత్రణ విధానం స్థిరత్వం మరియు భద్రతపై ప్రధానంగా దృష్టి పెట్టింది. పన్నుల విషయంలో, జపాన్ క్రిప్టో లాభాలను 'విభిన్న ఆదాయం' గా పరిగణించి, దీనిపై పన్ను రేటు సుమారు 55% వరకు ఉంటుంది (అధిక ఆదాయ వర్గాలకు). ఈ అధిక పన్ను రేటు కారణంగానే, క్రిప్టో పెట్టుబడిదారులు జపాన్ నుండి తక్కువ పన్ను ఉన్న దేశాలకు తరలిపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో, ఇటీవల జపాన్ ప్రభుత్వం కార్పొరేట్ ట్యాక్స్ విషయంలో కొంత సరళత చూపించినప్పటికీ, వ్యక్తిగత పన్నుల విషయంలో ఇంకా కఠినంగానే ఉంది. ఏదేమైనప్పటికీ, క్రిప్టో ఎక్స్ఛేంజీలను నియంత్రించడం, మరియు బ్లాక్చెయిన్ టెక్నాలజీ ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా జపాన్ ఆసియాలో ఒక ముఖ్యమైన క్రిప్టో కేంద్రంగా తన స్థానాన్ని నిలుపుకోవడానికి ప్రయత్నిస్తోంది.

**ఎల్ సాల్వడార్:** ఎల్ సాల్వడార్ దేశం బిట్కాయిన్ను చట్టబద్ధమైన కరెన్సీగా ప్రకటించిన ప్రపంచంలోనే మొట్టమొదటి దేశంగా చరిత్ర సృష్టించింది. 2021లో అధ్యక్షుడు నయీబ్ బుకెలే తీసుకున్న ఈవిప్లవాత్మక నిర్ణయం యొక్క ప్రధాన లక్ష్యం -అధికబ్యాంకింగ్ రుసుములతో కూడిన రెమిటెన్స్లపై (విదేశాల నుండి డబ్బు బదిలీ) ఆధారపడటాన్ని తగ్గించడం, ఆర్థిక వ్యవస్థలో చేరికను పెంచడం మరియు విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం. ప్రభుత్వం ప్రజలకు బిట్కాయిన్ లావాదేవీల కోసం చివో వాలెట్ ను ఉచితంగా అందించింది మరియు దేశీయ వ్యాపా రాలు బిట్కాయిన్ను చెల్లింపు సాధనంగా అంగీకరించడం తప్పనిసరి చేసింది.

ఈ విధానం అమలులో ఉన్నప్పటికీ, ద్రవ్యోల్బణం, బిట్కాయిన్ ధరల అస్థిరత మరియు దేశీయంగా స్వీకరణ నెమ్మదిగా ఉండటం వంటి సవాళ్లను ఎల్ సాల్వడార్ ఎదుర్కొంటోంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి వంటి సంస్థలు ఈ విధానంపై ఆందోళన వ్యక్తం చేశాయి. అయినప్పటికీ, బిట్కాయిన్పై జీరో పన్నులు, మరియు బిట్కాయిన్ మైనింగ్ కోసం వల్కానిక్ ఎనర్జీని (అగ్నిపర్వత శక్తి) ఉపయోగించాలనే ప్రణాళికలు ప్రపంచ క్రిప్టో సమాజం దృష్టిని ఆకర్షించాయి. ఈ దేశం యొక్క ప్రయోగం క్రిప్టోను కేవలం ఒక ఆస్తిగా కాకుండా, సార్వభౌమ కరెన్సీగా ఎలా ఉపయోగించవచ్చో ప్రపంచానికి నిరూపించడానికి చేస్తున్న ఒక పెద్ద ప్రయత్నం. క్రిప్టో రేసులో ప్రతి దేశం యొక్క వేగం వారి ఆర్థిక స్థిరత్వం మరియు సాంకేతిక ఆవిష్కరణల పట్ల ఉన్న నిబద్ధతపై ఆధారపడి ఉంటుంది. పన్ను రాయితీలు, నియంత్రణ స్పష్టత, మరియు బ్లాక్చెయిన్ టెక్నాలజీకి మద్దతు ఇవ్వడం వంటి వ్యూహాల ద్వారా ఈ దేశాలు ప్రపంచ ఆర్థిక భవిష్యత్తును మార్చడానికి ప్రయత్నిస్తున్నాయి.

**మారాల్సిన భారత్ వ్యూహం:** థాయిలాండ్, యూరోపియన్ యూనియన్ మరియు అమెరికా వంటి దేశాలు క్రిప్టో ఆస్తులపై తమ వైఖరిని స్పష్టం చేస్తూ, నియంత్రణ మరియు ఆవిష్కరణల మధ్య సమతుల్యత సాధించడానికి వేగంగా ముందుకు సాగుతున్న ప్రస్తుత తరుణంలో, భారతదేశం యొక్క నిదానమైన వైఖరి ఇకపై ఆమోదయోగ్యం కాదు. భారత్ తప్పనిసరిగా అనుసరించాల్సిన మార్గం, భయాన్ని విడిచిపెట్టి, సాంకేతికతను స్వీకరించడం. ప్రస్తుత 30% అధిక పన్ను రేటు, టీడీఎస్ నిబంధనలు మరియు నష్టాలను సర్దుబాటు చేసుకోలేని కఠినమైన విధానాన్ని తక్షణమే సవరించాలి. పన్ను రేటును ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా హేతుబద్ధీకరించడం అత్యవసరం. దీని ద్వారా, దేశీయ వ్యాపారులు మరియు పెట్టుబడిదారులు విదేశీ, నియంత్రణ లేని ప్లాట్ఫార్మ్లకు తరలివెళ్లడాన్ని అరికట్టవచ్చు మరియు నియంత్రిత దేశీయ ఎక్స్ఛేంజీలలో ట్రేడింగ్ను ప్రోత్సహించడం ద్వారా ప్రభుత్వానికి పన్ను ఆదాయాన్ని పెంచవచ్చు. అదే సమయంలో, ఈ పన్ను ప్రోత్సాహకాలను థాయిలాండ్ మాదిరిగానే లైసెన్స్ పొందిన, నియంత్రిత వేదికల ద్వారా జరిగే లావాదేవీలకే పరిమితం చేయడం ద్వారా, అక్రమ కార్యకలాపాలను నియంత్రించవచ్చు.కేవలం పన్నులనే కాకుండా, భారతదేశం స్పష్టమైన, సమగ్ర నియంత్రణ చట్రాన్ని తక్షణమే రూపొందించాలి. బ్లాక్చెయిన్ ఆస్తులకు చట్టపరమైన గుర్తింపు, క్రిప్టో ఎక్స్ఛేంజీలకు లైసెన్సింగ్ ప్రమాణాలు, మరియు పెట్టుబడిదారుల రక్షణకు సంబం ధించిన నియమాలను స్పష్టం చేయాలి. ఈ నియంత్రణ స్పష్టత లేకపోవడం వల్లనే కొత్త స్టార్టప్లు, టెక్ నిపుణులు మరియు పెద్ద మొత్తంలో పెట్టుబడులు దుబా య్, సింగపూర్ వంటి ప్రాంతాలకు తరలిపోతున్నాయి. ఇది కేవలం పెట్టుబడుల తరలిపోవడం మాత్రమే కాదు, సాంకేతిక నైపుణ్యం మరియు భవిష్యత్తు ఆవిష్క రణల నాయకత్వాన్ని భారత్ కోల్పోవడాన్ని సూచిస్తుంది. ప్రభుత్వం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా డిజిటల్ రూపాయిపై దృష్టి పెడుతున్నప్పటికీ, ప్రైవేట్ క్రిప్టో ఆస్తులు అందించే వెబ్ 3 మరియు డిసెంట్రలైజ్డ్ ఫైనాన్స్ వంటి విభిన్న ఆవిష్కరణలను కూడా స్వాగతించాలి. ఈ రెండింటి మధ్య సమతుల్యత సాధించ డం ద్వారా మాత్రమే భారత్ ప్రపంచ డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో అగ్రస్థానంలో నిలబడగలుగుతుంది. భారతదేశం ఈ సాంకేతిక పరిణామాన్ని స్వీకరించడంలో ఆలస్యం చేస్తే ఎదురయ్యే ప్రతికూల ప్రభావాలు చాలా తీవ్రంగా ఉంటాయి. అత్యంత ముఖ్యమైన ముప్పు ఆర్థిక మరియు సాంకేతిక ఒంటరితనం. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ బ్లాక్చెయిన్ మరియు డిజిటల్ ఆస్తుల చుట్టూ మరింతగా కేంద్రీకృతమ వుతున్నప్పుడు, భారత్ కఠినమైన నియమాలు లేదా అనిశ్చితి కారణంగా వెనుకబడిపోతే, దేశీయ సంస్థలు అంతర్జాతీయ వాణిజ్యం, చెల్లింపులు మరియు ఆర్థిక మార్కెట్లలో పాల్గొనే సామర్థ్యాన్ని కోల్పోతాయి. ముఖ్యంగా, క్రిప్టోను సరిహ ద్దుల మధ్య వాణిజ్యానికి ఉపయోగించడానికి రష్యా వంటి దేశాలు ప్రయత్నిస్తున్న ప్రస్తుత భౌగోళిక రాజకీయ వాతావరణంలో, భారత్ తన సొంత పరిష్కారాలను అభివృద్ధి చేయకపోతే, అది అంతర్జాతీయ చెల్లింపుల వ్యవస్థలో డాలర్పై ఆధారప డటాన్ని తగ్గించుకోలేదు. అధిక పన్నుల కారణంగా దేశీయ పెట్టుబడిదారులు విదేశీ వేదికలపైకి మళ్లడంవల్ల, ఆ లావాదేవీలపై పర్యవేక్షణ, పన్ను వసూళ్లు మరి యు మనీ లాండరింగ్ నియంత్రణ కష్టతరం అవుతుంది. ఆవిష్కరణలు, ఉపాధి కల్పన మరియు భవిష్యత్తు టెక్నాలజీ రంగంలో నాయకత్వం వహించే అపారమైన అవకాశాలను భారత్ కోల్పోకుండా ఉండాలంటే, తక్షణమే తన విధానాలను మార్చుకుని, ఈ డిజిటల్ రేసులో చురుకుగా పాల్గొనడం చారిత్రక అవసరం. ప్రపంచవ్యాప్తంగా క్రిప్టోకరెన్సీల స్వీకరణ, నియంత్రణ విషయంలో దేశాల మధ్య తీవ్రమైన పోటీ నెలకొన్న ఈ నేపథ్యంలో, థాయిలాండ్ సున్నా పన్ను విధానం ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేందుకు చూపిస్తున్న వ్యూహాత్మక చొరవను భారత్ ఒక మేల్కొలుపు సంకేతంగా పరిగణించాలి. అమెరికా నియంత్రణ స్పష్టత కోసం ప్రయత్నిస్తుండగా, యూరోపియన్ యూనియన్ మికా చట్టంతో భద్రతను సుస్థిరం చేస్తోంది, మరియు ఇతర దేశాలు విభిన్న పద్ధతుల్లో ఈ సాంకేతికతను తమ ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా వాడుకుంటున్నాయి. ఈ గ్లోబల్ రేసులో, భారతదేశం తన 30% అధిక పన్నులు మరియు నియంత్రణ అనిశ్చితిని కొనసాగిస్తే, అది కేవలం పన్ను ఆదాయాన్ని కోల్పోవడమే కాదు, అంతకంటే ముఖ్యంగా సాంకేతిక నైపుణ్యం మరియు భవిష్యత్తు ఆవిష్కరణల నాయకత్వం అనే కీలకమైన అవకాశాలను కోల్పోతుంది. కాబట్టి, భారత్ ఇకపై భయాన్ని విడనాడి, సామరస్యపూర్వకమైన మరియు హేతుబద్ధమైన పన్ను-నియంత్రణ చట్రాన్ని తక్షణమే రూపొందించాలి. సిబిడిసి తో పాటు ప్రైవేట్ క్రిప్టో ఆస్తులను సమతుల్యం చేయడం, మరియు నియంత్రిత వేదికల ద్వారా ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారానే, భారత్ ప్రపంచ డిజిటల్ ఆర్థిక శకంలో తన సరైన స్థానాన్ని తిరిగి పొందగలుగుతుంది.

# అప్పులలోనే కనిపిస్తున్న ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి

**• బడ్జెట్‌లో అంచనాలు వేరు • వాస్తవ ఆదాయం వేరు • భారీగా పెరుగుతున్న రెవెన్యూ లోటు • ఆదాయమార్గాలు ఆకాశం వైపు చూస్తున్నాయి • సంపద సృష్టి పేరుతో పెరుగుతున్న ఋణాలు • మంగళవారం వచ్చిందటే అప్పుల కోసం పయనాలు • సంక్షేమం పేరుతో ఖర్చులు ఆందోళన కలిగిస్తున్న అంశాలే**



**కొలిపాక హేమచందర్**
**94400 21108**

ఒక వ్యక్తి తన ఆదాయాన్ని బట్టి వ్యయం చేస్తాడు. అవసరమైతే అప్పు చేసినా దానిని తీర్చే మార్గాన్ని అన్వేషిస్తాడు. ఇందులో ఆదాయం పెంచుకోవడం ఒకటైతే, కుటుంబ వ్యయంలో ప్రాధాన్యతా క్రమాన్ని గుర్తించి కొన్నింటిని తగ్గిస్తాడు. అప్పు తీర్చేందుకు మళ్లీ అధిక వడ్డీకి అప్పు చేస్తున్నాడంటే అతని ఆర్థిక పరిస్థితి ఏ మాత్రం బాగాలేదని అర్థమవుతుంది. ఇది వ్యక్తికైనా, ప్రభుత్వానికైనా వర్తిస్తుంది. ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ పరిస్థితి అధ్వానంగా ఉంది. ఆదాయం జానెడు.. అప్పు బారెడు.. అన్న చందంగా ఉంది. ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే రుణాంధ్ర ప్రదేశ్‌గా మారడం ఖాయం.

ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేదని కొన్నేళ్లుగా ఆర్థిక నిపుణులు చెబుతూనే ఉన్నారు. దేశంలో రాష్ట్రాలు చేస్తున్న అప్పులపై ఆర్‌బీఐ ఆందోళన వ్యక్తం చేసింది. తమిళనాడు, యూపీ, మహారాష్ట్రల కన్నా ఆంధ్ర ప్రదేశ్ అప్పులు తక్కువగా ఉన్నట్లు అంకెలు కనిపిస్తున్నా, వాస్తవ రుణభారం ఎక్కువగా ఉంది. ఆదాయం కన్నా ఖర్చులెక్కువగా ఉండడాన్ని ఆర్థిక భాషలో రెవెన్యూ లోటుగా పేర్కొంటారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.33,185 కోట్ల రెవెన్యూ లోటు ఉంటుందని అంచనా వేసినా ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి రూ.46,652 కోట్లకు చేరింది. అంటే 140 శాతం పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయమంటే పన్నులు +పన్నేతర ఆదాయం + కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్ ఇన్ ఎయిడ్. రాష్ట్ర ప్రభుత్వం ఏటా జీతాలు, పింఛన్లు, వడ్డీలతో పాటు సంక్షేమ పథకాలకు భారీగా వెచ్చిస్తోంది. 2025-26 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రుణాలు మొదటి ఐదు నెలల్లో రూ.55,901 కోట్లకు చేరుకున్నాయని, వార్షిక రుణ లక్ష్యంలో 70% ఉపయోగించుకున్నాయని ఇటీవలి కాగ్ నివేదిక పేర్కొంది. బడ్జెట్‌లో పేర్కొన్న దానికి, వాస్తవానికి సంబంధం లేకుండా ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం కన్నా అప్పులే ఎక్కువగా ఉన్నాయి. చేసిన అప్పులకు వడ్డీ చెల్లించేందుకు మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉంది. ప్రస్తుతఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర అప్పు రూ.11 లక్షల కోట్లను దాటుందని అంచనా.ఈ ఆర్థిక సంవత్సరం మొదటి రెండు నెలల్లో రెవెన్యూ లోటు రూ. రూ.17,686 కోట్లకు చేరినట్టు 'కాగ్' గుర్తిం చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.33, 185 కోట్లు రెవెన్యూలోటు ఉంటుం దని ప్రభుత్వం అంచనా వేస్తే, ఆరు నెలల్లో ఆదాయం రూ.74,234 కోట్లు కాగా, ఖర్చు రూ.1,20,887 కోట్లకు చేరింది. ఆదాయం 34 శాతం రాగా, లోటు 140 శాతానికి చేరింది.

బడ్జెట్ అంచనాలకు, వాస్తవానికి పొంతన లేదనడానికి తొలి ఆరు నెలలను పరిశీలిస్తే అర్థమవుతుంది. బడ్జెట్‌లో ఈ ఏడాది జీఎస్టీ వసూళ్లు రూ.57,477 కోట్లు వస్తాయని అంచనా వేస్తే, సెప్టెంబరు వరకు రూ.24,821 కోట్లు వచ్చాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.2,97,929 కోట్ల ఆదాయం వస్తుందనుకుంటే, సెప్టెంబరు నాటికి రూ.1,37,319 కోట్లు వచ్చాయి. ఇందులో అప్పులు రూ.63,052 కోట్లు ఉన్నట్టు కాగ్ నివేదికలో వెల్లడించింది. 2021-22, 2030-31 మధ్య ఆంధ్రప్రదేశ్ రూ. 3.47 లక్షల కోట్లు తిరిగి చెల్లించాల్సి ఉందని కాగ్ పేర్కొంది. అంటే ఏడాదికి సుమారు రూ.40 వేల కోట్లు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 28,500 కోట్లుగా ఉంటాయని అంచనా.

**మంగళవారం ఉందిగా...**ఆదాయానికి, ఖర్చులకు పొంతన లేని ఏపీ అప్పుల కోసం పరుగులు తీస్తోంది. సామాన్యుడి ఆదాయం పెరుగుదల కన్నా నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల కొన్ని రెట్లు ఎక్కువ ఉంటోంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వ రాబడి, ఖర్చులు కూడా. దీంతో ఆర్‌బీఐ నుంచి సెక్యూరిటీల వేలం కోసం ఎదురుచూస్తుంది.రాష్ట్రాలకు ప్రతి మంగళవారం రిజర్వ్‌బ్యాంకు సెక్యూరిటీలు వేలం వేసి రుణాలి స్తుంది. ఇప్పటికే ఈ రంగం ద్వారా 80 శాతం వరకు రుణాలను తీసుకున్న ఆర్థికశాఖ మరో 11,900 కోట్ల కోసం దరఖాస్తు చేసుకుంది. ఇప్పటికే బడ్జెట్ అంచనాల్లో 80 శాతం వరకు రుణాలను ఏపీ ప్రభుత్వం వినియోగించుకుంది. మూడో త్రైమాసికంలో వినియోగించుకునే రుణాలతో కలిపి 95 శాతానికి రుణం చేరుకుంటుందని ఆర్థిక శాఖ వర్గాలు చెబుతున్నాయి వార్షికబడ్జెట్‌లో రూ.79,926 కోట్ల రుణాలను తీసుకోవాలని రాష్ట్ర ఆర్థికశాఖ ప్రతిపాదించింది. ఇందులో సెప్టెంబర్ వరకు 64,800 కోట్ల రుణాలను మార్కెట్ బారోయింగ్స్ ద్వారా సేకరించింది.అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు 11,900 కోట్లు సేకరిం చేం దుకు ప్రణాళిక రూపొందించింది.అక్టోబర్ 7న రూ.1900 కోట్లు, నవంబర్ 4న రూ.5 వేల కోట్లు సేకరించగా, ఈనెల 25న మరో రూ.5 వేలకోట్లు సేకరించనుంది. దీంతో మొత్తం రుణాలు 76,700 కోట్లకు చేరుకుంది. అంటే చివరి త్రైమాసికం జనవరి నురచి మార్చి వరకు లో కేవలం రూ. 3,226 కోట్లు మాత్రమే తీసుకునేందుకు అవకాశం ఉంటుంది.

**యూపీ బెస్ట్ :** దేశంలోని అన్ని రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల ఆదాయ, వ్యయాలను పరిశీలిస్తే, రెవెన్యూ మిగుల్లో ఉత్తర ప్రదేశ్ బెస్ట్ అని కాగ్ పేర్కొంది. దేశంలో మిగులు ఉన్న 16 రాష్ట్రాల్లో రూ.37 వేల కోట్లతో ఫస్ట్‌లో ఉంటే, గుజరాత్, ఒడిశా.. ఇలా మిగిలిన రాష్ట్రాలున్నాయి. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, పంజాబ్, కేరళ వంటి రాష్ట్రాలు రెవెన్యూ లోటుతో సతమతమవుతున్నాయి. ఇవి 2022-23 ఆర్థిక సంవత్సరం లెక్కలంట.

**పథకాలను సమీక్షించాలి బీ** రాష్ట్ర విభజన తర్వాత ఏపీ అప్పులు చాలా ఎక్కువగా పెరిగిపోయాయి. విశ్రాంత ఉద్యోగుల పెన్షన్లు, ప్రజాకర్షిత పథకాలకే ఎక్కువ భాగం కేటాయించాల్సి రావడంతో అభివృద్ధికి నిధులు చాలడం లేదు. సామాజిక పింఛన్లకు 33 వేల కోట్లకు పైగా ఖర్చవుతోంది. సంక్షేమ పథకాలు అవసరమే అయినా, ఓట్లకోసం అమలు చేసే ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం ప్రభుత్వానికి గుదిబండలా మారుతోంది. ఈ పథకం ప్రారంభించినపుడు నెలకు రూ.162 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. కానీ, ఆర్టీసీ సంస్థను ఆర్థికం గా కుదేలు చేస్తుంది. ఈ పథకం పట్ల మహిళల్లోనే వ్యతిరేకత వ్యక్తమవుతోంది. గతంలో వైసీపీ, ప్రస్తుతం కూటమి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సమీక్షించాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా రాష్ట్రాల్లో అమలు చేస్తున్న ఉచితాల పట్ల గతంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆందోళన వ్యక్తం చేసింది. ఉచితాలు, ప్రజాకర్షక పథకాలు దేశ ఆర్థిక వ్యవస్థకు ఆందోళనకరమని ఎస్‌బీఐ నివేదికలో పేర్కొంది. జీడీపీలో 2 శాతానికిపైగా వెచ్చిస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్ర ప్రదేశ్ కూడా ఉందని, ఇది భవిష్యత్‌లో ఆర్థిక సంక్షోభానికి దారి తీసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఉచితాలపై సుప్రీం కోర్టు కూడా అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం గమనార్హం. అప్పుల ఊబిలోకి జారుతున్న ఆంధ్ర ప్రదేశ్‌ను గట్టెక్కించడానికి రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి అవసరం.

# శ్రీబాగ్ ఒప్పందం మరచిపోవాలా : రాయలసీమ వాగ్దానాలు నెరవేరేది ఎలా ?

తీరాంధ్ర%-%రాయలసీమ ప్రాంతాల మధ్య సమన్వయంతో ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు మార్గం సుగమం చేసిన 1937 శ్రీబాగ్ ఒప్పందం మరోసారి రాజకీయ చర్చల కేంద్రంగా మారింది. ఒప్పందంలో పేర్కొన్న ప్రాంతీయ సమానాభివృద్ధి, నీటి ప్రాధాన్యం, విద్యా-పరిపాలన వికేంద్రీకరణ వంటి హామీలు పూర్తిగా అమలు కాలేదన్న భావన రాయలసీమలో మళ్లీ బలపడుతోంది. చారిత్రక నేపథ్యంతో ఘనమైన పాత్ర పోషించిన ఒప్పందం, ఈ మధ్యకాలంలో మరుగున పడిపోతుంది. ఆంధ్ర విశ్వవిద్యాలయం కేంద్రం ఎక్కడ ఉండాలని విషయంపై తీరాంధ్ర%-%రాయలసీమ మధ్య విభేదాలు ఉద్భవించాయి. రాయలసీమ విద్యా వెనుకబాటుతనాన్ని దృష్టిలో పెట్టుకుని విశ్వవిద్యాలయం తమ ప్రాంతంలో ఉండాలని స్థానిక నాయకులు డిమాండ్ చేశారు. అయితే విశ్వవిద్యాలయం ప్రధాన కేంద్రం వాల్టేర్ (విశాఖపట్నం) కు మార్చడం, రాయలసీమ కళాశాలలను తిరిగి మద్రాస్ విశ్వవిద్యాలయం పరిధిలో ఉంచడం అక్కడ అసంతృప్తి పెంచింది. ఈ నేపథ్యంలో రాయలసీమ ప్రయోజనాలు కాపాడేందుకు రాయలసీమ మహాసభ (1934) వెలుగులోకి వచ్చింది. ఈ ఉద్రిక్తతల నడుమ 1937 నవంబర్ 16న చెన్నైలోని కాశినాధుని నాగేశ్వర రావు నివాసంలో రెండు ప్రాంతాల నాయకుల సమావేశం జరిగింది. శ్రీబాగ్ ఒప్పందం పేరుతో ఆమోదించిన ప్రధాన అంశాలు, రాయలసీమలో ఉన్నత విద్యా కేంద్రాల ఏర్పాటు, తుంగభద్ర, కృష్ణ, పెన్నా నదుల నీటి వినియోగంలో రాయలసీమ అవసరాలకు మొదటి ప్రాధాన్యం, శాసనసభ స్థానాలలో జిల్లాల వారీగా సమాన హోదా, రాజధాని, విశ్వవిద్యాలయం, హైకోర్టు వంటి ప్రధాన కేంద్రాలను ప్రాంతాల మధ్య విభజనరాష్ట్ర పునర్వ్యవస్థీకరణ తరువాత మార్పులు 1953లో కర్నూలును రాజధానిగా, గుంటూరును హైకోర్టు కేంద్రంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినా, 1956లో తెలంగాణ విలీనంతో ఏర్పడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజధాని, హైకోర్టు రెండూ హైదరాబాద్ కు మారాయి. ఈ పరిణామాలు రాయలసీమకు హామీలు కొనసాగుతాయా అన్న సందేహాలను మరింత పెంచాయి.ప్రస్తుత పరిస్థితి: అసంతృప్తి, వెనుకబాటుతనం విభజన (2014) తరువాత జిల్లా పునర్వ్యవస్థీకరణ, నీటి కేటాయింపులు, పరిశ్రమల స్థాపనలో రాయలసీమకు అంచనాలకు తగ్గ గుర్తింపు రాలేదన్న అభిప్రాయం బలపడింది. నీటి కొరత %ఽ% ఎండబారిన వ్యవసాయం, అనంతపురం దేశంలోనే తీవ్రమైన కరువు ప్రభావిత జిల్లాల్లో ఒకటి. హంద్రీ%-%నీవా, గలేరు%-%నాగరి ప్రాజెక్టులు పూర్తిగా ఫలించాలని ప్రజలు ఇంకా ఎదురుచూస్తున్నారు. కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాల కలయికగల రాయలసీమలో దాదాపు 13 ఏళ్లుగా తీవ్ర కరువు, తాగునీటి కొరత, పరిశ్రమల లేమి, నిరుద్యోగం తీవ్రమైన సమస్యలుగా కొనసాగుతున్నాయి. కడప స్టీల్ ప్లాంట్ వాయిదా పడటం ప్రాంత అభివృద్ధిని నిలిపివేసాయి. ఉద్యోగాల లేమితో పెద్దఎత్తున యువత బెంగళూరు, హైదరాబాద్, చెన్నైలకు వలస వెళ్తోంది. కొండచరియల గ్రామాలు జనాభా తగ్గుదలని చూస్తున్నాయి. బుందేల?ండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజ్ను పూర్తి స్థాయిలో అమలు చేయాలి. ప్రకటించిన ?24,350 కోట్లలో ?1,050 కోట్లు మాత్రమే విడుదలయ్యాయి. కడప స్టీల్ ప్లాంట్ను వెంటనే ప్రారంభించాలి. రాయలసీమలో గ్రామీణ బ్యాంకు రాష్ట్ర కార్యాలయం, హైకోర్టు బెంచ్ పనులు త్వరిత గతిన ప్రారంభించాలి. పోలవరం ద్వారా క్రిష్ణా డెల్టాకు మళ్లించిన 45 టిఎంసి నీటిని రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు కేటాయించాలి. నాగార్జునసాగర్ టెయిల్పాండ్ ద్వారా నీటి పొందికకు కేంద్రం దగ్గర రాష్ట్రం బలంగా పట్టుబట్టాలి. కేఆర్ఎంబీ కార్యాలయాన్ని కర్నూలు లేదా నంద్యాల జిల్లాలో ఏర్పాటు చేయాలి.ఒకప్పుడు రత్నాలసీమగా పేరుపొందిన ఈ నేల, ప్రభుత్వాల నిర్లక్ష్యంతో రాళ్ళసీమగా మారింది. పరిశ్రమలు %ఽ% ఉపాధి కొరత తీవ్రంగా నిరాశపరచింది. కియా మోటార్స్, తప్ప పెద్ద పరిశ్రమలు ఒక్కటీ రాలేదు, ఉపాధి అవకాశాలు పరిమితంగానే ఉన్నాయి. చిన్నపాటి పరిశ్రమలు ప్రభుత్వ ప్రోత్సాహం లేక మూతపడుతు న్నాయి. మౌలిక వసతుల లోపం ఎక్కువగా కనిపిస్తుంది. శీతల గిడ్డంగులు ఉమ్మడి అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో ఆశిం చినంత లేకపోవడం. రహదారులు, నీటి నిల్వలు, కొల్డ్ స్టోరేజ్, మార్కెట్ లింకులు ఇంకా అభివృద్ధి దశలోనే ఉన్నా యి. రాయలసీమ వెనుకబాటుతనానికి చారిత్రకపెట్టుబడి లోపం, నీటి కొరత, పరిశ్రమ అభివృద్ధి మందగమనమే ప్రధాన కారణాలు. శ్రీబఘ్ ఒప్పందం ఆత్మ ప్రాంతాల మధ్య సమాన అభివృద్ధి అని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రాంతం నిజంగా అభివృద్ధి చెందాలంటే నీటి నిర్వహణ, పరిశ్రమీకరణ, నైపుణ్యాభివృద్ధి, మౌలిక సదుపాయాలపై దీర్ఘకాలిక ప్రణాళిక అవసరం.

**డా. ముచ్చుకోట. సురేష్ బాబు, 9989988912**

# నవజాత శిశువుల మరణాలు అమానవీయం

అప్పుడే జన్మించిన సుందర, చిరుదరహాస నవజాత శిశువు సంరక్షణ మనందరి అతి పెద్ద బాధ్యత. పుట్టిన బిడ్డ సురక్షితంగా, ఆరోగ్యంగా ఎదగడానికి తల్లితండ్రులు, కుటుంబ సభ్యులు, పౌర సమాజం, ప్రభుత్వాల సమిష్టి బాధ్యత అని నమ్ముకొంటేనే రేపటి ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుంది. శిశు ఆరోగ్య ప్రాధాన్యాన్ని గుర్తించిన అమెరికా, యూరోప్ దేశాలు 1990ల్లో ప్రారంభించిన "శిశు సంరక్షణ దినం లేదా ఇన్ఫాంట్ ప్రొటెక్షన్ డే" పాటించుట ఆనవాయితీగా మారింది. అల్పాదాయ, మధ్యాదాయ దేశాల్లో నేటికీ నవజాత శిశు మరణాల రేటు అధికంగా నమోదు కావడం కలవరపరుస్తున్నది.నవజాతశిశువు శరీరం సున్నితంగా ఉంటుందని గమనించి ఆరోగ్యకర వాతావరణంలో పెంచడా నికి ప్రతి ఒక్కరు ప్రాధాన్యం ఇవ్వాలి. శిశువులో రోగనిరోధకశక్తి పెంచడం, సరైన సమయాల్లో టీకాలు ఇప్పించడం, పోషకాహారాన్ని అందించడం, ఇంటి పరిసరాల్లో పారిశుద్ధ్యం పాటించడం, తరుచుగా పిల్లల వైద్యుల సలహాలను తీసుకోవడం, పిల్లల పెంపకం పట్ల తగు అవగాహన కల్పించడం లాంటి లక్ష్యాలతో శిశు సంరక్షణ దినం పాటించడం జరుగుతోంది.తల్లిగర్భంలోంచి పేగుబంధాన్ని తెంచుకొని జన్మించిన చిన్నారి అనారోగ్యంతో బాధ పడితే ఏ తల్లితం డ్రులు భరించలేరు. ప్రపంచవ్యాప్తంగా ఏటా 50 లక్షల మంది చిన్నారులు మరణిస్తున్నారు. వీరిలో 95 శాతం వరకు అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే నమోదు అవుతున్నాయి. భారత్ లాంటి దేశాల్లో నవజాత శిశువులు ప్రతి ఏటా 2.5 కోట్లు జన్మిస్తుండగా, అందులో 10 లక్షలవరకు మరణించడం కడు విచారకరం. మన దేశంలో నేటికీ అధిక మొత్తం లో శిశు జననాలు ఇంట్లో లేదా సరైన వసతులు లేని ఆసుపత్రుల్లోనే పురుడు పోసుకుంటున్నారు. శిక్షణ పొందిన వైద్య సిబ్బంది లేదా మంత్రసానుల కొరతతో ప్రసవ సమయాల్లోనే మరణించడం గమనిస్తున్నాం. అత్యాధునిక వైద్య ఆరోగ్య పరిజ్ఞానం ఉన్న నేటి డిజిటల్ యుగంలో శిశు మరణాలు ప్రభుత్వాలకే కాకుండా మానవాళికి కూడా సిగ్గు చేటు. నివారించదగిన శిశు మరణాలకు అవగాహన అనే ఔషధంతో పెంచడం తల్లితండ్రుల ప్రధాన కర్తవ్యం. భారత్లో శిశు మరణాల రేటు (ప్రతి వెయ్యికి 30 మంది)ను 30 లోపుకు తగ్గించడానికి ప్రభుత్వాలు ప్రణాళికలు అమలు పరుస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం, కుటుంబ ఆరోగ్యం, సంక్షేమ శాఖ, యూనిసెఫ్లతో కలిసి "నేషనల్ నియోనాటాలజీ ఫోరమ్" ప్రతి ఏట నవంబర్ 15-21 వరకు వారోత్సవాలను కూడా నిర్వహిస్తున్నారు.

**డా: బుర్ర మధుసూదన్‌రెడ్డి- 9949700037**

# బిజినెస్

# సిగ్నేచర్ గ్లోబల్ స్టాక్ 75% పెరుగుదల



బ్రోకరేజీ సంస్థలు ఐసిఐసిఐ సెక్యూరిటీస్, ఆక్సిస్ కాపిటల్, మరియు నువామా సిగ్నేచర్ గ్లోబల్ (ఇండియా) లిమిటెడ్ పై బై రేటింగ్ ను ఇచ్చాయి. కంపెనీ వ్యాపారంలో స్థిరమైన వృద్ధి మరియు దీర్ఘకాలిక ప్రగతి సామర్థ్యాన్ని గుర్తించినాయి. ఐసిఐసిఐ సెక్యూరిటీస్ టార్గెట్ ధరను రూ. 1,786 గా నిర్ధారించింది. హెచ్.1 ఎఫ్ వై26లో కంపెనీ ప్రీ-సేల్స్ రూ. 46.6 బిలియన్, రెవెన్యూ రూ. 12 బిలియన్, మరియు కలక్షన్లు రూ. 18.7 బిలియన్ గా నమోదయాయి. హెచ్.2 ఎఫ్ వై26లో గుఱుగ్రామ్ లోని ప్రధాన ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి కావడంతో కలక్షన్లు భారీగా పెరుగుతాయని కంపెనీ అంచనా వేస్తోంది.ఐసిఐసిఐ సెక్యూరిటీస్ ఆర్థిక సంవత్సరం21-25లో 57% సేల్స్ బుకింగ్ సీఏజీఆర్ను నమోదు చేసినట్లు పేర్కొంది. ఆర్థిక సంవత్సరం 25-28లో రూ. 450 బిలియన్ జిడివితో లాంచ్ పైప్‌లైన్ బలంగా ఉండటంతో ఆర్థిక సంవత్సరం26, ఆర్థిక సంవత్సరం27, ఆర్థిక సంవత్సరం28లో సేల్స్ బుకింగ్స్ వరుసగా రూ. 119, 127, 139 బిలియన్లు చేరతాయని అంచనా.ఆక్సిస్ కాపిటల్ మరియు నువామా కూడా బై రేటింగ్ ఇచ్చి, 74%-75% పెరుగుదల సాధ్యమని అంచనా వేశారు. నువామా నివేదిక ప్రకారం, సిగ్నేచర్ గ్లోబల్ గృహ ప్రాజెక్టులలో సేల్స్ బుకింగ్స్ పరంగా గుఱుగ్రామ్‌లో ప్రధాన డెవలపర్‌గా ఎదిగింది. భూభాగం/అనుమతుల వ్యయాలు మొత్తం అమ్మక ధరలో కేవలం 10%-%15% మాత్రమే.బ్రోకరేజీ సంస్థలు ఐసిఐసిఐ సెక్యూరిటీస్, ఆక్సిస్ కాపిటల్, మరియు నువామా సిగ్నేచర్ గ్లోబల్ (ఇండియా) పై బై రేటింగ్ ఇచ్చాయి. హెచ్.2 ఎఫ్ వై26లో కంపెనీ ప్రీ-సేల్స్ రూ. 46.6 బిలియన్, రెవెన్యూ రూ. 12 బిలియన్, మరియు కలక్షన్లు రూ. 18.7 బిలియన్ గా నవెూదయ్యాయి. హెచ్.1 ఎఫ్ వై26లో గుఱుగ్రామ్ లోని ప్రధాన ప్రాజెక్టుల నిర్మాణం పూర్తవటంతో కలక్షన్లు మరింత పెరుగుతాయని అంచనా. ఐసిఐసిఐ సెక్యూరిటీస్ ఆర్థిక సంవత్సరం21-25లో 57% సేల్స్ బుకింగ్ నమోదు చేసినట్లు తెలిపింది.ఆక్సిస్ కాపిటల్ మరియు నువామా కూడా బై రేటింగ్ ను కలిగి ఉన్నాయి, టార్గెట్ ధరలు రూ. 1,780 మరియు రూ. 1,376 గా ఉన్నాయి. నువామా ప్రకారం, సిగ్నేచర్ గ్లోబల్ గృహ ప్రాజెక్టులలో సేల్స్ బుకింగ్స్ పరంగా గుఱుగ్రామ్‌లో ప్రధాన డెవలపర్‌గా ఎదిగింది.

## ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ త్రైమాసిక ఆదాయం ₹800 కోట్ల దాటింది



ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ 2025 సెప్టెంబర్ త్రైమాసికానికి ₹804 కోట్ల ఆదాయాన్ని సాధించి 19.4% వార్షిక వృద్ధిని నమోదు చేసింది. ఈ త్రైమాసికానికి ఈబిట్డా ₹89.3 కోట్లు, లాభం ₹11.8 కోట్లు గా నమోదైంది. వార్షిక స్థాయిలో మొత్తం లావాదేవీల విలువ ₹4,560 బిలియన్ కు చేరింది. "సేఫ్ సెకండ్ అకౌంట్" మరియు వ్యాపారి సేవలు ప్రధాన వృద్ధి కారకాలుగా నిలిచాయి. బ్యాంక్ వద్ద వినియోగదారుల డిపాజిట్లు ₹3,987 కోట్లకు పెరిగి 35% వృద్ధి సాధించాయి. రూ పే ఆన్-ది-గో కార్డుల వినియోగంలో 4 మిలియన్ పైగా వినియోగదారులతో ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ అగ్రస్థానంలో ఉంది. దేశవ్యాప్తంగా 5 లక్షల పైగా బ్యాంకింగ్ పాయింట్లు, అందులో ఐదవ భాగం మహిళలచే నిర్వహించబడుతున్నాయి. బ్యాంక్ ప్రస్తుతం భారతదేశంలోని మూడు గ్రామాల్లో ఒకదానికి సేవలు అందిస్తూ, దేశంలో సగం రిమిటెన్స్‌లు మరియు నాలుగింట ఒకటి ఆధార్ పేమెంట్స్‌ను నిర్వహిస్తోంది. ఇది చిన్న వ్యాపారుల కోసం ప్రస్తుత ఖాతాలు, సౌండ్బాక్స్ వంటి సేవలను విస్తరిస్తూ, సురక్షితమైన, సమగ్ర, డిజిటల్ బ్యాంకింగ్ వ్యవస్థను నిర్మించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది.

## ప్లాటినం లవ్ బ్యాండ్స్ కొత్త సీజన్ కలెక్షన్ ఆవిష్కరణ



ప్లాటినం లవ్ బ్యాండ్స్ ఈ వివాహ సీజన్‌లో తమ కొత్త కలెక్షన్‌ను ఆవిష్కరించింది, ఇది ప్రేమికుల మధ్య ఉండే నిశ్శబ్ద భాషకు అంకితంగా రూపొందించబడింది. ప్రతి జంటకు ప్రత్యేకమైన ప్రేమ భాష ఉంటుందని నమ్మకంతో రూపొందించిన ఈ ఉంగరాలు, ఆ అనుబంధాన్ని శాశ్వత గుర్తుగా మలుస్తాయి. 95% స్వచ్ఛమైన ప్లాటినంతో తయారైన ఈ లవ్ బ్యాండ్స్, బలమైన మరియు నిష్కళంకమైన అనుబంధానికి ప్రతీకగా నిలుస్తాయి. "రిథమ్ ఆఫ్ అస్", "అస్ అన్‌టిల్ ఇన్ఫినిటీ", "లూప్డ్ ఇన్ లవ్", "ట్విన్ ఫ్లేమ్స్", "ద లాస్టింగ్ ఎంబ్రేస్", "బ్లెండెడ్ ఇన్ లవ్", "ఇన్ పర్ఫెక్ట్ సింక్" వంటి డిజైన్‌లు ప్రేమలోని విభిన్న భావాలను ప్రతిబింబిస్తాయి ు అలల మాదిరిగా కదిలే బంధం నుండి అనంతమైన వాగ్దానం వరకు, నిశ్శబ్ద అర్థం చేసుకోవడం నుండి సమన్వయ-ుమైన జీవన ప్రయాణం వరకు. ప్రతి డిజైన్ ఆధునికతను, శాశ్వతతను, భావోద్వేగాన్ని సమన్వయం చేస్తూ ప్రేమను ధరించదగిన రూపంలో మలుస్తుంది. నక్షత్రాల జన్మమైన ప్లాటినం లోహం లాగానే ఈ లవ్ బ్యాండ్స్ కూడా అరుదైనవి, అచంచలమైనవి, నిజమైన ప్రేమకు ప్రతీకలుగా నిలుస్తాయి. కొత్త కలెక్షన్ దేశవ్యాప్తంగా ప్రముఖ ఆభరణాల దుకాణాలలో మరియు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంది.

## వృద్ధుల సంరక్షణకు ఏఐతో టీసీఎస్-సింటెఫ్ భాగస్వామ్యం




టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) మరియు నార్వేలోని ప్రముఖ పరిశోధనా సంస్థ సింటెఫ్ వృద్ధుల సంరక్షణను మెరుగుపరచడానికి కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి కొత్త భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. మొదట వృద్ధుల ఆరోగ్య సంరక్షణపై దృష్టి సారించి, ఆపై శక్తి, రవాణా మరియు స్మార్ట్ సమాజాల వంటి సామాజిక రంగాల సమస్యలను పరిష్కరించేందుకు ఈ భాగస్వామ్యం ముందుకు సాగనుంది. సింటెఫ్ రూపొందించిన "స్మైల్" (స్మార్ట్ ఇన్‌క్లూజివ్ లివింగ్ ఎన్విరాన్‌మెంట్స్) ప్లాట్‌ఫారమ్ ఆధారంగా ఈ ప్రాజెక్ట్ వృద్ధులకు స్వతంత్రంగా, సురక్షితంగా గృహాలలో జీవించే అవకాశాన్ని కల్పిస్తుంది. ఇది కుటుంబసభ్యులు, సంరక్షకులు, మరియు సమాజంలోని ఇతరులతో వృద్ధులను అనుసంధానించే సాంకేతిక వేదికగా పనిచేస్తుంది. "సోషల్ ఏఐ" ఉపయోగించి ప్రతి వ్యక్తి అవసరాలకు అనుగుణంగా సేవలను వ్యక్తిగతీకరించడం ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత. టీసీఎస్ యొక్క డిజిటల్ నైపుణ్యాలు, సింటెఫ్ యొక్క పరిశోధనా శక్తిని సమన్వయం చేయడం ద్వారా, ఈ భాగస్వామ్యం వృద్ధుల ఆరోగ్య సంరక్షణను మాత్రమే కాదు, భవిష్యత్తులో మరింత సమగ్ర, మానవ కేంద్రిత ఆరోగ్య పరిష్కారాలకు మార్గం సుగమం చేయనుంది. 1991 నుండి నార్డిక్ ప్రాంతంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న టీసీఎస్, నార్వేలో పదకొండు సంవత్సరాలుగా "టాప్ ఎంప్లాయర్" గౌరవాన్ని పొందుతోంది.

## రుణం తిరిగి చెల్లించకపోతే కోర్టు శిక్ష తప్పదు

రుణం తీసుకున్న తర్వాత తిరిగి చెల్లించకపోతే తీవ్ర పరిణామాలు ఎదు-ర్కోవాల్సి ఉంటుందని ఆంధ్రప్రదేశ్‌లోని తాజా కేసు మరోసారి నిరూపించింది. ఆర్థిక సేవల సంస్థ నవీ ఫిన్‌సర్వ్ తన రుణాన్ని చెల్లించని కస్టమర్‌పై కోర్టుకు వెళ్లగా, కోర్టు కంపెనీకి అనుకూలంగా తీర్పు ఇచ్చి, రుణగ్రహీతకు రూ.83,000 జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష విధించింది. చెల్లింపులు మరియు పరిష్కార వ్యవస్థల చట్టం%-%2007లోని సెక్షన్ 25 ప్రకారం, ఈనాచ్ బౌన్స్ కూడా చెక్ బౌన్స్‌లా పరిగణించబడుతుంది, దీని వల్ల భారీ జరిమానాలు మరియు 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడవచ్చు. రుణం చెల్లించకపోవడం కేవలం ఆర్థిక సమస్య కాదు ు భవిష్యత్తులో రుణాలు పొందడం కష్టమవుతుంది, ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతాయి, ఆస్తి స్వాధీనం అవుతుంది, పాస్‌పోర్ట్ వంటి అవసరమైన పత్రాలు పొందడంలో ఇబ్బందులు వస్తాయి. కాబట్టి రుణాలను సకాలంలో చెల్లించడం అత్యంత అవసరం. రుణం విస్మరించడం మీకు, మీ కుటుంబానికి దీర్ఘకాలిక ఇబ్బందులు తెచ్చిపెడుతుంది.

## శీతాకాలపు కాలుష్యానికి పరిష్కారంగా కొత్త డైసన్ ప్యూరిఫైయర్లు



ప్రపంచ ప్రఖ్యాత టెక్నాలజీ బ్రాండ్ డైసన్ తన తాజా హాట్ంకూల్ ఎంుుంా ప్యూరిఫైయుర్ సిరీస్‌లో రెండు కొత్త మోడళ్లను ు డైసన్ ప్యూరిఫైయర్ హాట్ంకూల్ హెచ్పి2 డి-నోక్స్ మరియు హెచ్పి1 ు భారత మార్కెట్లో విడుదల చేసింది. ఇవి గాలిని శుద్ధి చేయడంతో పాటు హీటర్‌లా పనిచేసే విధంగా రూపొందించబడ్డాయి, అందువల్ల ఇవి ఈ శీతాకాల కాలుష్య సీజన్‌కు సరైన పరిష్కారం అవుతాయి.

హెచ్పి2 డి-నోక్స్ మోడల్‌లో కొత్త కె-కార్బన్ ఫిల్టర్ ఉంటుంది, ఇది నైట్రోజన్ డైఆక్సైడ్ గ్యాస్‌ను 50% ఎక్కువగా శోషించగలదు మరియు ఫార్మాల్డిహైడ్‌ను కూడా నాశనం చేస్తుంది. రెండు మోడళ్లలోనూ హెపా హెచ్13 మరియు యాక్టివేటెడ్ కార్బన్ ఫిల్టర్‌లు ఉంటాయి, 0.1 మైక్రాన్‌ల పరిమాణం వరకు ఉన్న 99.95% నిల్వలను పట్టుకుంటాయి.ఎయిర్ మల్టిప్లయర్™ టెక్నాలజీ మరియు 350ళీ ఆసిలేషన్ సహాయంతో గది అంతా శుద్ధ గాలి చక్కగా వ్యాపిస్తుంది. వీటిలో బుద్ధిమంతమైన సెన్సర్లు ఉండి, గాలిలోని కాలుష్య స్థాయిని గుర్తించి ఆటోమెటిక్‌గా శుద్ధి స్థాయిని సర్దుబాటు చేస్తుంది.

వినియోగదారులు మైడైసన్ యాప్ లేదా వాయిస్ అసిస్టెంట్లు (అమెజాన్ అలెక్సా, గూగుల్ అసిస్టెంట్, సిరి) ద్వారా పరికరాన్ని నియంత్రించవచ్చు. వేసవిలో వేడి గాలి, వేసవిలో చల్లని గాలిని అందించే ఈ ద్విప్రయోజన ప్యూరిఫైయర్లు ఏ కాలంలోనైనా సౌకర్యాన్ని కల్పిస్తాయి. హెచ్పి2 డి-నోక్స్ మోడల్ ధర ₹68,900, హెచ్పి1 మోడల్ ధర ₹56,900గా నిర్ణయించబడింది, ఇవి వైట్/గోల్డ్, నికెల్/సిల్వర్ వంటి ఆకర్షణీయమైన రంగుల్లో అందుబాటులో ఉన్నాయి.

# 3 రోజుల వరుస నష్టాలకు బ్రేక్..

### దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల నుంచి కోలుకుని లాభాల్లో ముగిశాయి

### నిఫ్టీ 25,694.95, సెన్సెక్స్ 83,871.32 వద్ద స్థిరపడింది



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో మ-ుగిశాయి. ఉదయం నష్టాల్లో ట్రేడయిన సూచీలు.. తర్వాత కోలుకున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్‌లో సానుకూల సంకేతాలుతో పాటు ఐటీ, ఆటో, మెటల్ షేర్లలో కొనుగోళ్ల మద్దతులో సూచీలు రాణించాయి. ఈ క్రమంలోనే నిఫ్టీ 25,700 స్థాయికి చేరువైంది. సెన్సెక్స్ ఉదయం 83,671.52 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,535.35) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 83,124.03 వద్ద కనిష్ఠాన్ని తాకింది. మధ్యాహ్నం తర్వాత పుంజుకొన్న సూచీ.. 83,936.47 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 335.97 పాయింట్లు లాభంతో 83,871.32 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 120.60 పాయింట్ల లాభంతో 25,694.95కి చేరింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.57గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బీఈఎల్, అదానీ పోర్ట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎటెర్నల్ షేర్లు లాభాల్లో ముగిశాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫైనాన్స్ సర్వీసెస్, టీఎంపీవీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 64 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4142 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అంతర్జాతీయ మార్కెట్ల ప్రేరణతో, దేశీయ సూచీలు ఉదయం నష్టాల నుంచి పునఃస్థిరపడుతూ మద్దతు పొందాయి. ఐటీ, ఆటో, మెటల్ రంగాల్లో శ్రేణి షేర్లలో కొనుగోళ్లు గమనించబడ్డాయి, ఫలితంగా ప్రధాన సూచీలు మధ్యాహ్నం తర్వాత గరిష్ఠ స్థాయిలను తాకాయి. మార్కెట్ విశ్లేషకులు, అంతర్జాతీయ క్రూడ్, బంగారం ధరల స్థిరత్వం మరియు రూపాయి మారకం విలువ 88.57తో ఉండడం వంటి అంశాలు సూచీల పునరుద్ధరణకు ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు.

## విద్య రంగం సైబర్ దాడుల లక్ష్యంగా డిడాక్ ఇండియా 2025లో భద్రతా చర్చలు

విద్య రంగం సైబర్ దాడుల లక్ష్యంగాబీ డిడాక్ ఇండియా 2025లో భద్రతా చర్చలు



భారత విద్యా రంగం వేగంగా డిజిటల్ రూపాంతరం పొందుతున్న నేపథ్యంలో, సైబర్ దాడులు కూడా విపరీతంగా పెరుగుతున్నాయి. ఒక్కో విద్యా సంస్థపై వారానికి సగటున 7,095 సైబర్ దాడులు నమోదవుతున్నాయి. ఈ ఆందోళనకర పరిస్థితుల్లో, డిడాక్ ఇండియా 2025 విద్యా సంస్థల్లో సైబర్ భద్రతను బలోపేతం చేయడానికి ప్రపంచవ్యాప్తంగా 20కి పైగా దేశాల నిపుణులు, 30కి పైగా కంపెనీలను ఒక వేదికపైకి తీసుకువస్తోంది. మెస్సె స్టుట్‌గార్ట్ మరియు ఇండియా డిడాక్టిక్స్ అసోసియేషన్ కలిసి నిర్వహిస్తున్న ఈ ఆసియా అతిపెద్ద విద్యా ప్రదర్శన, సైబర్ భద్రతను ప్రధాన అంశంగా తీసుకుంది. వృద్ధి చెందుతున్న డిజిటల్ విద్యలో విద్యార్థుల డేటా రక్షణ, భద్రత, మరియు నిరంతర అభ్యాసాన్ని నిర్ధారించడానికి ఆధునిక ఏఐ-ఆధారిత మానిటరింగ్ సిస్టమ్స్, డేటా ఎన్‌క్రిప్షన్, రియల్ టైమ్ ఫిషింగ్ నిరోధక సాంకేతికతలు వంటి పరిష్కారాలు ప్రదర్శించబడనున్నాయి. డిడాక్ స్కిల్స్ అనే సహాయ కార్యక్రమం ద్వారా భవిష్యత్ నైపుణ్యాలు, వృత్తి శిక్షణ, మరియు డిజిటల్ సెక్యూరిటీపై ప్రత్యేక దృష్టి సారించనుంది. విద్యా సంస్థలు తమ డిజిటల్ వనరులను రక్షించుకోవడంలో, విద్యార్థుల గోప్యతను కాపాడడంలో, మరియు సురక్షిత విద్యా వాతావరణం నిర్మించడంలో ఈ వేదిక కీలక పాత్ర పోషించనుంది. ఈ కార్యక్రమం నవంబర్ 18%-%20, 2025 మధ్య ఢిల్లీలోని యషోభూమి కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతుంది.

# ట్రాక్టర్ ఆఫ్ ది ఇయర్ సస్టైనబుల్ విభాగంలో

### టాప్ 5 ఫైనలిస్టుల్లో ఒకటిగా ఎంపికైన టాఫే ట్రాక్టర్స్




హైదరాబాద్: అగ్రిటెక్నికా 2025లో, ప్రపంచంలోని అగ్రగామి ట్రాక్టర్ తయారీదారులలో ఒకటైన టాఫే ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్మెంట్ లిమిటెడ్ తన తదుపరి తరం ఎలక్ట్రిక్ హైబ్రిడ్ ట్రాక్టర్ టాఫే ఏవీ ఎక్స్ 75" ను ఆవిష్కరించింది. అదే సమయంలో, టాఫే ఈవీ28" ఎలక్ట్రిక్ ట్రాక్టర్ సస్టైనబుల్ ట్రాక్టర్ విభాగంలో "ట్రాక్టర్ ఆఫ్ ది ఇయర్ 2026" అవార్డుకు ఫైనలిస్టుగా ఎంపిక కావడంతో సంస్థ మరో ప్రతిష్టాత్మక మైలురాయిని చేరుకుందని టాఫే చైర్మన్ డాక్టర్ లక్ష్మీ వేణుచెప్పారు.

టాఫే ఏవీ ఎక్స్ 75"తో పాటు, సంస్థ తన తాజా ఆవిష్కరణలను కూడా ప్రదర్శించింది. వీటిలో కొత్త దృష్టి మార్గదర్శక వ్యవస్థ, ఆధునిక క్యాబ్ మోడల్ ( టాఫే ఏవీ 1015), అలాగే 74 హెచ్ పీ ఆర్చర్డ్ మరియు ఫ్రూట్ ట్రాక్టర్ మరియు 65 హెచ్ పీ కాంపాక్ట్ యుటిలిటీ సిరీస్ ట్రాక్టర్ ఉన్నాయి.నేడు, సబ్-100 హార్స్‌పవర్ ట్రాక్టర్ల విభాగంలో ప్రపంచ నాయకుడిగా అవతరించాలనే దృష్టితో, టాఫే ట్రాక్టర్ తయారీదారు నుంచి సంపూర్ణ వ్యవసాయ పరిష్కారాల సంస్థగా రూపాంతరం చెందిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న రైతులను మరింత శక్తివంతం చేయడానికి ఖచ్చితమైన వ్యవసాయ సాంకేతికత ఆటోమేషన్ మరియు ప్రత్యామ్నాయ శక్తి వేదికలలో కంపెనీ గణనీయ-ుమైన పెట్టుబడులు పెడుతోందన్నారు. , "65 సంవత్సరాలకు పైగా, టాఫే ఇంజనీరింగ్‌లో శ్రేష్ఠత, విశ్వసనీయత మరియు నాణ్యతకు ప్రతీకగా నిలిచి, ప్రపంచవ్యాప్తంగా వినియోగదారుల నమ్మకాన్ని గెలుచుకుందన్నారు. 80కు పైగా దేశాల్లో కార్యకలాపాలతో, ప్రపంచంలోని అతిపెద్ద ట్రాక్టర్ తయారీదారుల్లో ఒకరిగా, మేము 'ప్రపంచం కోసం, ప్రపంచంతో' ఆవిష్కరణలను కొనసాగిస్తూ, రైతులకు ఆధునికమైన మరియు విశ్వసనీయమైన పరిష్కారాలను అందిస్తున్నాము అని చెప్పారు. టాఫే మేనేజింగ్ డైరెక్టర్ మల్లికా శ్రీనివాసన్ మాట్లాడుతూ టాఫే యొక్క ప్రపంచ వ్యూహాన్ని నొక్కిచెప్పారు, "ప్రపంచంలో అత్యధిక డిమాండ్ కలిగిన సబ్-100 హార్స్‌పవర్ ట్రాక్టర్ విభాగంలో గ్లోబల్ లీడర్‌గా నిలవాలనే లక్ష్యంతో టాఫే ముందుకు సాగుతోందన్నారు. 'కల్టివేటింగ్ ది వరల్డ్' అనే మా తత్వశాస్త్రానికి అనుగుణంగా, ప్రపంచవ్యాప్తంగా రైతులకు స్మార్ట్, అందుబాటులో ఉండే మరియు స్థిరమైన యాంత్రీకరణ పరిష్కారాలను అందించేందుకు బలమైన గ్లోబల్ ఉనికిని నిర్మించడం టాఫే యొక్క సమగ్ర దృష్టిలో భాగం అని చెప్పారు.

## ఆంధ్రప్రదేశ్‌లో కాకినాడలో రివర్ మొబిలిటీ ఆరవ స్టోర్ ప్రారంభం



ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీదారు రివర్ మొబిలిటీ ఆంధ్రప్రదేశ్‌లో తన విస్తరణను కొనసాగిస్తూ కాకినాడలో తన ఆరవ రిటైల్ స్టోర్‌ను ప్రారంభించింది. సర్పవరం జంక్షన్ సమీపంలోని బ్యాంక్ కాలనీలో 1144 చదరపు అడుగుల విస్తీర్ణంలో స్థాపించబడిన ఈ స్టోర్‌ను శ్రీ జయ జోషిత్ మొబిలిటీ భాగస్వామ్యంతో ఏర్పాటు చేశారు. వినియోగదారులకు రివర్ బ్రాండ్ అనుభవాన్ని అందించడానికి రూపొందించిన ఈ స్టోర్‌లో కంపెనీ యొక్క ప్రీమియం ఎలక్ట్రిక్ స్కూటర్ రివర్ ఇండీ, దాని ఉపకరణాలు మరియు వస్తువుల శ్రేణి ప్రదర్శించబడతాయి. ప్రస్తుతం రివర్ దేశవ్యాప్తంగా బెంగళూరు, పూణే, చెన్నై, హైదరాబాద్, విశాఖపట్నం తదితర నగరాలను కలుపుకొని 36 స్టోర్ల నెట్‌వర్క్‌ను కలిగి ఉంది. 2026 నాటికి 100 నగరాల్లో తన ఉనికిని విస్తరించాలనే లక్ష్యంతో కంపెనీ ముందుకు సాగుతోంది. స్టోర్ ప్రారంభ సందర్భంగా సీఈఓ అరవింద్ మణి మాట్లాడుతూ, "భారతదేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ మొబిలిటీని అందుబాటులోకి తీసుకురావడంలో ఇది మరో ముందడుగు. ఆంధ్రప్రదేశ్ మార్కెట్ మా వృద్ధికి కీలకమైనదిగా కొనసాగుతోంది," అన్నారు. వినియోగదారుల విశ్వాసాన్ని బలపరచడానికి కంపెనీ బ్యాటరీ మరియు మోటార్‌పై 8 సంవత్సరాలు లేదా 80,000 కిమీ వరకు పొడిగించిన వారంటీను ప్రకటించింది. రివర్ ఇండీ ధర ₹1,47,999 (ఎక్స్-షోరూమ్, కాకినాడ)లిలిగా ఉంది. టెస్ట్ రైడ్‌లు, బుకింగ్‌లు వ ు రి య ు ు వ స ్త వు ల ు స్టోర్‌లో, అలాగే ఆన్‌లైన్‌లో కూడా అందుబాటు.

## ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో టాటా.ఈవీ మెగా చార్జర్స్ ప్రారంభం




భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల విప్లవంలో టాటా.ఈవీ ముందంజ తీసుకుంటూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 14 కొత్త మెగా చార్జర్ కేంద్రాలను వోల్టాన్ సహకారంతో ప్రారంభించింది. ఇవి పూర్తి మానవ సిబ్బందితో పనిచేసే మొదటి కేంద్రాలు, ఎలక్ట్రిక్ వాహనాలను సౌకర్యవంతంగా, నమ్మకపూర్వకంగా చార్జ్ చేయడానికి రూపొందించబడ్డాయి. ఈ కేంద్రాలు ప్రధాన అంతర్ నగర రహదారులు మరియు నగర ప్రాంతాలను కలిపి వేగవంతమైన చార్జింగ్ సౌకర్యాన్ని అందిస్తున్నాయి. టాటా.ఈవీ యొక్క 'ఓపెన్ కోలాబరేషన్ 2.0' ప్రణాళిక కింద దేశవ్యాప్తంగా 70 పైగా మెగా చార్జర్లు ఇప్పటికే కార్యకలాపంలో ఉన్నాయి, 2027 వరకు 4 లక్షల చార్జింగ్ పాయింట్లు మరియు 500 మెగా చార్జర్లు ఏర్పాటు చేయడం లక్ష్యంగా ఉంది. వాహనదారులు యాప్ అవసరం లేకుండా క్యాష్, యుపిఐ లేదా కార్డ్ ద్వారా చెల్లింపు చేసి వాహనాలను చార్జ్ చేసుకోవచ్చు. అన్ని కేంద్రాలు ఎయిర్ కండిషన్డ్ లాంజ్, శుభ్రమైన షవర్, ఆహార ఎంపికలతో సహా అత్యధిక సౌకర్యాలను కలిగి ఉన్నాయి, ఇది భారతదేశంలో వేగవంతమైన, నమ్మకమైన, సౌకర్యవంతమైన ఎలక్ట్రిక్ వాహన ప్రయాణాన్ని సాధ్యమని హామీ ఇస్తుంది.

## పిజిఐఎం కొత్త మల్టీ ఆసెట్ ఫండ్ ప్రారంభం




పిజిఐఎం ఇండియా ఆసెట్ మేనేజ్‌మెంట్ కొత్త మల్టీ ఆసెట్ అలొకేషన్ ఫండ్‌ను ప్రారంభించింది. ఇది నిరంతరంగా పెట్టుబడులు స్వీకరించగల పథకం. దీర్ఘకాలిక మూలధన వృద్ధిని లక్ష్యంగా పెట్టి వివిధ ఆస్తులలో వ్యూహాత్మక పెట్టుబడిని అందిస్తుంది.ఫండ్‌లో పెట్టుబడిదారులు ఈక్విటీ, డెబ్ట్, గోల్డ్, సిల్వర్, రియల్ ఎస్టేట్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ వంటి విభిన్న ఆస్తులలో పెట్టుబడి చేయగలరు. మార్కెట్ పరిస్థితుల ప్రకారం పెట్టుబడులను సమతుల్యంగా కేటాయించడం జరుగుతుంది.ఫండ్ ద్వారా మార్కెట్ రిస్క్‌ను తగ్గిస్తూ, దీర్ఘకాలిక వృద్ధి సాధించడం లక్ష్యంగా పెట్టబడింది. ఇది పెట్టుబడిదారులకు భావోద్వేగ నిర్ణయాల నుండి రక్షణను ఇచ్చి, స్థిరమైన ఫలితాలను అందిస్తుంది.మల్టీ ఆసెట్ ఫండ్ వేర్వేరు ఆర్థిక పరిస్థితులలో వేర్వేరు ఆస్తుల ద్వారా రక్షణ మరియు స్థిరమైన వృద్ధిని అందిస్తుంది. గోల్డ్, సిల్వర్ వంటి విలువైన లోహాలు ఆర్థిక మాంద్య సమయంలో రక్షణ కలిగిస్తాయి.

కనీస పెట్టుబడి రూ. 5,000/- నుంచి ప్రారంభమై, రెగ్యులర్ లేదా గ్రోత్ ప్లాన్‌లలో పెట్టుబడి చేయవచ్చు. 90 రోజుల్లో బయటకు వెళ్ళిన యూనిట్లపై 0.50% ఎగ్జిట్ లోడ్ ఉంటుందని, తర్వాత ఎగ్జిట్ లోడ్ లేదు. ఫండ్ నిపుణుల ద్వారా నిర్వహింపబడుతుంది.

బహుళ పెట్టుబడిదారులు తరచుగా గత పనితీరు ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటారు. సాధారణంగా ఇటీవల బాగా ప్రదర్శించిన ఆస్తులను కొనుగోలు చేస్తారు. దీనివల్ల వారు ప్రతిఫలాలుగా రాణించని పెట్టుబడులను అమ్మి, అత్యధిక విలువ సాధించినవి కొనుగోలు చేస్తారు, ఇది తక్కువ రిటర్న్‌లకు దారితీస్తుంది. ఏదైనా ఆస్తి తరగతిలో బలమైన లాభం సాధించబడితే, ఆ సమయంలో పెద్ద మొత్తంలో పెట్టుబడులు ప్రవేశిస్తాయి, అంటే పెట్టుబడిదారులు సాధారణంగా మార్కెట్ ర్యాలీ తర్వాత చేరతారు. మరోవైపు దిగుబడి సాధించినప్పుడు, వేగంగా అమ్మకాలు జరుగుతాయి. ఈ ప్రతికూల ప్రవర్తన ధరలు ఎక్కువగా ఉన్నప్పుడు కొనుగోలు చేసి, తక్కువగా ఉన్నప్పుడు అమ్మడం దీర్ఘకాలిక పెట్టుబడి వృద్ధికి హానికరం. కాబట్టి, ఇటీవల మార్కెట్ చలనాలను ఆధారంగా మార్కెట్ టైమింగ్ చేయడానికి ప్రయత్నించటం కంటే, ఒక స్థిరమైన, దీర్ఘకాలిక వ్యూహాన్ని పాటించడం ద్వారా భావోద్వేగం ఆధారిత నిర్ణయాలను తగ్గించి, పెట్టుబ డి ఫలితాలను మెరుగుపరచవచ్చు.

## కోస్మో ఫస్ట్ ద్వితీయ త్రైమాసిక ఆర్థిక ఫలితాల విశ్లేషణ



కోస్మో ఫస్ట్ లిమిటెడ్ 2025 సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికంలో రూ.919 కోట్ల ఆదాయం నమోదు చేసింది, ఇది గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 25% వృద్ధిని చూపింది. ఎబిడిటా రూ.128 కోట్లు కాగా, మార్జిన్ 14% వద్ద స్థిరంగా ఉంది. లాభాలు కొత్త ఉత్పత్తి లైన్ల డిప్రెసియేషన్, వడ్డీ ఖర్చుల వల్ల కొంత ప్రభావితమయ్యాయి. రాబోయే త్రైమాసికాల్లో ఈ లైన్లు పూర్తిస్థాయిలో వినియోగంలోకి రానున్నాయి. స్పెషాలిటీ కెమికల్స్ విభాగం మూడు కొత్త ఉత్పత్తులు అభివృద్ధి చేసి, తదుపరి రెండు త్రైమాసికాల్లో మార్కెట్లోకి తీసుకురానుంది. కోస్మో ప్లాస్టెక్ (రిజిడ్ ప్యాకేజింగ్) లాభదాయకతపై దృష్టి పెట్టగా, కోస్మో కన్స్యూమర్ మరియు జిగ్లీ పెట్‌కేర్ వ్యాపారాలు వేగంగా విస్తరిస్తున్నాయి. కంపెనీ ఫిల్మ్ వ్యాపారంలో కొత్త పరిశోధన మరియు అభివృద్ధి యంత్రాలు, కెమికల్ విభాగంలో నూతన ఉత్పత్తులు, రిజిడ్ ప్యాకేజింగ్‌లో అంతర్జాతీయ ప్రమాణాలు, పెట్‌కేర్‌లో దేశవ్యాప్తంగా కొత్త స్టోర్ల ప్రారంభం, ఆసుపత్రి కొనుగోలు వంటి వ్యూహాత్మక చర్యలు చేపట్టింది. కోస్మో ఫౌండేషన్ సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా యువతకు డిజిటల్ నైపుణ్యాలు, పర్యావరణ అవగాహన కల్పించింది. ఎఫ్.వై26లో కంపెనీ ప్రధాన దృష్టి కొత్త పెట్టుబడులను సమర్థంగా వినియోగించి, అభివృద్ధి చెందుతున్న వ్యాపారాలను వేగంగా విస్తరించడంపైనే ఉండనుంది.

## గ్రానుల్స్ హైదరాబాదు సైట్‌కి యు.ఎస్. ఎఫ్‌డిఏ ఆమోదం పొందింది

గ్రానుల్స్ ఇండియా లిమిటెడ్ యొక్క పూర్తిగా స్వంత హైదరాబాదు సబ్‌సిడియరీ, గ్రానుల్స్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ (జిఎల్ఎస్), యు.ఎస్. ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డిఏ) నుండి తన ఫినిష్డ్ డోసేజ్ ఉత్పత్తికి ఆమోదం పొందింది. జూలై 28 నుండి ఆగస్టు 1, 2025 మధ్య జరిగిన ప్రీ-అప్రూవల్ ఇన్స్పెక్షన్ (పిఎఐ) సమయంలో ఒక గమనిక మాత్రమే లభించగా, జిఎల్ఎస్ సమయానికి సమాధానం అందించింది. ఈ ఆమోదంతో జిఎల్ఎస్ సైట్ యు.ఎస్. ఎఫ్‌డిఏ ద్వారా అధికారికంగా అంగీకరించబడింది, ఇది గ్రానుల్స్ ఇండియా కోసం పెద్ద మైలురాయి. కంపెనీ సమీప భవిష్యత్తులో ఆ ఉత్పత్తిని యు.ఎస్. మార్కెట్‌లో విడుదల చేయనుంది. గగిల్లపూర్ సైట్‌లో ఇప్పటికే ఆ ఉత్పత్తి ఆమోదం పొందినందున, హైదరాబాదు సైట్ ఆమోదం మార్కెట్ వాటాను పెంచడానికి, బహు-సైట్ ఉత్పత్తి ద్వారా వ్యాపార స్థిరత్వాన్ని కొనసాగించడానికి సహాయపడుతుంది. డాక్టర్ కృష్ణ ప్రసాద్ చిగురుపాటి, చైర్మన్ %ఇ% ఎండీ మాట్లాడుతూ, "మనం త్వరలో ఆ ఉత్పత్తిని యు.ఎస్. మార్కెట్‌లో విడుదల చేయబోతున్నాం. జిఎల్ఎస్ సైట్‌లో ఇతర ఉత్పత్తులు కూడా ఫైల్ చేయబడ్డాయి, అవి అవసరమైతే ఆడిట్ల తర్వాత ఆమోదం పొందుతాయని ఆశిస్తున్నాం. ఇది మన రెండవ హైదరాబాదు ఫినిష్డ్ డోసేజ్ సైట్ నుండి వచ్చిన మొదటి ఎఫ్‌డిఏ ఆమోదం."

## జైడస్ చైనా అనుమతి వెన్లాఫాక్సిన్‌కు పొందింది

జైడస్ లైఫ్సైన్సెస్ లిమిటెడ్ చైనా నేషనల్ మెడికల్ ప్రొడక్ట్స్ అడ్మినిస్ట్రేషన్ (ఎన్ఎంపిఏ) నుండి 75 మి.గ్రా మరియు 150 మి.గ్రా వెన్లాఫాక్సిన్ విస్తృత-రిలీజ్ కాప్సూల్‌లకు అనుమతి పొందింది. ఈ మందు ప్రధాన డిప్రెసివ్ డిసార్డర్, సాధారణ ఆందోళన రుగ్మత, సోషల్ ఆందోళన రుగ్మత, మరియు పానిక్ రుగ్మతలను చికిత్స చేయడానికి ఉపయోగపడుతుంది. మెదడులో సిరోటోనిన్ మరియు నోరఎపినెఫ్రైన్ సమతుల్యతను పునరుద్ధరించి మనోభావాలను మెరుగుపరచడం మరియు ఆందోళన తగ్గించడం ద్వారా పనిచేస్తుంది. ఈ కాప్సూల్‌లు జైడస్ యొక్క మోరయ్యా, అహ్మదాబాద్ ఉత్పత్తి కేంద్రంలో తయారు చేయబడతాయి. చైనాలో జైడస్ గ్రూప్ పొందిన ఇది మొదటి ఎన్ఎంపిఏ అనుమతిగా నిలిచింది.

## మేక్‌మైట్రిప్-స్విగ్గీ సంయుక్తం కార్పొరేట్ ప్రయాణసౌకర్యం

మేక్‌మైట్రిప్ యొక్క కార్పొరేట్ బుకింగ్ ప్లాట్‌ఫారమ్ మైబిజ్ మరియు ఇండియాలో ప్రముఖ ఆన్-డిమాండ్ సౌకర్య వేదిక స్విగ్గీ సంయుక్తంగా కార్పొరేట్ ప్రయాణికుల భోజన ఖర్చులను సులభతరం చేయడానికి భాగస్వామ్యం చేసుకున్నాయి. 'స్విగ్గీ ఫర్ వర్క్' లో 'కంపెనీకి బిల్లు' ఫీచర్ ద్వారా, ఉద్యోగులు భోజన ఆర్డర్‌లను స్విగ్గీ యాప్ ద్వారా ప్రత్యక్షంగా మైబిజ్ కార్పొరేట్ వాలెట్ ద్వారా చెల్లించవచ్చు, ఏకైక, సులభమైన వర్క్‌ఫ్లోలో ఖర్చులు కంపెనీ సిస్టమ్‌లో స్వయంచాలకంగా లాగ్ అవుతాయి. ఈ భాగస్వామ్యం ద్వారా 720ం నగరాల్లో 2.6 లక్షల రెస్టారెంట్ల నుండి డెలివరీ, 50ం నగరాల్లో 40,000ం డైన్‌అవుట్ రెస్టారెంట్లలో భోజనం ఎంపికలు అందుబాటులో ఉంటాయి.

MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.
CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి up to 31-12-2024 & All other 6 months tenure gold loans up to 31-03-2025 and EMI gold loans due up to 30.09.2025. Also those gold loans where interest is due and not paid up to 30.09.2025 are also included in this auction. వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 06-12-2025 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

ASIFABAD DISTRICT-ASIFABAD: [illegible] JAGTIAL: [illegible] BELLAMPALLY: [illegible] CHINOOR-ADILABAD: [illegible] LUXETTIPET-ADILABAD: [illegible] MANCHERIAL-HIGHWAY ROAD: [illegible] MANCHERIAL-MAIN ROAD: [illegible] SIDDIPET DISTRICT-CHERIYAL-WARANGAL: [illegible] HUSNABAD: [illegible] SIDDIPET: [illegible]

[illegible]

ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్



"ప్రతీ కథలో ఒక నిజం దాగి ఉంటుంది."
గాబ్రియల్ గార్సియా మార్క్వెజ్



"కవిత్వం సత్యాన్ని మృదువుగా చెబుతుంది."
సిల్వియా ప్లాత్



"కళాత్మకతే మానవతను ఎత్తు తీయగల శక్తి."
రబీంద్రనాథ్ ఠాగూర్



# ఏ ఒక్కడిని వదిలిపెట్టను



- ఉగ్రమూకలకు ప్రధాని మోడీ హెచ్చరిక
- ఢిల్లీ పేలుడుపై స్పందించిన ప్రధాని
- 12కు చేరుకున్న మృతుల సంఖ్య
- హుతాహుటిన అధికారులతో హోంశాఖ సమావేశం
- కేసు ఎన్ఐఏకి అప్పగించాలని నిర్ణయం
- ఘటనని తీవ్రంగా పరిగణిస్తున్నామన్న రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్

న్యూఢిల్లీ : దేశ రాజధాని దిల్లీలో జరిగిన పేలుడు ఘటనను ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. నిందితులను ఎట్టిపరిస్థితుల్లో కూడా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. భూటాన్ పర్యటనకు వెళ్లి ప్రధాని మోదీ, ఆ దేశ రాజధాని థింపులో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన భయంకర కారు పేలుడు ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం భూటాన్ పర్యటనలో ఉన్న ఆయన, అక్కడ జరిగిన ఒక అధికారిక సమావేశంలో మాట్లాడుతూ ఈ ఘటనపై తన బాధను వ్యక్తం చేశారు. "ఎర్రకోట వద్ద చోటుచేసుకున్న పేలుడు నన్ను తీవ్రంగా కలచివేసింది. అమాయకుల ప్రాణాలు కోల్పోవడం బాధాకరం," అని ప్రధాని తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. 'ఈ రోజు నేను చాలా బరువెక్కిన హృదయంతో ఇక్కడికి వచ్చా. సోమవారం సాయంత్రం దిల్లీలో జరిగిన భయానక ఘటన ప్రతి భారతీయుడిని విషాదంలో ముంచేసింది. బాధిత కుటుంబాల దుఃఖాన్ని నేను పూర్తిగా అర్థం చేసుకుంటున్నాను. దేశం మొత్తం ఈ కష్ట సమయంలో వారి పక్కనే ఉంది. సోమవారం రాత్రంతా దర్యాప్తు సంస్థలతో సంప్రదింపులో ఉన్నా. పలు దర్యాప్తు సంస్థలు దర్యాప్తు ముమ్మరం చేశాయి. దాడికి గల కారణాలను దర్యాప్తు సంస్థల అధికారులు త్వరలో వెల్లడిస్తారు. కుట్రదారులను వదిలిపెట్టం. అమాయకుల ప్రాణాలు తీసిన వారందరికీ తగిన శిక్ష తప్పదు' అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. మోదీ స్పష్టం చేస్తూ, ఈ ఘటన వెనుక ఉన్న ఉగ్రవాద శక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టమని అన్నారు. "దేశ భద్రతను కించపరచే కుట్రదారులను చట్టం ముందు నిలబెడతాం. నిందితులు ఎక్కడ దాక్కున్నా వారిని వెంబడించి పట్టుకుంటాం. దర్యాప్తు సంస్థలు ఇప్పటికే ముమ్మరంగా పనిచేస్తున్నాయి. ఈ ఉగ్రకుట్ర వెనుక ఉన్న ప్రతి సంబంధాన్ని బట్టబయలు చేస్తాం" అని ఆయన హెచ్చరించారు. దేశ భద్రత, ప్రజల ప్రాణరక్షణ విషయంలో రాజీకి తావు ఉండదని ఆయన పేర్కొన్నారు. అంతేకాక, మోదీ దేశ భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. పేలుడు దర్యాప్తు పురోగతిపై ఆయన ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నారని ప్రధాని కార్యాలయం వెల్లడించింది. ఈ ఘటన దేశాన్ని కుదిపేసిందని, ఇది కేవలం ఢిల్లీపై దాడి కాదని, మొత్తం భారతదేశంపై ఉగ్రవాదుల సవాలు అని మోదీ అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దేశ ఐక్యతకు, శాంతికి భంగం కలిగించే శక్తులను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రధాని వ్యాఖ్యలతో భద్రతా సంస్థలు మరింత చురుకుగా పనిచేస్తూ ఉగ్రవాద నెట్వర్క్పై దృష్టి సారించాయి.

**సమగ్ర విచారణ జరుగుతోంది :** రాజ్నాథ్ సింగ్ రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ కూడా ఈ పేలుడు ఘటనపై స్పందించారు., దేశంలోని ప్రముఖ విచారణ సంస్థలు త్వరితంగా, సమగ్రంగా దర్యాప్తు జరుపుతున్నాయని తెలిపారు. 'దిల్లీలో జరిగిన దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నా హృదయపూర్వక సానుభూతి తెలియజేస్తున్నా. ఈ తీవ్రమైన విషాద సమయంలో దేవుడు వారికి ధైర్యం ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను. దేశంలోని ప్రముఖ విచారణ సంస్థలు ఈ ఘటనపై త్వరితంగా, సమగ్రంగా విచారణ చేపట్టాయి. దాని ఫలితాలను త్వరలో వెల్లడిస్తాం. ఈ ఘోర ఘటనకు బాధ్యులైన వారిని శిక్షించడంలో ఎలాంటి సడలింపు ఉండదు. దేశ ప్రజలకు నేను భరోసా ఇస్తున్నా' అని రాజ్నాథ్ సింగ్ చెప్పారు.

**పెరిగిన మృతులు :** పేలుడు ఘటనలో మృతుల సంఖ్య 12కు పెరిగింది. గాయపడినవారిలో ముగ్గురు చికిత్స పొందుతూ ఇవాళ చనిపోయారు. ఈ మేరకు దిల్లీ పోలీసులు ఓ ప్రకటన విడుదల చేశారు. సోమవారం జరిగిన కారు పేలుడు ఘటనలో 9మంది మృతిచెందగా 20మంది గాయపడ్డారు. మరోవైపు ఈ పేలుడు నేపథ్యంలో ఎర్రకోట మెట్రో స్టేషన్ను మూసివేశారు. మిగితా మెట్రోస్టేషన్లు యథావిధిగా పనిచేస్తున్నట్లు దిల్లీ మెట్రో రైలు కార్పోరేషన్ తెలిపింది. ఈ కేసును ఛేదించేందుకు పోలీసు బృందాలు విస్తృతంగా గాలింపు చర్యలు చేపడుతున్నాయి. పహర్గంజ్, దరియాగంజ్ తదితర ప్రాంతాల్లో దిల్లీ పోలీసులు సోదాలు నిర్వహించారు. ఎర్రకోట కారు పేలుడు ఘటనకు సంబంధించి కొత్వాలీ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఉత్తర దిల్లీ డీసీపీ తెలిపారు. ఉపా, పేలుడు చట్టం, బీఎస్ఎన్లోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఎన్సీజీ, దిల్లీ పోలీసులు, ఫోరెన్సిక్ నిపుణల బృందాలు ఘటనాస్థలాన్ని పరిశీలించినట్లు ఉత్తర దిల్లీ డీసీపీ చెప్పారు. పేలుడు జరిగిన కారులో కొన్ని శరీరభాగాలను గుర్తించినట్లు తెలిపారు. ఫోరెన్సిక్ బృందాలు వాటిని సేకరించినట్లు వెల్లడించారు.

**ఆరుగురు జూనియర్ డాక్టర్లు అరెస్ట్ :** ఢిల్లీ ఎర్రకోట కారు పేలుడు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి అధికారులు అల్ ఫలా యూనివర్సిటీకి చెందిన ఆరుగురు జూనియర్ డాక్టర్లను అరెస్ట్ చేశారు. ఎర్రకోట కారు పేలుడుకు పాల్పడిన డాక్టర్ ఉమర్, ఇదే యూనివర్సిటీలో ప్రొఫెసర్గా పనిచేస్తుండటం ఈ కేసులో కీలకంగా మారింది. 2019 నుంచి ఎంబీబీఎస్ కోర్సులను అందిస్తున్న ఈ అల్ ఫలా యూనివర్సిటీలో చదువుతున్న వారిలో సుమారు 40 శాతం మంది కాశ్మీరీలే కావడం గమనార్హం. ఈ అరెస్టులతో పేలుడు కేసుకు సంబంధించి మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు



**ఎన్ఐఏకు పేలుళ్ల ఘటనదర్యాప్తు అప్పగింత :** ఈ ఘటనపై ప్రధాని మోదీ సహా పలువురు నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తాజాగా ఈ ఘటనపై కేంద్ర హోం శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఎర్రకోట వద్ద పేలుడు కేసును జాతీయ దర్యాప్తు బృందం కు అప్పగిస్తూ కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలో పేలుడు ఘటనపై దర్యాప్తు చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని ఎన్ ఐఏకు కేంద్ర హోం శాఖ ఆదేశించింది. ఢిల్లీ ఎర్రకోట సమీపంలో పేలిన కారు బాంబుకు సంబంధించి కీలక విషయాలు బయటపడ్డాయి. పేలుడుకు గురైన టీ20 కారు హర్యానాలోని గురుగ్రామ్ నార్త్ రైల్వే స్టేషన్లో రిజిస్టర్ అయింది. ఆశ్చర్యకరంగా, ఈ కారు కేవలం ఒక సంవత్సరంలోనే ఏడుసార్లు చేతులు మారింది. పోలీసులు ఈ ఘటనను ప్రణాళికాబద్ధమైన ఉగ్రవాద కుట్రగా పేర్కొన్నారు. ఎన్ఐఏ, ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్, ఫోరెన్సిక్ బృందాలు మొత్తం ప్రాంతాన్ని క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నాయి. సోమవారం (నవంబర్ 10) సాయంత్రం సుమారు 6.52 గంటల ప్రాంతంలో ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట (లాల్ ఖిలా) సమీపంలో జరిగిన భారీ పేలుడు దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఎర్రకోట మెట్రో స్టేషన్ గేట్ నంబర్ 1 వద్ద పార్క్ చేసిన ఒక కారులో అత్యంత శక్తివంతమైన పేలుడు సంభవించింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, మెట్రో స్టేషన్ సమీపంలోని సిగ్నల్ వద్ద వాహనాలు నెమ్మదిగా కదులుతున్న సమయంలో ఒక 26 7674 నెంబర్ ప్లేట్ గల హ్యూందాయ్ కారులో భారీ పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి ఆరు కార్లు, నాలుగు ఆటో రిక్షాలు, నాలుగు బైక్లు పూర్తిగా దగ్ధమయ్యాయి.

## ఢిల్లీ పేలుడు ఘటనపై రాష్ట్రపతి ఆరా

- ఢిల్లీ పేలుడు కేసును దర్యాప్తు చేయనున్న ఎన్ఐఏ అధికారులు
- పేలుడు జరిగిన స్థలం లో ఆధారాలు సేకరిస్తున్న ఎన్ఐఏ, ఫోరెన్సిక్ బృందాలు



ఢిల్లీ : దిల్లీ కారు పేలుడు కేసు దర్యాప్తు విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసు విచారణ బాధ్యతను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ అప్పగించింది. దీంతో దర్యాప్తు మరింత వేగం పంజుకోనుంది. కేంద్రం ఆదేశాలతో రంగంలోకి దిగిన ఎన్ఐఏ, ఎఫ్ఎస్ఎల్, ఫోరెన్సిక్ నిపుణులు ఘటనా స్థలంలో ఆధారాలు సేకరిస్తున్నారు. కాగా మరోవైపు 'రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం అంగోలా నుంచి అమిత్ షాతో ఫోన్లో మాట్లాడారు. ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు గురించి ఆరా తీశారు' అని సంబంధిత వర్గాలు తెలిపాయి. మరోవైపు కేంద్ర హోంమంత్రి అమిత్ షా మంగళవారం మధ్యాహ్నం మరో భద్రతా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అత్యున్నత దర్యాప్తు సంస్థలు ఈ పేలుడు ఘటనను పరిశీలిస్తున్నాయని ఆయన చెప్పారు. పెరిగిన మృతుల సంఖ్య సోమవారం దిల్లీలో ఎర్రకోట సమీపంలో కారు పేలుడు జరిగిన విషయం తెలిసిందే.

## బిహార్లో మళ్లీ అధికారం ఎన్డీఏకే

- పలు ఎగ్జిట్ పోల్స్ సర్వేలు అటే మొగ్గు
- 243 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నిక
- మెజార్టీ సీట్లు గెలుచుకోనున్న కూటమి
- మహిళలకు రూ.10 వేల నగదు పంపిణీ ప్రభావం ఎక్కువే
- మహాఘట్ బంధన్కు 37.9 శాతం ఓట్లకే పరిమితం



పట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎగ్జిట్ పోల్స్ సర్వేలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. వీటిలో ఎన్డీఏ కూటమినే అధికారం చేపట్టబోతున్నట్లు మెజార్టీ సర్వేలు వెల్లడించాయి. పీపుల్స్ సర్వే, టైమ్స్ నౌ, ఆపరేషన్ చాణక్యలు ఎన్డీఏకే పట్టం కట్టాయి. 243 అసెంబ్లీ స్థానాలకు గాను జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమినే విజయం వరించనున్నట్లు పలు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. మంగళవారం జరిగిన బిహార్ మలి విడత పోలింగ్ అనంతరం ఎగ్జిట్ పోల్స్ను విడుదల చేశాయి పలు సంస్థలు. బిహార్ లో బీజేపీ, జేడీయూ(యూ) నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి భారీ మెజారిటీతో అధికారం చేపట్టే అవకాశాలు ఉన్నట్టు పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్ సర్వేలో వెల్లడయింది. ఎన్డీయే కూటమి దాదాపు 8.3 శాతం ఓట్ల ఆధిక్యంతో మహాఘట్ బంధన్ మీద పైచేయి సాధించినట్లు పీపుల్స్ పల్స్ సర్వేలో వెల్లడయ్యింది. నితీష్ కుమార్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మహిళా రోజ్గార్ యోజన పథకం కింద కోటి 25 లక్షల మంది మహిళలకు రూ.10 వేల నగదు పంపిణీ చేయడం ఎన్డీఏ భారీ మెజారిటీ సాధించడానికి దోహదపడింది. ఎన్డీయే కూటమికి 46.2 శాతం ఓట్లు, మహాఘట్ బంధన్ కు 37.9 శాతం, నూతనంగా స్థాపించిన జన్ సురాజ్ పార్టీకి 9.7 శాతం, ఇతరులకు 6.2 శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉంది ఈ సర్వే ఫలితాల్లో మూడు శాతం 'ప్లస్ ఆర్ మైనస్' ఉండే అవకాశాలు ఉంటాయి 243 స్థానాలు ఉన్న బిహార్ శాసనసభలో అధికారం చేపట్టడానికి మ్యాజిక్ ఫిగర్ 122 కాగా, ఎన్డీయే కూటమికి 133-159 స్థానాలు, మహాఘట్ బంధన్ కూటమికి 75-101 స్థానాలు, ఇతరులకు 2 నుంచి 8 స్థానాలు, నూతనంగా ప్రారంభించిన జన్ సురాజ్ పార్టీకి 0-5 స్థానాలు వచ్చే అవకాశం ఉంది .

**టైమ్స్ నౌ :** ఎన్డీయే 135-150 సీట్లు, మహాఘట్ బంధన్ 83-105 సీట్లు, జన్ సురాజ్ పార్టీ (ప్రశాంత్ కిషోర్ పార్టీ)-1 సిటు ,ఇతరులు 3-6 సీట్లు

**దైనిక్ భాస్కర్ :** ఎన్డీయే 145-160 సీట్లు, మహాఘట్ బంధన్ 79-91 సీట్లు, జన్ సురాజ్ పార్టీ (ప్రశాంత్ కిషోర్ పార్టీ)-0 సిటు, ఇతరులు 5-10 సీట్లు

**ఎస్ఏఎస్ గ్రూప్ :** ఎన్డీయే 126-130 సీట్లు, మహాఘట్ బంధన్ 106-110 సీట్లు, జన్ సురాజ్ పార్టీ (ప్రశాంత్ కిషోర్ పార్టీ)-7-10 సిట్లు, ఇతరులు 4-6 సీట్లు

**మాట్రిజ్ సర్వే :** , ఎన్డీఏ 147 -167 , ఎంజీబీ 70- 90, సిఎన్ఎన్ న్యూస్ 18, ఫస్ట్ పేజ్ (121)

**ఎన్డీఏ 60 -70 :** ఇండియా కూటమి : 45-55

**ఆత్మసాక్షి:** ఎన్డీఏ 126-130, మహాఘట్బంధన్ 106-110,జేఎస్పీ 7-10,
ఆపరేషన్ చాణక్య: ఎన్డీఏ 140-147, మహాఘట్బంధన్ 86-92,జేఎస్పీ 2-4

# బిహార్లో ముగిసిన రెండో విడత పోలింగ్

- ఉదయం 7గంటలకు ప్రారంభమై సాయంత్రం 6 గంటల వరకూ సాగిన పోలింగ్
- 122 నియోజకవర్గాల్లో 12 మంది మంత్రులు సహా 1302 మంది అభ్యర్థులు పోటీ
- 4 లక్షలకు పైగా భద్రతా బలగాలను మ్మొహరింపు - సరిహద్దులు మూసివేత
- 67.14 శాతంగా నమోదైన పోలింగ్
- గత కన్నా ఎక్కువ కావటంతో అధికారం తమదేనంటూ పార్టీల ఆశలు

పట్నా : చెదురుమదురు ఘటనలు మినహా బిహార్లో రెండో విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకూ సాగింది. సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ అధికారికంగా ముగిసినా, లైన్లో ఉన్నవారికి అధికారులు ఓటువేసే అవకాశాన్ని కల్పించారు. రెండో విడతలో 20 జిల్లాల పరిధిలోని 122 నియోజకవర్గాల్లో 12 మంది మంత్రులు సహా 1302 మంది అభ్యర్థులు తమ అదృష్టం పరీక్షించుకున్నారు. దిల్లీ పేలుడు ఘటన నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠ భద్రత ఏర్పాటు చేశారు. 4 లక్షలకు పైగా భద్రతా బలగాలను మోహరించారు. భద్రతా కారణాల దృష్ట్యా బిహార్ వెంట ఉన్న అంతర్జాతీయ సరిహద్దుల మూసివేత వంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రులు : బిహార్లో 243స్థానాలు ఉండగా ఈనెల 6వ తేదీన 121స్థానాలకు తొలివిడతలో పోలింగ్ జరిగింది. బిహార్ ఎన్నికల చరిత్రలోనే అత్యధికంగా 65.08శాతం ఓటింగ్ నమోదైంది. మంగళవారం ఇవాళ జరిగిన పోలింగ్లో వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులు ఓటువేశారు. పశ్చిమ చంపారన్ నర్కటియాగంజ్ లో కేంద్రమంత్రి సతీశ్ చంద్ర దూబే ఓటు వేశారు. బిహార్ మంత్రి నితీశ్ మిశ్రా, బిహార్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ కుమార్ జైస్వాల్, జన్ సూరజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అరారియా జిల్లాలోని ఓ పోలింగ్ బూత్ దగ్గర బీజేపీ, కాంగ్రెస్ శ్రేణుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఓటర్లపై దాడి చేసేందుకు బీజేపీ యత్నించిందని కాంగ్రెస్ ఆరోపించింది.

**ఆర్జేడీ నిబంధనలను ఉల్లంఘించింది:** బీజేపీబిహార్ ఎన్నికల రెండో దశ జరుగుతున్న సమయంలో ఆర్జేడీ సోషల్ మీడియా పోస్టుల ద్వారా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిందని బీజేపీ ఈసీకి ఫిర్యాదు చేసింది. అలాంటి చర్యలు ప్రజాస్వామ్య మూలాలను దెబ్బతీస్తాయని ప్రధాన ఎన్నికల అధికారికి ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదులో బీజేపీ పేర్కొంది. బీజేపీ, ఎల్జేపీ కార్యకర్తలు కలిసి జేడీయూకు ఓటువేసేందుకు వెళుతున్నవారిని అడ్డుకున్నారని ఆర్జేడీ తన ఫేస్బుక్ పేజీలో పోస్ట్ చేసింది. ఆ పోస్టును తప్పుబట్టిన బీజేపీ ఎన్డీఏలో విభజన సృష్టించి ఓటర్లను ప్రలోభపెట్టాలని ఆర్జేడీ యత్నిస్తోందని మండిపడింది. ఇదిలా ఉండగా మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు జరిగిన రెండో దశ అసెంబ్లీ ఎన్నికల్లో 67.14శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు. అత్యధికంగా కిషన్గంజ్ జిల్లాలో 76.26 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. అదేవిధంగా



కతిహార్లో 75.23 శాతం, పూర్నియాలో 73.79 శాతం, సుపాల్లో 70.69 శాతం, పూర్వి చంపారన్లో 69.02 శాతం, బంకాలో 68.91 శాతం, నవాడాలో సాయంత్రం 5 గంటల వరకు 57.11 శాతం పోలింగ్ నమోదైనట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి నీతీష్ కుమార్ కేబినెట్లోని 12 మంది మంత్రుల భవితవ్యాన్ని రెండో దశ నిర్ణయించనుంది. రాష్ట్ర చరిత్రలో అత్యధిక పోలింగ్ 65.08శాతం నమోదైంది.

## మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా

- ఢిల్లీ పేలుడులో మృతుల కుటుంబాలకు ఎక్స్గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం
- శాశ్వత అంగవైకల్యం కలిగినవారికి రూ.5లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటన
- క్షతగాత్రులకు రూ.2లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించిన ఢిల్లీ ప్రభుత్వం
- బాధితులకు అండగా ఉంటామన్న ఢిల్లీ సర్కార్.



ఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం సాయంత్రం అత్యంత రద్దీగా ఉండే ప్రాంతంలో జరిగిన తీవ్ర స్థాయి పేలుడు ఢిల్లీవాసులను భయాందోళనలకు గురిచేసింది. ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో ట్రాఫిక్ సిగ్నల్ వద్ద కారులో సంభవించిన ఈ పేలుడులో 12 మంది మరణించగా, 20 మందికి పైగా గాయపడ్డారు. సోమవారం సాయంత్రం సుమారు 6:52 గంటల సమయంలో, సాధారణంగా కార్యాలయాలు ముగిసి ప్రజలు ఇళ్లకు చేరే సమయంలో ఈ దారుణం జరిగింది. ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో, రద్దీగా ఉన్న ట్రాఫిక్ సిగ్నల్ వద్ద మెల్లగా కదులుతున్న ఒక కారులో ఉన్నట్టుండి పెను శబ్దం చేస్తూ పేలుడు సంభవించింది. పేలుడు తీవ్రత చాలా ఎక్కువగా ఉండటం వలన సమీపంలో ఉన్న అనేక వాహనాలు అగ్నికి ఆహుతయ్యాయి. మృతులలో, గాయపడిన వారిలో కొందరు సమీపంలోని పాదచారులు, ఇతర వాహనాలలో ప్రయాణించేవారు ఉన్నారు. గాయపడిన 20 మందిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు.. వారిని వెంటనే సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటన జరిగిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక దళాలు సంఘటన స్థలానికి చేరుకున్నాయి. పేలుడు జరిగిన ప్రాంతంలో భద్రతా బలగాలు భారీగా మోహరించాయి. ఇది ఉగ్రవాద చర్యనా కాదా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ ప్రాంతం ఎర్రకోట (లాల్ ఖిలా) కు సమీపంలో ఉండటం, అత్యంత కీలకమైన వాణిజ్య కేంద్రమైన చాందినీ చౌక్ దారిలో ఉండటం వల్ల ఢిల్లీ భద్రతా వ్యవస్థపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.

# ఢిల్లీ పేలుడుపై ప్రపంచ దేశాల విచారం



న్యూఢిల్లీ : దిల్లీ పేలుడు ఘటన యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. దీంతో ఈ దుర్ఘటనపై అమెరికా, బ్రిటన్, కెనడా, శ్రీలంక తదితర దేశాలు విచారం వ్యక్తం చేశాయి. ఈ కష్టకాలంలో భారత్కు అండగా ఉంటామని హామీ ఇచ్చాయి. ఈ బ్లాస్ట్లో మరణించినవారి కుటుంబ సభ్యులు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశాయి.

**అమెరికా ఏమందంటే?**

దిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన కారుబాంబు పేలుడు పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నట్లు అమెరికా సోమవారం వెల్లడించింది. భారత్కు అవసరమైన సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది. ఈ దాడిలో తమ ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబాలకు సంతాపం తెలిపింది. "దిల్లీలో జరిగిన భయంకరమైన పేలుడులో ప్రభావితమైన వారితో మా హృదయాలు ఉన్నాయి. పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నాం. పేలుడు ఘటనలో తమ ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబాలకు మా హృదయపూర్వక సంతాపం. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాం. పేలుడుకు కారణం ప్రస్తుతం తెలియనప్పటికీ, భారత ప్రభుత్వం అనేక రాష్ట్రాలను హై అలర్ట్ ప్రకటించింది" అని అమెరికా విదేశాంగ శాఖ పోస్ట్ చేసింది.

### కష్టకాలంలో భారత్తో ఉంటామని వెల్లడి

**'అమెరికా పౌరులు ఆ ప్రాంతాలకు వెళ్లొద్దు' :** మరోవైపు, తమ దేశ పౌరులు దిల్లీలోని ఎర్రకోట, చాందినీ చౌక్ చుట్టుపక్కల ప్రాంతాలకు దూరంగా ఉండాలని, జనసమూహంలో ఉండొద్దని దిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం ప్రకటన రిలీజ్ చేసింది. తాజా అప్డేట్స్ కోసం స్థానిక మీడియాను ఫాలో అవ్వాలని సూచించింది. అలాగే, దిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన బాంబు పేలుడు సంగతి తమకు తెలిసిందన్నారు యూఎస్ విదేశీ వ్యవహారాల అధికార ప్రతినిధి. భారత్కు దౌత్యపరమైన సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.

**తమ దేశ పౌరులకు అలర్ట్ జారీ చేసిన బ్రిటన్:** అలాగే దిల్లీ పేలుడు ఘటనపై బ్రిటన్ సైతం స్పందించింది. దుర్ఘటనలో మరణించినవారికి సంతాపం తెలిపింది. భారత్లోని కొన్ని ప్రాంతాలకు ప్రయాణించవద్దని యూకే టూరిస్టుకు సూచించింది. ఇండో-పాక్ బార్డర్ నుంచి 10 కి.మీల పరిధిలో ప్రయాణాలు చేయొద్దని సలహా ఇచ్చింది.

**విస్మయం వ్యక్తం చేసిన శ్రీలంక :** మరోవైపు, దిల్లీ పేలుడు ఘటనపై శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "సోమవారం సాయంత్రం దిల్లీలో జరిగిన పేలుడు వార్త విని బాధపడ్డాను. శ్రీలంక భారత ప్రజలకు సంఘీభావంగా నిలుస్తుంది. బాధిత కుటుంబలతో మా ఆలోచనలు ఉన్నాయి" అని దిసనాయకే సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

**'క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలి' :** దేశ రాజధాని దిల్లీలో జరిగిన భయంకరమైన పేలుడుపై కెనడా సంతాపం వ్యక్తం చేసింది. ఈ పేలుడులో మరణించిన వారి కుటుంబాలకు సంతాపాన్ని తెలియజేసింది. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. అత్యవసర సహాయం అవసరమైనవారు భారత్లోని కెనడియన్ పౌరులు గ్లోబల్ అఫైర్స్ కెనడా తాలుక ఎమర్జెన్సీ వాచ్ అండ్ రెస్పాన్స్ సెంటర్ను సంప్రదించాలని సూచించింది. ఈ మేరకు భారత్లోని కెనడా రాయబార కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.

**హృదయవిదారకమైన ఘటన :** ఇజ్రాయెల్ దిల్లీ పేలుడు ఘటనపై ఇజ్రాయెల్ స్పందించింది. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసింది. ఈ సంఘటనను హృదయ విదారకమైనదిగా అభివర్ణించిది. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. ఈ మేరకు భారత్లోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ ఎక్స్లో పోస్ట్ చేశారు. కాగా, భారత్కు అవసరమైన సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది. ఈ దాడిలో తమ ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబాలకు సంతాపం తెలిపింది. "దిల్లీలో జరిగిన భయంకరమైన నిత్యం రద్దీగా ఉండే దిల్లీలోని చారిత్రక ఎర్రకోటకు అతి సమీపంలో సోమవారం సాయంత్రం ఓ కారులో భారీ పేలుడు జరిగింది. ఈ పేలుడు ధాటికి అనేక వాహనాలు కాలిపోయాయి. 12 మంది మరణించారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ దుర్ఘటన కారణంగా దేశమంతటా భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. అలాగే ఎర్రకోట మెట్రోస్టేషన్ సైతం మూసివేశారు. మరోవైపు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన మంగళవారం కర్తవ్యభవన్ లో ఉన్నతస్థాయి భద్రతా సమావేశం జరిగింది. ఈ మీటింగ్ కు హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ తపన్ కుమార్, దిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన బాంబు పేలుడు సంగతి తమకు తెలిసిందన్నారు యూఎస్ విదేశీ వ్యవహారాల అధికార ప్రతినిధి. భారత్కు దౌత్యపరమైన సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా దిల్లీ పోలీస్ కమిషనర్ సతీష్ గోల్చా, జాతీయ దర్యాప్తు సంస్థ డైరెక్టర్ జనరల్ సదానంద్ వసంత్ తదితరులు హాజరయ్యారు.

## ఢిల్లీలో భారీగా పెరిగిన గాలి కాలుష్యం

**పలురకాల నిషేధం విధించిన ఢిల్లీ సర్కారు!**



న్యూఢిల్లీ : చలికాలంలో దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్ర స్థాయిని దాటి, గాలి నాణ్యత అత్యంత దారుణంగా పడిపోతుందన్న సంగతి తెలిసిందే. గత ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ ప్రభుత్వం ఢిల్లీలో వాయు కాలుష్యాన్ని అదుపు చేయలేకపోయిందని బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు ఢిల్లీలోని ప్రభుత్వం ఈ మేరకు చర్యలు చేపట్టింది. ఢిల్లీలో గాలి కాలుష్యం భారీగా పెరిగడంతో గాలి నాణ్యత మరోసారి భారీగా పడిపోయింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ ప్రభుత్వం కఠిన చర్యలకు దిగింది. ఢిల్లీలో మంగళవారం ఉదయం 400 మార్కును దాటడంతో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ 3 అమలు చేసేందుకు ఢిల్లీ ప్రభుత్వం సిద్ధమైంది. గ్రేప్ 3 ప్రకారం భూముల తవ్వకం, పైలింగ్, డ్రైనేజ్ పైపులైన్లు, విద్యుత్ కేబుల్స్ వేయడం, రెడ్ మిక్స్ కాంక్రీట్ ప్లాంట్ల పనులను నిలిపివేయాల్సి ఉంటుంది. ఢిల్లీ-ఎన్సిఆర్ ప్రాంతంలో నిర్మాణ , కూల్చివేత కార్యకలాపాలపై ప్రభుత్వం నిషేధాన్ని విధించింది. ఢిల్లీలో , గురుగ్రామ్, ఫరీదాబాద్, ఘజియాబాద్ ,గౌతమ్ బుద్ధ్ నగర్ జిల్లాల్లో బిఎస్-3 పెట్రోల్ , బిఎస్-4 డీజిల్ ఎల్ఎంవి లను ఫోర్-వీలర్ల వాహనాలు నడపడాన్ని కమిషన్ నిషేధించింది. ఢిల్లీ మొత్తం ఏక్యూఐసోమవారం 362 నుండి మంగళవారం ఉదయం 11:30 గంటలకు 429కి పెరిగిందని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ) రిపోర్టు వెల్లడించింది. ఈ సీజన్లో మొదటిసారిగా ఢిల్లీ నగర గాలి నాణ్యత 'తీవ్రమైన' స్థాయిలోకి వెళ్లింది. ఢిల్లీ-ఎన్సిఆర్ వ్యాప్తంగా 39 మనిటరింగ్ కేంద్రాలలో, 38 తీవ్ర కాలుష్య స్థాయిలను నమోదు చేశాయి. ముండ్కా (464), ఆర్కె పురం (458), మధుర రోడ్ (458), నెహ్రూ నగర్ (456), ఐటిఓ (452)లలో అత్యధిక ఏక్యూఐ రీడింగులు నమోదయ్యాయి.

**ఏక్యూఐ స్థాయిలను ఎలా అర్థం చేసుకోవాలంటే :** ఏక్యూఐస్థాయిలు 100 నుంచి 200 మధ్య ఉంటే మధ్యస్థంగా ఉన్నట్లు భావిస్తారు. ఈ మధ్యస్థ స్థాయిలు ఉబ్బసం, ఊపిరితిత్తుల వ్యాధులు ఉన్నవారికి కొంచెం ఇబ్బందిని కలిగిస్తాయి. ఏక్యూఐస్థాయిలు 201 నుంచి 300 మధ్య ఉంటే పేలవంగా ఉన్నట్లు భావించాలి. దీర్ఘకాలిక శ్వాస కోసం సమస్యలు ఉన్నవారు ఎక్కువ సేపు బయట ఉంటే శ్వాసలో ఇబ్బంది కలుగవచ్చు. ఏక్యూఐ స్థాయిలు 301 నుంచి 400 మధ్య ఉంటే పేలవంగా ఉన్నట్లు భావించాలి. దీర్ఘకాలిక బహిర్గతం వల్ల శ్వాసకోశ అనారోగ్యానికి కారణం కావచ్చు. ఏక్యూఐ స్థాయిలు 401 నుంచి 500 మధ్య ఉంటే తీవ్రమైన స్థాయిగా భావించాలి. ఆరోగ్యకరమైన వ్యక్తులను కూడా ప్రభావితం చేస్తుంది. ఇప్పటికే ఉన్న అనారోగ్యాలు ఉన్నవారిని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది.

# కార్మికుల సమస్యల పరిష్కారానికి సిద్ధం

● సకాలంలో పదోన్నతులకు చర్యలు తీసుకుంటాం ● మెడికల్ అటెండెన్స్ నిబంధనలు సరళతరం చేస్తాం
● త్వరలో గనుల వేలంలో 10 బొగ్గు బ్లాక్ల సాధనకు యత్నం ● సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గతానికి భిన్నంగా ఈసారి గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక, అధికార సంఘాలతో జరిగిన నిర్మాణాత్మక సమావేశాలు ప్రశాంతంగా , నిర్మాణాత్మక సూచనలతో, సలహాలతో హుందాగా జరిగాయని, కార్మిక సంఘాలు సూచించిన అన్ని సమస్యల పైన కూలంకషంగా చర్చించి సానుకూలంగా నిర్ణయాలు తీసుకుంటామని సీఎండీ ఎన్ బలరామ్ పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో మంగళవారం గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలు, అధికారుల సంఘం ప్రతినిధులతో 38వ సంయుక్త సంప్రదింపుల కమిటీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. కార్మిక సంఘాలు సూచించిన విధంగా మెడికల్ అటెండెన్స్ నిబంధనలను సరళతరం చేస్తామని, కార్మికులకు, అధికారులకు రావాల్సిన పదోన్నతుల్లో ఎటువంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఒకవేళ ఉద్యోగులకు, అధికారులకు ఛార్జ్‌షీట్లు జారీ అయిన పక్షంలో నిర్ణీత వ్యవధిలో వాటిపై విచారణను పూర్తి చేసేలా చూస్తామన్నారు.

ఈ సమావేశంలో పాల్గొన్న గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ శ్రీ రాజ్ కుమార్, ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ మరియు రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్, అధికారుల సంఘం అధ్యక్షులు లక్ష్మీపతి గౌడ్ లు సూచించిన అనేక సమస్యలపై, సూచనలపై సీఎండీ ఎన్.బలరామ్ సానుకూలంగా స్పందించారు. సంస్థ ప్రగతి పైన భవిష్యత్తు ప్రణాళికలను ఎంతో ఉద్వేగంగా వివరించారు. గతంలో బొగ్గు బ్లాకుల వేలం పాటలో పాల్గొనకపోవడం వల్ల కొత్త బ్లాకులను చేపట్టలేకపోయామని, త్వరలో జరగనున్న సుమారు 100కు పైగా బొగ్గు బ్లాకుల వేలం పాటలో పాల్గొని లాభసాటిగా ఉండే కనీసం 10 బొగ్గు బ్లాకులను కచ్చితంగా సాధిస్తామన్న నమ్మకం ఉందన్నారు. ఈ విధంగా సింగరేణి సంస్థను 100 మిలియన్ టన్నుల ఉత్పత్తి సంస్థగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని, ఇందుకు కార్మిక సంఘాలు పూర్తి సహకారం అందించాలన్నారు. ముఖ్యంగా పని సంస్కృతి మెరుగుపడాలని పునరుద్ఘాటించారు. అధికారులు గానీ కార్మికులు గానీ షిఫ్ట్ లోని ఎనిమిది గంటల సమయాన్ని పూర్తిగా సద్వినియోగం చేస్తేనే సంస్థకు మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. ప్రమాదాలు జరిగినప్పుడే రక్షణపై చర్చించడం కాదు.. నిరంతర రక్షణ నియమాలు పాటిస్తూ పనిచేయాలన్నారు. గత ఏడాది కాలంగా రక్షణ పెంపుదలకు తీసుకున్న చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయన్నారు. సింగరేణిని శూన్య ప్రమాద కంపెనీగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. బొగ్గు మార్కెట్లో నిలబడటానికి, వినియోగదారులను మనతో ఉంచుకోవడానికి ఇటీవలనే బొగ్గు ధరను దాదాపు వెయ్యి రూపాయల వరకు తగ్గించడం జరిగిందని, నాణ్యత పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. కార్మిక సంఘాలు ఈ అంశాలపై కూడా దృష్టి సారించి తమ వంతుగా సహకరించాలని, కార్మికుల్ని చైతన్య పరచాలని ఆయన పిలుపునిచ్చారు. కేవలం బొగ్గు ఆధారిత కంపెనీగా మాత్రమే కాకుండా బహుళ వ్యాపార విస్తరణ చర్యలను సింగరేణి చేపడుతుందని ఆయన వివరించారు. ముఖ్యంగా కీలక ఖనిజాలకు రానున్న కాలంలో మంచి డిమాండ్ ఉండబోతుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని కీలక ఖనిజ అన్వేషణ, ఉత్పత్తి కోసం ప్రముఖ జాతీయస్థాయి పరిశోధన సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నట్లు వివరించారు.

**అంతర్జాతీయంగా ఐదు దేశాలకు సింగరేణి...**

దేశంలోని 10 రాష్ట్రాల్లో సింగరేణి కార్యకలాపాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ వివరించారు.

అలాగే చిలీ, బ్రెజిల్, అర్జెంటీనా, ఆస్ట్రేలియా వంటి ఐదు దేశాల్లో కీలక ఖనిజ రంగంలో పనిచేయడానికి ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఇప్పటికే కార్బన్ డ యాక్సైడ్ నుండి మిథనాల్ తయారీ విజయవంతమైందని తెలిపారు.

అలాగే గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి రంగాల్లో కూడా అడుగుపెట్టనున్నామని , 500 మెగా వాట్ల పంప్డ స్టోరేజ్ ప్లాంటు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఒడిశాలో 2400 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ ఏర్పాటుతో థర్మల్ విద్యుత్ ద్వారా ఏటా గణనీయమైన లాభాలు వచ్చే అవకాశం ఉందని వివరించారు. సింగరేణి సంస్థ అమలు జరిపిన రూ.1.25 కోట్ల ప్రమాద బీమా పథకం నేడు దేశానికి ఆదర్శంగా నిలవడమే కాకుండా అన్ని సంస్థల్లోనూ అమలు జరపాలని ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి ఆదేశాలు వచ్చాయని వెల్లడించారు. అధికారులకు సంబంధించిన పీఆర్పీ విషయంలోనూ త్వరలో సానుకూల నిర్ణయం రానుందని తెలిపారు. కార్యక్రమానికి ముందుగా డైరెక్టర్(పర్సనల్) గౌతమ్ పొట్రు స్వాగతోపన్యాసం చేయగా.. డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, ఎం.తిరుమలరావులు వివిధ అంశాలపై మాట్లాడారు. జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, జీఎం(పర్సనల్) ఐఆర్, పీఎం కవితా నాయుడు, కార్పోరేట్ జీఎంలు పాల్గొన్నారు.

# రాజ్యాంగ సవరణ జరగాలి

● అన్ని పార్టీలు ఏకాభిప్రాయానికి రావాలి ● ఆర్.కృష్ణన్న ఢిల్లీలో తలపెట్టిన జాతీయ ఓబీసీ సెమినార్‌ను విజయవంతం చేయాలి
● జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎత్తారి బీంరాజ్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీసీలకు అన్ని రంగాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎత్తారి భీంరాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఢిల్లీలో తలపెట్టి వచ్చేనెల డిసెంబర్ 10న జరిగే ఓబీసీ సెమినార్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీసీల సమస్య పరిష్కారానికి అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయానికి రావాలని విజ్ఞప్తి చేశారు. రిజర్వేషన్ల సమస్యకు ప్రతిసారి వ్యతిరేక తీర్పులు వస్తున్నాయి. దీనికి రాజ్యాంగ బద్దత కల్పించడమే శాశ్వత పరిష్కారమన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లు విషయంలో మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చాయి. కానీ ఆ రాష్ట్రాలలో బీసీలు తిరగబడలేదు. కానీ మన రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం రాష్ట్ర బంద్ జరపడం గర్వించదగిందని అన్నారు. ఇది మన రాష్ట్రంలోని బీసీల చైతన్యానికి ప్రతీక అన్నారు . ఇప్పుడు స్థానిక సంస్థలలో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధ, చట్టబద్ధత, న్యాయబద్ధత ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-డి-6 ప్రకారం రిజర్వేషన్లు నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. అలాగే అసెంబ్లీలో బీసీ బిల్లు చట్టం చేశారు. జనాభా లెక్కలు తీసి న్యాయ బద్ధం చేశారు. గతంలో సుప్రీంకోర్టు అనేకసార్లు తీర్పులలో జనాభా లెక్కలు ఉంటే దాని ప్రకారం రిజర్వేషన్లు పెంచవచ్చుని తీర్పు చెప్పారు. అన్ని కోణాలలో పెంపుదలకు మద్దతు ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-డి6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు ఏమైనా న్యాయపరమైన సమస్యలు వస్తే సుప్రీంకోర్టుకు ఏ కోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీల, కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాతం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% సీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు అభిప్రాయం కూడా ఉన్నది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారము, న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన - చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారన్నారు. కులగణన చేపట్టాలని ప్రధానమంత్రి మోడీ అంగీకరించడం దైర్య %-% సహసాలలో కూడుకున్న అంశం. కులగణన వివరాలు వచ్చిన తర్వాత అన్ని రంగాలలో బీసీలకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వాటా ఇవ్వడానికి సిద్ధపడే ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. బీసీలకు ఏమైనా జరగాలంటే మోడీ ద్వారానే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్. రవి,బి. వెంకటయ్య,పి. స్వామి, ఎన్. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ హాస్టల్ నిర్వహణకు ఇంటిగ్రేటెడ్ సాఫ్ట్‌వేర్

● బీసీ, మైనారిటీ, వికలాంగుల శాఖ కార్యదర్శుల భేటీలో చర్చ
● సీఎం ఆదేశానికి అనుగుణంగా ముందుకు వెళ్లాలని నిర్ణయం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అన్ని సంక్షేమ శాఖలలో హాస్టల్ నిర్వహణ కోసం ఇంటిగ్రేటెడ్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్‌ను రూపొందించడం కోసం మంగళవారం నాడు సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ సబ్యసాచి ఘోష్ అధ్యక్షతన ఒక సమావేశం జరిగింది. బీసీ సంక్షేమం, మైనారిటీల సంక్షేమం వికలాంగుల సంక్షేమ శాఖ కార్యదర్శులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల సందర్భంగా వివిధ విభాగాల హాస్టల్ నిర్వహణలో ఉమ్మడిగా ఉండే కీలక రంగాలను గుర్తించారు. సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేయడానికి ముందుకు వెళ్లే మార్గాన్ని పలువురు వివరించారు. విద్యార్థుల సంక్షేమం, నివాసితుల సంక్షేమం, హాస్టల్ సౌకర్యాలు, ఆహార సరఫరా, వైద్య అత్యవసర పరిస్థితులు, తనిఖీలు నివేదికలు వంటి ముఖ్యమైన విధులకు సాఫ్ట్‌వేర్ ప్రాధాన్యత ఇవ్వాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. సిస్టమ్ ద్వారా సంగ్రహించాల్సిన పారామితులపై సాఫ్ట్‌వేర్ డెవలపర్‌లకు స్పష్టమైన మార్గదర్శకాలు అందించిన అధికారులు హాస్టళ్లు రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణపై చర్చించారు. అలాగే ముఖ్యమంత్రి ఆదేశానికి ప్రతిస్పందనగా చర్యలు తీసుకోవాలన్నారు. వాటి పర్యవేక్షణను మెరుగుపరచడమే కాకుండా మెరుగైన మరింత ప్రభావవంతమైన పర్యవేక్షణను నిర్ధారించడానికి కృషి చేయాలని, అలాగే వివరణాత్మక కార్యాచరణ నివేదికలను అందించే అప్లికేషన్‌ను రూపొందించాలని సూచించారు.

## వరద బాధిత కుటుంబాలకు తక్షణ సాయం

**రూ.12.99 కోట్ల నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మోంథా తుఫాను ప్రభావంతో ఇటీవల కురిసిన వర్షాలు.. వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు తక్షణ సాయం అందిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలతో దెబ్బతిన్న ఇళ్ళకు రూ.15,000 చొప్పున సాయం అందిస్తూ రెవిన్యూ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ ఉత్తర్వులు విడుదల చేశారు. జిల్లా కలెక్టర్లు పంపించిన నివేదికల ప్రకారం 15 జిల్లాల్లో 8662 ఇండ్లు దెబ్బతిన్నాయి. వీరికి తక్షణ సాయంగా రూ.12.99 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులను నేరుగా బాధిత కుటుంబాల బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారు. అక్టోబర్ 27 నుంచి 30 వరకు వరుసగా నాలుగు రోజులు రాష్ట్రంలోని 16 జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. వరంగల్, హన్మకొండ, వికారాబాద్, వనపర్తి, రంగారెడ్డి, కరీంనగర్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, ములుగు, మహబూబాబాద్, సూర్యాపేట, భద్రాద్రి కోతగూడెం, నల్గొండ జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి.

# రేపు బీసీల ధర్మ పోరాట దీక్షలు

● రిజర్వేషన్ల సాధన కోసం నడుం బిగించిన బీసీ ● స్థానిక ఎన్నికలపై తొందరపడి కేబినెట్ నిర్ణయం వద్దు
● ఢిల్లీ పాలకుల మెడలు వంచి రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ఎన్నిక నిర్వహించాలి ● డిసెంబర్ 1 నుండి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బిసీ బిల్లుపై ప్రస్తావించాలి ● కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ రాజకీయ యుద్ధం చేస్తేనే మార్గం సుగమనం
● బీసీల ధర్మ పోరాట దీక్ష పోస్టర్ ఆవిష్కరణలో జాజల శ్రీనివాస్ గౌడ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా రాష్ట్రంలో బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేయాలని బీసీ జేఏసీ ఇచ్చిన అష్టాంగ ఆందోళన కార్యక్రమాలలో భాగంగా 13వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా నియోజకవర్గ మండల కేంద్రాలలో వేలాధి మందితో బీసీల ధర్మ పోరాట దీక్షలు చేపట్టాలని బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ బీసీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 13న రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న బీసీల ధర్మ పోరాట దీక్షలను విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు హైదరాబాదులోని కాచిగూడ లో ఉన్న అభినంద్ గ్రాండ్ హోటల్ లో బీసీ జేఏసీ చీఫ్ ఆర్డినేటర్ గుజ్జ కృష్ణ, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి లతో కలిసి జాజుల శ్రీనివాస్ గౌడ్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని, డిసెంబర్ ఒకటవ తేదీ నుండి ప్రారంభమయ్యే పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్ల అంశంపై రాహుల్ గాంధీ ఇండియా కూటమి నేతలతో సమన్వయం చేసుకుని పార్లమెంటును స్తంభింపచేయాలని, కేంద్ర ప్రభుత్వం దిగివచ్చేదాకా పార్లమెంటు సమావేశాలు వేదికగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం బీసీల తరపున రాజకీయ పోరాటాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర క్యాబినెట్ లో స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వ నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేసి బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం పైన రాజకీయ యుద్ధం చేయడానికి ప్రణాళికను రూపొందించుకోవాలని కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పోరాటం చేస్తే బీసీలు కూడా కాంగ్రెస్ పోరాటానికి అండగా ఉంటారని ఆయన తెలిపారు, బీసీల మాట పెడచెవిన పెట్టి స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామంటే మాత్రం రాష్ట్ర ప్రభుత్వం పై బీసీలు అమీ తుమీ తేల్చుకుంటారని ఆయన హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై పూటకు ఒక మాట మాట్లాడి బీసీలను బిజెపి రోజు రోజుకు దూరం చేసుకుంటుందని ఇప్పటికైనా వచ్చే నెలలో జరిగే పార్లమెంట్ సమస్యల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన చట్టాన్ని యథావిధిగా అమలు చేయాలని, లేకుంటే తెలంగాణ రాష్ట్రంలో జీవితాంతం బిజెపి రాజకీయ అధికారానికి దూరంగా ఉండవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. గత నెల 18న రాష్ట్ర బంద్ నిర్వహించి ఢిల్లీ పాలకులకు బీసీల నిరసన ఏ రూపంలో ఉందో రుచి చూపించామని, ఈనెల ఆరవ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పూలే అంబేద్కర్ విగ్రహాల ముందు మౌన దీక్షలు చేపట్టి విజయవంతం చేశామని, రేపు ధర్మ పోరాట దీక్షలు కూడా వేలాది మంది పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై రిజర్వేషన్ వ్యతిరేకులపై ధర్మ యుద్ధం మోగిస్తామని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. బీసీ ఉద్యమాన్ని తెలంగాణ ఉద్యమ తరహాలో ఉధృతం చేయడానికి రేపు 13న ధర్మ పోరాట దీక్షలు, 16న రన్ ఫర్ సోషల్ జస్టిస్, 18న ఎంపీలతో బీసీల ములాకత్, 23న అఖిలపక్ష సమావేశాలు, డిసెంబర్ మొదటి వారంలో పార్లమెంటు దిగ్బంధం, డిసెంబర్ మూడో వారంలో రాష్ట్ర వ్యాప్తంగా బీసీల బస్సు యాత్ర, జనవరి చివరి వారంలో "వేల వృత్తులు- కోట్ల గొంతులుకి అనే నినాదంతో లక్షలాది మందితో హైదరాబాదులో బహిరంగ సభ నిర్వహించి, బీసీ ఉద్యమ సునామిని సృష్టిస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు, ఈనెల 13న జరిగే ధర్మ పోరాట దీక్షలో అన్ని జిల్లా నియోజకవర్గ మండల గ్రామస్థాయిలలో ధర్మ పోరాట దీక్షలు విజయవంతం చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధించేవరకు ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాలని శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ రాష్ట్రంలోని బీసీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సంచార జాతుల సంఘం అధ్యక్షులు ఎం వీరస్వామి, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి సాగర్, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏం చంద్రశేఖర్ గౌడ్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు నందగోపాల్, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం, గంగిరెద్దుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లాల నరసింహ, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివకుమార్,బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మాదేశి రాజేందర్, ముదిరాజ్ ఐక్యవేదిక కన్వీనర్ గొడుగు మల్లికార్జున్, మన బీసీ మహాసభ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, దాసరి ఉష, తారకేశ్వరి, సమత యాదవ్, సుజాత, ఉదయనేత, లచ్చు గౌడ్, స్వామి వివేక్ పటేల్, జ్ఞానేశ్వర్, కాచి సంఘం నేత హరి తిలక్ సింగ్, సత్యరాజ్ గౌడ్, శివమ్మ, నరసింహ చారి, సతీష్ నేత, వేణు, సాయిని యాదగిరి, వెంకటేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రతపై సమీక్ష

● సిగ్నలింగ్ వ్యవస్థలు, ట్రైన్ లైటింగ్, ఎయిర్ కండిషనింగ్ పనితీరుపై ప్రత్యేక శ్రద్ధ
● దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రత పై దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సమీక్షించారు. మంగళవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్ మరియు ప్రధాన విభాగాధిపతులతో కలిసి జోన్ వ్యాప్తంగా రైలు కార్యకలాపాల భద్రతపై వివరణాత్మక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, గుంతకల్ మరియు నాందేడ్ డివిజన్ల మొత్తం ఆరు డివిజన్ల డివిజనల్ రైల్వే మేనేజర్లు (డి.ఆర్.ఏంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. దక్షిణ మధ్య రైల్వే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఐడి కార్డ్స్ మేనేజ్‌మెంట్ (ఓ.ఈ.ఐ.డి) వెబ్ అప్లికేషన్‌ను ప్రవేశపెట్టడం ద్వారా ఔట్‌సోర్స్ సిబ్బందికి గుర్తింపు ధృవీకరణను క్రమబద్ధీకరించడానికి ఒక నూతన డిజిటల్ చొరవను ప్రారంభించింది. జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ప్రారంభించిన ఓ.ఈ.ఐ.డి వ్యవస్థ, డిపార్ట్‌మెంట్ (అడ్మినిస్ట్రేటివ్) మరియు కాంట్రాక్టర్ అనే రెండు ప్రత్యేక మాడ్యూళ్ల ద్వారా క్యూ.ఆర్-ఆధారిత ఐ.డి కార్డులను రూపొందించడానికి రూపొందించబడింది. ఈ ప్లాట్‌ఫామ్ లో ఐ. డి జారీకి ముందు రెండు-స్థాయి ధృవీకరణ మరియు ఆమోద వర్క్‌ఫ్లోతో రోల్-బేస్డ్ యాక్సెస్, ఓ.టి.పి -ఆధారిత లాగిన్, డాక్యుమెంట్ అప్‌లోడ్‌లు (ఫోటో, ఆధార్ మరియు మెడికల్ సర్టిఫికెట్‌లతో సహా) వంటి లక్షణాలతో సురక్షితమైన మరియు సమర్థవంతమైన ప్రాసెసింగ్‌ను నిర్ధారిస్తుంది. జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ఒక కేంద్రీకృత భద్రతా సమీక్ష సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశం ఏదైనా ఫీల్డ్ వర్క్ ప్రారంభించే ముందు విధానం మరియు పర్యవేక్షణ ప్రకటనలను పొందడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. రైలు కార్యకలాపాల సమయంలో లేదా ట్రాక్‌లపై ఏవైనా అంతరాయాలు లేదా అసాధారణ సంఘటనల గురించి ఉన్నతాధికారులకు సకాలంలో తెలియజేయవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. రాబోయే నెలల్లో కార్యాచరణ సంసిద్ధతను నిర్ధారించడం, సిగ్నలింగ్ వ్యవస్థలు, ట్రైన్ లైటింగ్ మరియు ఎయిర్ కండిషనింగ్ పనితీరుపై ప్రత్యేక శ్రద్ధతో శీతాకాల సంసిద్ధతను కూడా ఈ సమావేశంలో ప్రస్తావించారు.

లెవల్ క్రాసింగ్‌ల భద్రతపై , అగ్నిమాపక భద్రతా చర్యలు, సరుకు రవాణా మరియు కోచ్లలో అలారాలు (ముఖ్యంగా ఎల్.ఎచ్.బి కోచ్‌లలో), కేబుల్ భద్రత మరియు ట్రాక్ పై పశువుల మరణాలు మరియు ఇతర అదనపు భద్రతా సమస్యలపై చర్చించారు. జనరల్ మేనేజర్ ప్రమాదాలకు సంబందించిన విచారణలపైగల నియమాలపై కూడా సమీక్షించారు మరియు అన్ని విభాగాల సమన్వయపనితీరు యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. అన్ని విభాగాలలో భద్రత మరియు నిర్వహణ కార్యకలాపాలను సజావుగా అమలు చేయడానికి ముందస్తు కార్యక్రమ ప్రణాళికలను జారీ చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## 2047 నాటికి ప్రతి ఒక్కరికీ బీమా

● బీమా లోక్‌పాల్ దినోత్సవంలో ఐఆర్డీఏఐ ఛైర్మన్ అజయ్ సేథ్
● పాలసీదారుల ఫిర్యాదుల పరిష్కరించడానికి కేంద్రం కృషి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : 2047 నాటికి ప్రతి ఒక్కరికీ బీమా అనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని ఐఆర్డీఏఐ ఛైర్మన్ అజయ్ సేథ్ తెలిపారు. హైదరాబాద్‌లోని ఇన్సూరెన్స్ అంబుడ్స్‌మన్ కార్యాలయంలో మంగళవారం నాడు బీమా లోక్‌పాల్ దినోత్సవాన్ని ఖైరతాబాద్‌లోని ది సెంట్రల్ కోర్ట్ హోటల్‌లో ఘనంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఉన్న బీమా లోక్‌పాల్ కేంద్రాలతో ఈ సందర్భంగా వెబ్‌కాస్ట్ ద్వారా అజయ్ సేథ్ మాట్లాడారు. పాలసీదారుల ఫిర్యాదులను ఉచితంగా, నిష్పక్షపాతంగా పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం బీమా లోక్‌పాల్ వ్యవస్థను ప్రారంభించిందన్నారు. పాలసీదారుల సమస్యలను పారదర్శకంగా పరిష్కరించే వ్యవస్థ మరింత బలోపేతం కావాలని సూచించారు. ఈ సందర్భంగా ఐఆర్డీఏఐ సభ్యుడు దీపక్ సూద్ మాట్లాడుతూ బీమా రంగ అభివృద్ధిలో పాలసీదారుల నమ్మకం అత్యంత ముఖ్యమన్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టడంలో బీమా లోకపాల్ నిరంతరం న్యాయపూర్వక సేవలందిస్తూ కీలక బాధ్యతను నిర్వర్తిస్తున్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ బీమా లోక్ పాల్ కు చెందిన జీ శోభారెడ్డి మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం సాధించిన పని తీరును, 2025 అక్టోబర్ నెల వరకు ప్రస్తుత సంవత్సరంలో నమోదు చేసిన ఫిర్యాదుల పరిశీలన, పరిష్కార విజయాలను వివరించారు. కరపత్రాలు, బ్రోచర్లు బీమా పాలసీ కొనుగోలు సమయంలో గుర్తు పెట్టుకోవాల్సిన ముఖ్య అంశాలు, లైఫ్, హెల్త్ ఇన్సూరెన్స్‌లో 'కరెక్ట్ పద్ధతులు', 'ఎలా చేయకూడదు' వంటి అంశాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా తెలియజేయాలన్నారు. కాగా, బీమా లోక్‌పాల్ కార్యాలయ ప్రాంగణంలో 'బీమా లోకపాల్ - బీమా ఫిర్యాదుల పరిష్కారానికి ఉచిత ప్రత్యామ్నాయ న్యాయ వేదిక' అనే సందేశంతో బ్యానర్లు ఏర్పాటు చేశారు. హైదరాబాద్, సికింద్రాబాద్ మెట్రో మార్గాలు, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ రైల్వే స్టేషన్లలో ముఖ్యంగా తాడేపల్లిగూడెం, అనకాపల్లి, కాకినాడ, భీమవరం, చీరాల, తుని, సామర్లకోట, రేణిగుంటలో సమాచార డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. ఇవి బీమా లోకపాల్ కార్యాలయాన్ని సంప్రదించే విధానం, ఫిర్యాదు ప్రక్రియ వంటి వివరాలను ప్రజలకు చూపించాయి. 'న్యాయమైన పరిష్కారం ద్వారా పాలసీదారులకు సాధికారత కల్పించడం' అనే అంశంతో వాట్సాప్ డిస్‌ప్లే పిక్చర్స్, స్టేటస్ సందేశాలతో ప్రచారం చేపట్టారు. డిజిటల్ వేదికల ద్వారా విస్తృతంగా ప్రజలను చేరుకున్నారు. ఈ సమగ్ర చర్యలు పాలసీదారులకు బీమా లోకపాల్ సేవల గురించి స్పష్టమైన అవగాహన కల్పించడం, ఉచితంగా, నిష్పక్షపాతంగా ఫిర్యాదులను పరిష్కరించుకునే అవకాశాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. పబ్లిక్ సెక్టార్ బీమా సంస్థల సీనియర్ అధికారులు, ప్రైవేట్ బీమా కంపెనీల ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. తమ సంస్థల్లో వినియోగదారుల ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలను మరింత బలోపేతం చేసే విధానాలపై తమ అనుభవాలు పంచుకున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు రూ. 202.93 కోట్ల విడుదల

**హౌసింగ్ కార్పొరేషన్ ఎండి వి.పి.గౌతం**




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లుల రూపేణా ఈ వారంలో రూ.202.90 కోట్లను విడుదల చేశారు. ఇండ్ల నిర్మాణపు పనుల దశలను బట్టి విడుదల చేయాల్సిన బిల్లు మొత్తాలను ప్రతి సోమవారం నాడు లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్న సంగతి తెలిసిందే. ఆ ప్రక్రియలో భాగంగా నవంబరు 11 వ తేదీ నాటికి పురోగతి సాధించిన మేరకు 18,247 మంది లబ్ధిదారులకు బిల్లులను విడుదల చేసినట్లు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ వి.పి.గౌతం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వారం లబ్ధిదారులకు చేసిన చెల్లింపుల్లో బేస్ మెంట్ లెవల్ నిర్మాణాలు 4,615, రూఫ్ లెవల్ (గోడలు పూర్తి) అయిన 8,517, శ్లాబ్ వేసిన 5,115 ఇండ్లు ఉన్నాయని వివరించారు.

**ఇంతవరకు రూ.2900 కోట్ల చెల్లింపు** : ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇంతవరకు మొత్తం రూ.2900.35 కోట్ల ను చెల్లించారు. వీటిలో బేస్ మెంట్ లెవల్ (బిఎల్) దాటిన ఇండ్లకు రూ.1610.79 కోట్లు, రూఫ్ లెవల్ (ఆర్ ఎల్) - రూ.716.91 కోట్లు, రూఫ్ క్యాస్టెడ్ (శ్లాబ్ పూర్తి -ఆర్ సి)- అయిన ఇండ్లకు రూ.572.65 కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంతవరకు 2,33,069 ఇండ్ల పనులు ప్రారంభం కాగా, వాటిలో బేస్ మెంట్ (బిఎల్) స్థాయిలో 90,613, గోడల నిర్మాణపు పూర్తి అయిన స్థాయిలో (ఆర్ ఎల్) 41,212 ఇండ్లు, శ్లాబ్ పూర్తి (ఆర్‌సి) అయినవి 37,400 ఇండ్లు ఉన్నాయని మేనేజింగ్ డైరక్టర్ వి.పి. గౌతం తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సైబరాబాద్ సీపీ

**కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా రియల్‌టైమ్ మానిటరింగ్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో, ఎన్నికల ఏర్పాట్లు, పోలింగ్ సరళిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి, ఐపీఎస్, పకడ్బందీగా పర్యవేక్షించారు. మంగళవారం సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని శాస్త్రి నగర్, బంజారా నగర్, ఛత్రపతి శివాజీ నగర్, ఓల్డ్ సుల్తాన్పూర్, ప్రేమ్ నగర్లలో ఉన్న పలు పోలింగ్ కేంద్రాలను ఆయన స్వయంగా సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. అంతేకాకుండా, సైబరాబాద్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాల వద్దకు అమర్చిన 19 సీసీటీవీల ద్వారా రియల్ టైమ్ లొకేషన్ వ్యవస్థతో ఎప్పటికప్పుడు పోలింగ్ సరళి పనితీరును సీపీ మొహంతి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సీపీ మొహంతి మాట్లాడుతూ... ప్రతి ఎన్నికల్లో కొత్త సవాళ్లు ఎదురవుతాయని అన్నారు. ఎన్నికల బందోబస్తు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, సిబ్బంది డిప్లాయ్ మెంట్, కేంద్ర బలగాలతో సమన్వయం తదితర అన్ని అంశాలపై కృషి చేసిన సంబంధిత అధికారులను ఆయన అభినందించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని ఎర్రగడ్డ డివిజన్‌లో ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు చేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అధికారులను సీపీ ఆదేశించారు. నివాసాలలో, హొటళ్లు, లాడ్జీలలో స్థానికేతరులు బస చేయకుండా చూడాలని, ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులతో మాట్లాడుతూ సీపీ మొహంతి పలు అంశాల గురించి వివరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి, సరిహద్దు ప్రాంతాలలో చెక్ పోస్ట్‌లు ఏర్పాటు చేసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంపై శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకునేలా స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు కోసం భద్రత కల్పించాలని ఉద్ఘాటించారు. ఈ విధమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం వల్ల ఎన్నికల నిర్వహణ మరింత సులభతరం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పర్యవేక్షణలో సీపీ అవినాష్ మొహంతి వెంట బాలానగర్ ఇంచార్జ్ డీసీపీ కోటి రెడ్డి, ఐపీఎస్, అడిషనల్ డీసీపీ (ఎస్బి) రవి కుమార్, బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, సనత్ నగర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.




## జూబ్లీహిల్స్

# గెలుపెవరిది?

**గెలుపు కోసం ప్రతిష్ఠాత్మకంగా పోరాడిన అధికార విపక్షాలు**
**కాంగ్రెస్ పార్టీ తరపున సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల ప్రచారం**
**బిఆర్ఎస్ తరఫున కేటీఆర్ హరీష్‌ల ప్రచారం**
**బిజెపిని గెలిపించాలని కేంద్ర, మంత్రులు రాష్ట్రస్థాయి నేతల ప్రచారం**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. సిట్టింగ్ సీటును కాపాడుకోవాలని భారత రాష్ట్ర సమితి విశ్వ ప్రయత్నం. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ లో గెలుపొంది తమ సత్తా చాటాలని విస్తృతంగా ప్రచారం చేశారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ లో జూబ్లీహిల్స్ ను పట్టించుకోలేదని బిజెపిని గెలిపిస్తే నియోజకవర్గ రూపు రేఖలే మారిపోతాయని భారతీయ జనతా పార్టీ ప్రచారం నిర్వహించింది. జూబ్లీహిల్స్ లో గెలుపెవరిది. ఇప్పుడు అందరిలోనూ ఆసక్తి పెంచుతున్న అంశం. ఉప ఎన్నిక వేళ పోరు హెూరా హెూరీగా మారుతోంది. మూడు ప్రధాన పార్టీలకు ఇక్కడ గెలుపు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. గెలుపు పైన ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. సర్వే సంస్థలు తమ అంచనాలు వెల్లడిస్తున్నాయి. కాంగ్రెస్ - బీఆర్ఎస్ - బీజేపీ మధ్య మాటల యుద్ధం సాగుతోంది. అయితే, ఇక్కడ సర్వే రిపోర్ట్స్ ఎలా ఉన్నా.. రేవంత్ ధీమా వెనుక కీలక అంశాలు ఉన్నాయి. అసలు జూబ్లీ హిల్స్ లో గ్రౌండ్ రిపోర్ట్ ఏం చెబుతోంది. జూబ్లీహిల్స్ లో మూడు ప్రధాన పార్టీలు నువ్వా నేనా అన్నట్లుగా తల పడుతున్నాయి. కాంగ్రెస్ కు ఇక్కడ గెలుపు ప్రతిష్ఠాత్మకంగా మారింది. సీఎం రేవంత్ నియోజకవర్గంలో ప్రచారం చేస్తున్నారు. అటు బీఆర్ఎస్ సైతం గెలుపు కోసం ప్రయత్నాలు చేస్తోంది. సామాజిక సమీకరణాలు కీలకంగా మారుతున్నాయి. మూడు పార్టీల నుంచి పెద్ద సంఖ్యలో నేతలు నియోజకవర్గంలో మోహరించారు.బీఆర్ఎస్ పూర్తిగా సెంటిమెంట్ తో పాటుగా ప్రభుత్వం పైన చేస్తున్న వ్యతిరేక ప్రచారం తమకు కలిసి వస్తుందని అంచనా వేస్తోంది.కాగా, కాంగ్రెస్ మాత్రం సెంటిమెంట్ పని చేయని అంశాన్ని గుర్తు చేస్తోంది. సిట్టింగ్ శాసనసభ్యులు మరణంతో ఉప ఎన్నికలు జరిగిన పాలేరు, దుబ్బాక, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లోనూ అక్కడ సెంటిమెంట్ పనిచేయలేదని చెబుతోంది. ఉప ఎన్ని కల్లో సెంటిమెంట్ కంటే డెవలెప్ మెంట్ కే అధిక ప్రాధాన్యత ఇస్తారని నమ్ముతోంది.



**సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల ప్రచారం**

ముఖ్యమంత్రి రేవంత్ బస్తీల్లో తిరుగుతున్నారు. కార్నర్ మీటింగ్ లు, రోడ్ షోలతో ప్రజలను ఆకట్టుకునేందుకు ప్రచారం నిర్వహించారు. ఇక కులాలు, మతాల వారీగా కాంగ్రెస్ పార్టీ తమ ఓటు బ్యాంకును పెంచుకునే ప్రయత్నం చేస్తుంది. ముఖ్యమంత్రి పలు సామాజిక వర్గాలకు చెందిన ముఖ్యులతో సమావేశమవుతూ వారికి భరోసా కల్పిస్తున్నారు. మంత్రులు కూడా విస్తృతంగా పర్యటిస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పోలింగ్ శాతం తక్కువగా ఉంటుంది. జూబ్లీహిల్స్ లో పోలింగ్ శాతం పెరిగితే ఖచ్చితంగా తమకు అనుకూలంగా మారుతోందని కాంగ్రెస్ నేతలు లెక్కలు వేస్తున్నారు. కంటోన్మెంట్ తరహా ఫార్ములా ఇక్కడా అమలు చేస్తున్నారు. సీఎంతో సహా మంత్రులు.. పార్టీ నేతలు ఇక్కడే మకాం వేస్తూ జోరుగా ప్రచారం చేస్తుండటం.. ప్రతీ ఇంటికి వెళ్తుండటంతో ఓటర్ల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో.. సర్వేలు ఎలా ఉన్నా.. తుది గెలుపు తమదేనని రేవంత్ ధీమాగా ఉన్నారు. కాగా, అసలు ఓటర్లు ఎవరికి పట్టం కడతారనేది 14న తేలనుంది.

**జూబ్లీహిల్స్‌లో మారుతున్న లెక్కలు, కలిసొచ్చేదెవరికి**

జూబ్లీహిల్స్ లో బై పోల్ వేళ కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మూడు ప్రధాన పార్టీల నేతలు ప్రచారంలోకి దిగారు. సర్వే నివేదికల ఆధారంగా వ్యూహాలను మార్చుతున్నారు. బీఆర్ఎస్ ప్రచార బాధ్యతలను సీనియర్లకు అప్పగించారు. సీఎం రేవంత్ జూబ్లీహిల్స్ లో గెలుపు వ్యక్తిగత ప్రతిష్ఠగా భావిస్తున్నారు. మంత్రులకు ప్రచార బాధ్యతలు అప్పగించారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ వ్యూహం మార్చింది. కాంగ్రెస్ – బీజేపీ లక్ష్యంగా కొత్త తరహా ప్రచారం చేస్తోంది. దీంతో, నియోజకవర్గంలో ప్రచారం వేళ రాజకీయం మరింత హెూరా హెూరీగా మారుతోంది.జూబ్లీహిల్స్ లో గెలుపు కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యూహ ప్రతి వ్యూహాలను అమలు చేస్తున్నాయి. కాంగ్రెస్ గెలుపు కోసం నేరుగా సీఎం రేవంత్ పర్యవేక్షిస్తున్నారు. మంత్రులను డివిజన్ల వారీగా రంగంలోకి దింపారు. ప్రచారం చివరి రెండు రోజులే తానే రంగంలోకి దిగాలని డిసైడ్ అయ్యారు. బీఆర్ఎస్ సర్వే నివేదికలు తమకే అనుకూలంగా ఉన్నాయని ధీమా వ్యక్తం చేస్తోంది. బీజేపీ ముఖ్య నేతలు ప్రచారం సాగిస్తున్నారు. ఇదే సమయంలో కేటీఆర్ కొత్త నినాదంతో ఎన్నికల ప్రచారం చేస్తున్నారు.ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కి తగిన బుద్ధి చెప్పాలని కోరుతున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. రెండేళ్లలో కేసీఆర్‌ని తిట్టడం తప్ప సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణకు ఏమి చేశారని నిలదీశారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తే తాము మోసం చేసి..నా తమకు ఓటు వేశారని అంటారంటూ చెప్పుకొచ్చారు.

**ప్రచారంలో కంటోన్మెంట్ అభివృద్ధిపై మాట**

ఇదే సమయంలో పాలనా పరమైన లోపాలను ప్రధానంగా ప్రస్తావన చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులకి మధ్య సయోధ్య లేక కొట్టుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో హామీలిచ్చి ఒక్క పైసా కూడా సీఎం రేవంత్‌రెడ్డి ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. ఓటు కోసం కాంగ్రెస్ వాళ్లు ప్రమాణం చేస్తారని తర్వాత పట్టించుకోరని ఎద్దేవా చేశారు. మళ్లీ కేసీఆర్‌ని అధికారంలోకి తెచ్చుకోవటానికి జూబ్లీహిల్స్ నుంచే జైత్రయాత్ర ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు. అన్ని మతాల వారిని, అన్ని వర్గాల వారిని కాంగ్రెస్ మోసం చేసిందని ఆక్షేపించారు.
మైనార్టీ సబ్ ప్లాన్ పెడతామన్నారని అది కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఓటు అడగటానికి కాంగ్రెస్ నేతలు వస్తే బాకీ కార్డు చూపెట్టాలని సూచించారు. అటు కాంగ్రెస్ సైతం ధీటుగా ప్రచారం చేస్తోంది. మంత్రులు.. పలు నామినేటెడ్ పదవుల్లో ఉన్న నేతలు ప్రతీ ఇంటిని టచ్ చేస్తున్నారు. దీంతో ఇక్కడ ఈ రెండు పార్టీల వ్యూహాలు ఎవరికి కలిసి వస్తాయనేది రాజకీయంగా ఉత్కంఠ పెంచుతోంది.

# సీటు కాపాడుకోవడానికి బీఆర్ఎస్ యత్నం




జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉపఎన్నిక ఈ సిట్టింగ్ స్థానాన్ని ఎలాగైనా కైవసం చేసుకో వాలని బీఆర్ఎస్ పట్టుదలగా ఉంది. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఈ స్థానం ఖాళీ అయిన సంగతి తెలిసిందే. ఉపఎన్నికలో పార్టీ తరపున గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతను అభ్యర్థిగా బరిలోకి దించాలని పార్టీ దాదాపు నిర్ణయించింది. నియో జకవర్గంలోని పార్టీ కేడర్ కూడా ఆమె అభ్యర్థిత్వానికి ఆమోదం తెలిపింది. అయితే, అధికార కాంగ్రెస్ పార్టీ ఎత్తుగడలు, బీఆర్ఎస్‌పై కేసులు పార్టీకి ఇబ్బందికరంగా మారాయి. పార్టీ పరిస్థితి దిగజారిన ప్రస్తుత పరిస్థితుల్లో జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కచ్చితంగా గెలవాల్సిన పరిస్థితి ఏర్పడిరది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్, కాంగ్రెస్ అభ్యర్థి మహ్మద్ అజారుద్దీన్ పై గెలుపొందారు. ఈ ఏడాది జూన్ 8న మాగంటి గోపీనాథ్ ఆకస్మికంగా చనిపోయారు. దీంతో ఈ స్థానం ఖాళీ అయింది. ఎన్నికల కమి షన్ ఈ ఉపఎన్నికపై ఇంకా షెడ్యూల్ ప్రకటించలేదు. నవంబర్ 11వ తేదీన ఉప ఎన్నిక జరిగింది.

**కేటీఆర్ విస్తృత ప్రచారం**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. మాగంటి సునీత కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. జూబ్లీహిల్స్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కావాలని కేటీఆర్ సూచించారు. సునీతను భారీ మెజార్టీతో గెలిపించడమే గోపీనాథ్‌కు సరైన నివాళి అని పిలుపునిచ్చారు. గోపీనాథ్ ఆశయాలను నెరవేర్చడానికి అందరూ కలిసి పనిచేద్దామని సునీత అన్నారు. పార్టీ కార్యకర్తలు తనకు అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. అయితే, అధికార కాంగ్రెస్ పార్టీ ఎత్తుగడలు బీఆర్ఎస్‌కు ఇబ్బందికరంగా మారాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు (కేఎల్ఐపీ) నివేదికలో కేసీఆర్‌ను నిందితుడిగా చేర్చింది. తాజాగా ఫార్ములా ఈ కార్ రేసు కేసులో కేటీఆర్ క్విడ్ ప్రో కోకు పాల్పడ్డారని ఏసీబీ నివేదించింది. ఈ రెండూ బీఆర్ఎస్‌కు ఇబ్బందికరంగా మారాయి. ఇవి పార్టీ ఇమేజ్‌ను దెబ్బతీశాయి. అయితే హైడ్రాను బీఆర్ఎస్ అస్త్రంగా మలుచుకునేందుకు సిద్ధమవుతోంది. హైడ్రా ద్వారా రేవంత్ ప్రభుత్వం బిల్డర్లను బెదిరిస్తోందని, వాళ్ల నుంచి డబ్బులు వసూలు చేస్తోందని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. పేదల ఇళ్లను కూలగొడుతోందని, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటేస్తే పేదల ఇళ్లు ఉండవని చెప్తున్నారు. అయితే ఎలాగైనా జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలవాల్సిన పరిస్థితి బీఆర్ఎస్ కు ఏర్పడిరది. పార్టీమారిన ఎమ్మెల్యేల స్థానాల్లో ఉపఎన్నికలు వస్తాయని, కేడర్ సిద్ధంగా ఉండాలని బీఆర్ఎస్ ఎప్పటి నుంచో చెప్తూ వస్తోంది. సుప్రంకోర్టు తీర్పుతో బీఆర్ఎస్‌లో ఆ నమ్మకం కూడా కలిగింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలిస్తేనే కేడర్ లో నమ్మకం వస్తుంది. అప్పుడు పార్టీమారిన ఎమ్మెల్యేల స్థానాల్లో ఉపఎన్నికలు వచ్చినా తమదే గెలుపు అని చెప్పుకునేందుకు వీలవుతుంది. అందుకే ముందు జూబ్లీహిల్స్ బైపోల్‌లో గెలవాల్సిన ఆవశ్యకత బీఆర్ఎస్ కు ఏర్పడింది.







**తెలంగాణ జూబ్లీహిల్స్ ఉపఎన్నిక వేళ కీలక పరిణామాలు**

తెలంగాణలో ఇప్పుడు జూబ్లీహిల్స్ బై పోల్ పై ప్రధాన పార్టీలో కసరత్తు మొదలు పెట్టాయి. సిట్టింగ్ స్థానం కాపాడుకోవటం కోసం బీఆర్ఎస్ కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. అటు కంటోన్మెంట్ తరహాలో జూబ్లీహిల్స్ సైతం దక్కించుకోవాలనేది సీఎం రేవంత్ ఆలోచన. బీజేపీ తమ అభ్యర్ధి విషయంలో మంత్రాంగం ప్రారంభించింది. ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ సర్వేలు చేయిస్తూ.. పబ్లిక్ మూడ్ తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ఇక్కడ ఎంఐఎం కీలకం కానుంది. కాగా, బీఆర్ఎస్ తాజాగా తీసుకున్న నిర్ణయంతో.. కాంగ్రెస్ నెక్ట్ స్టెప్ ఏంటనేది ఆసక్తిగా మారుతోంది.

**సీటు కోసం పోటీ**

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పై ప్రధాన పార్టీలో ఫోకస్ పెట్టాయి. మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉపఎన్నిక అనివార్యమైంది. నవంబర్ లో కేంద్ర ఎన్నికల సంఘం ఉపఎన్నికను పూర్తి చేయనుంది. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత జరిగిన కంటోన్మెంట్ ఉపపోరులో విజయాన్ని ఈ ఎన్నికలోనూ పునరావృతం చేయాలని భావిస్తోంది. కాంగ్రెస్ నుంచి ఈ సారి ఉప ఎన్నికలో పోటీ చేసేందుకు పెద్ద సంఖ్యలో ఆశావాహులు రేసులో ఉన్నారు. 2023లో ఇదే స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలైన అజారుద్దీన్, తిరిగి తనకే టికెట్ ఇస్తుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. అయితే, సీఎం రేవంత్ మాత్రం అభ్యర్ధి ఎవరనేది హైకమాండ్ నిర్ణయిస్తుందని చెబుతున్నారు. కాగా, ఇక్కడ ఎంఐఎం పోటీ గెలుపు ఓటముల్లో కీలకంగా మారనుంది.

**రేవంత్ ఛాయిస్**

అధికారంలో ఉన్న కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, ఫయీమ్ ఖురేషి, రాములు నాయక్, అంజన్ కుమార్ యాదవ్, మైనంపల్లి హనుమంతరావు, బండి రమేశ్, జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, ఖైరతాబాద్ నుంచి పోటీ చేసి ఓటమి పాలైన పీజేఆర్ కుమార్తె విజయా రెడ్డి పోటీకి సిద్ధమంటూ పీసీసీకి సంకేతాలు ముందుగా పంపించారు. అటు బీఆర్ఎస్ కు ఈ ఉప ఎన్నిక ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాల్లో ఫలితాలు ప్రతికూలంగా వచ్చినప్పటికీ, హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో మాత్రం అనుకూల ఫలితాలు వచ్చాయి. అనారోగ్యంతో మరణించిన మాగంటి గోపీనాథ్ జూబ్లీహిల్స్ నుంచి వరుసగా మూడుసార్లు 2014, 2018, 2023 ఎన్నికల్లో విజయం సాధించారు. మొదట తెలుగుదేశం పార్టీ నుంచి గెలుపొందిన ఆయన, తర్వాత గులాబీ పార్టీలో విలీనమై పోటీ చేసి గెలుపొందారు. ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ తమ అభ్యర్థిగా గోపీనాథ్ కుటుంబ సభ్యులను బరిలోకి దించాలని దాదాపు నిర్ణయానికి వచ్చింది. ఇప్పటికే ఈ మేరకు చర్చలు చేసినట్లు తెలుస్తోంది. రాజధానిలో బీఆర్ఎస్ బలంగా ఉందని, ప్రజల నుంచి పూర్తి మద్దతు ఉంటుందని బీఆర్ఎస్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుణంలో జరుగుతున్న ఉప ఎన్నికలో పార్టీ అభర్థిని గెలిపించుకోవడం గులాబీ పార్టీకి అవసరంగా మారుతోంది. మాగంటి కుటుంబానికి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కుటుంబానికి మంచి సంబంధాలు ఉన్నాయి. ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, దాసోజు శ్రవణ్‌లకు నియోజకవర్గ సమన్వయ బాధ్యతలను అప్పగించారు. మాగంటి సతీమణి సునీత పార్టీ సభలకు హాజరవుతున్నారు. అటు బీజేపీ సైతం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై గురి పెట్టినట్లు తెలుస్తోంది. టీడీపీ, జనసేన మద్దతు ఇక్కడ తీసుకునేలా బీజేపీ నేతలు ప్రయత్నం చేస్తున్నారు. దీంతో, జూబ్లీహిల్స్ బై పోల్ ఇప్పుడు ఆసక్తి కరంగా మారుతోంది.

**భారీగా డబ్బు పంపకాలు**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ఒకవైపు అధికార కాంగ్రెస్ పార్టీ మరోవైపు భారత రాష్ట్ర సమితి డబ్బు పంపిణీకి వెనుకాడ లేదు. మూడుసార్లు ఎమ్మెల్యేగా కొనసాగిన మాగంటి గోపీనాథ్ సతీమణికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అవకాశం కల్పించిన బిఆర్ఎస్ సింపతి ఓటును వేయించుకునే ప్రయత్నం చేసింది. భర్త చనిపోయి ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి ఆశీర్వదించాలని భారత రాష్ట్ర సమితి ప్రచారం చేసింది. ఇక కాంగ్రెస్ పార్టీని ఎలాగైనా ఓడించాలని ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని విమర్శించింది. భారత రాష్ట్ర సమితి ఎన్నికల్లో ఒక్కో ఓటుకు వెయ్యి రూపాయలు పంచినట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 2500 రూపాయలతో పాటు ఒక చీరను పంచినట్లు పుకార్లు వినిపించాయి. ఇక బిజెపి డబ్బు పంపకలకు వెళ్లినపటికీ ఈ రెండు పార్టీలను ప్రచారం చేసినప్పటికీ ఊహించిన స్థాయిలో ఆ పార్టీకి ఓట్లు పడే అవకాశం లేదని తెలుస్తోంది.

విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో 9391618181

# అభిమాని బైక్‌పై ధోని ఆటోగ్రాఫ్ వైరల్



మహేంద్ర సింగ్ ధోని ఈ పేరుకు ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. టీమిండియాకు ఏకంగా మూడు ఐసీసీ టైటిళ్లు అందించిన దిగ్గజ కెప్టెన్ అతడు. సీనియర్లను సైతం పక్కనపెట్టి సాహసోపేతమైన నిర్ణయాలతో భారత క్రికెట్ జట్టుకు మూడు ట్రోఫీలు అందించిన ఘనుడు. పొట్టి ఫార్మాట్లో తొలిసారి ప్రవేశపెట్టిన టీ20 ప్రపంచకప్-2007ను గెలిచిన ధోని.. తర్వాత వన్డే వరల్డ్కప్-2011, ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2013 టైటిళ్లను కూడా కెప్టెన్గా తన ఖాతాలో వేసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత కూడా ధోని క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు.

**44 ఏళ్ల వయసులోనూ...**

ముఖ్యంగా ఐపీఎల్లో ఐదుసార్లు చెన్నై సూపర్ కింగ్స్ను చాంపియన్గా నిలిపిన ధోని.. 44 ఏళ్ల వయసులోనూ క్యాష్ రిచ్ లీగ్లో కొనసాగడం విశేషం. ఇక లెజెండరీ క్రికెటర్గానే కాదు మిస్టర్ కూల్గానూ ధక్షనికి పేరున్న విషయం తెలిసిందే. మైదానంలోనే కాదు.. బయట కూడా ధోని సరదాగా ఉంటూనే తన పనులు చక్కబెట్టుకుంటాడు. ఇక ధోనికి ఉన్న అభిమాన గణం గురించి ఎంత చెప్పినా తక్కువే. ఒక్కసారి తలాను నేరుగా చూస్తే చాలని పరితపించిపోయేవారు కోకొల్లలు. ఓ అభిమానికి ధోనిని కలవాలన్న కల నెరవేరడంతో పాటు..తన బైక్పై సంతకం చేస్తున్న వేళ ఓ వ్యక్తి తన తలపై ఆటోగ్రాఫ్ ఇవ్వాలని కోరగా.. అతడి ఆటోగ్రాఫ్ కూడా లభించడంతో అతడు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యాడు.

**ముంజేయిపై కూడా :** ఆటోగ్రాఫ్ ఇస్తేనే అంత ఆనందమా? అంటే.. అవును.. ఇదొక ప్రత్యేకమైన ఆటోగ్రాఫ్. అభిమానికి చెందిన రాయల్ ఎన్ఫీల్డ్ బైక్.. డీజిల్ ట్యాంకుపై ధోని తన స్వహస్తాలతో సంతకం చేశాడు. అంతేకాదు.. అతడి ముంజేయిపై కూడా ఆటోగ్రాఫ్ ఇచ్చాడు. ఇందుకు సంబంధించిన వీడియోను సదరు అభిమాని సోషల్ మీడియాలో షేర్ చేయగా వైరల్గా మారింది.ధర రూ. 3 లక్షల నుంచి రూ. 30 కోట్లకు పెరిగింది ఈ నేపథ్యంలో.. "ఇప్పుడు నీ బైక్ ధర రూ. 3 లక్షల నుంచి రూ. 30 కోట్లకు పెరిగింది బ్రో. ఒకవేళ అంత మొత్తం చెల్లించినా నువ్వు ఈ బైక్ ఇస్తావనే నమ్మకమైతే లేదు. ఎంతైనా నువ్వు అదృష్టవంతుడివి" అంటూ ధోని ఫ్యాన్స్ క్రేజీ కామెంట్లు చేస్తున్నారు.ఈ క్రమంలో సదరు అభిమాని ఓ ఫన్నీ మూమెంట్ను సోషల్ మీడియాలో షేర్ చేశాడు. తన బైక్పై సంతకం చేస్తున్న వేళ ఓ వ్యక్తి తన తలపై ఆటోగ్రాఫ్ ఇవ్వాలని కోరగా.. తాను డస్ట్బిన్పై సంతకం చేయనని తలా చెప్పినట్లు వివరించాడు. అంతేకాదు.. తాను ఆటోగ్రాఫ్ ఇచ్చిన తర్వాత బైక్ రైడ్ ఎలా సాగుతుందో కూడా తనకు చెప్పాలని ధోని అడిగినట్లు తెలిపాడు.కాగా ధోనికి బైకులు, కార్లు అంటే ఎంత ఇష్టమో తెలిసిందే. రాంచిలోని ధోని నివాసంలో అతడి ఫేవరెట్ ఆటోమొబైల్స్తో కూడిన గ్యారేజీ అత్యంత ప్రత్యేకం. ఇదిలా ఉంటే.. ఐపీఎల్-2026 సందర్భంగా మళ్లీ ధోనిని మైదానంలో చూసే అవకాశం ఉంది.

# బంగారంపై భారత్ గురి




అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య (ఐఎస్ఎస్ఎఫ్) ప్రపంచ చాంపియన్షిప్లో మూడో రోజు భారత షూటర్లు అదరగొట్టారు. రెండు స్వర్ణాలు, ఒక రజతం, ఒక కాంస్యంతో కలిపి మొత్తం నాలుగు పతకాలు సాధించారు. పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో భారత్కు మొత్తం మూడు పతకాలు లభించాయి. ముందుగా టీమ్ విభాగంలో సామ్రాట్ రాణా, వరుణ్ తోమర్, శ్రవణ్ కుమార్లతో కూడిన భారత బృందం 1754 పాయింట్లతో పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది. క్వాలిఫయింగ్లో సామ్రాట్ రాణా 586 పాయింట్లు, వరుణ్ తోమర్ 586 పాయింట్లు, శ్రవణ్ 582 పాయింట్లు స్కోరు చేశారు. 10 పాయింట్ల షాట్లను వరుణ్తో (26) పోలిస్తే ఒక్క షాట్ ఎక్కువ కొట్టడంతో సామ్రాట్ (27)కు క్వాలిఫయింగ్లో టాప్ ర్యాంక్ దక్కింది. వరుణ్కు రెండో స్థానం లభించింది. వీరిద్దరితోపాటు మరో ఆరుగురు షూటర్లు ఫైనల్కు అర్హత సాధించారు. ఎనిమిది మంది షూటర్ల మధ్య ఎలిమినేషన్ పద్ధతిలో జరిగిన ఫైనల్లో సామ్రాట్ 243.7 పాయింట్లు స్కోరు చేసి విజేతగా నిలిచి బంగారు పతకాన్ని గెలిచాడు. హు కాయ్ (చైనాబీ 243.3 పాయింట్లు) రజత పతకం సాధించగా... వరుణ్ తోమర్ (భారత్బీ 221.7 పాయింట్లు) కాంస్య పతకాన్ని దక్కించుకున్నాడు.

**ఇషా బృందానికి రజతం :** మరోవైపు మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో భారత్కు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. తెలంగాణ అమ్మాయి ఇషా సింగ్, పారిస్ ఒలింపిక్స్లో రెండు పతకాలు నెగ్గిన మనూ భాకర్, ప్రస్తుత ప్రపంచ నంబర్వన్ సురుచి సింగ్లతో కూడిన భారత జట్టు టీమ్ విభాగంలో 1740 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి రజత పతకాన్ని గెల్చుకుంది. క్వాలిఫయింగ్లో ఇషా సింగ్ 583 పాయింట్లు, మనూ భాకర్ 580 పాయింట్లు, సురుచి 577 పాయింట్లు స్కోరు చేశారు. క్వాలిఫయింగ్లో ఇషా నాలుగో స్థానంలో, మను ఆరో స్థానంలో నిలిచి ఫైనల్కు చేరుకోగా... సురుచి 14వ స్థానంలో నిలిచి ఫైనల్కు దూరమైంది. వ్యక్తిగత విభాగంలో మాత్రం ఇషా, మనూ భాకర్లకు నిరాశ ఎదురైంది. వీరిద్దరు పతకాలు నెగ్గలేకపోయారు. ఎనిమిది మంది షూటర్ల మధ్య ఎలిమినేషన్ పద్ధతిలో జరిగిన ఫైనల్లో ఇషా 159.2 పాయింట్లతో ఆరో స్థానంలో, మనూ 139.5 పాయింట్లతో ఏడో స్థానంలో నిలిచి పతకానికి దూరమయ్యారు. మూడో రోజు పోటీలు ముగిశాక భారత్ 3 స్వర్ణాలు, 3 రజతాలు, 3 కాంస్యాలతో కలిపి 9 పతకాలతో రెండో స్థానంలో ఉంది.

# ప్రజ్ఞాజోషికి ప్రపంచ కాంస్యం



డెహ్రాడూన్: థాయిలాండ్లోని బ్యాంకాక్లో జరిగిన 2025 ప్రపంచ జియు-జిట్సు ఛాంపియన్షిప్లో కాంస్య పతకం గెలుచుకోవడం ద్వారా ఉత్తరాఖండ్కు చెందిన ప్రజ్ఞా జోషి దేశానికి కీర్తిని తెచ్చిపెట్టింది. తిరిగి వచ్చిన తర్వాత, ఆమె కుటుంబం, స్నేహితులు మరియు ఉత్సాహభరితమైన క్రీడాకారులు ఆమెకు డెహ్రాడూన్లో వీర స్వాగతం పలికారు మరియు అంతర్జాతీయ క్రీడా కార్యక్రమంలో ఆమె సాధించిన అద్భుతమైన విజయాన్ని ప్రశంసించారు.ఈటీవీ భారత్తో ప్రత్యేక చాట్లో, జోషి తన ప్రయాణం, పోరాటాలు మరియు అంతర్జాతీయ స్థాయిలో అనుభవాల గురించి మాట్లాడారు. ఈ పతకం రెండు దశాబ్దాలకు పైగా పట్టుదల, త్యాగం మరియు యుద్ధ కళల పట్ల మక్కువను సూచిస్తుందని ఆమె అన్నారు."ఈ కాంస్య పతకం 20 సంవత్సరాల కృషి ఫలితం. నేను స్వర్ణం కోసం లక్ష్యంగా పెట్టుకున్నాను కానీ చివరి రౌండ్లో వియత్నామీస్ ప్రత్యర్థితో కఠినమైన పోటీని ఎదుర్కొన్నాను. మ్యాచ్ సమయంలో, నా కంటి కింద దెబ్బ తగిలింది, క్షణికంగా చూపు కోల్పోయింది," అని ఆమె చెప్పింది. "కానీ నేను వదులుకోవడానికి నిరాకరించాను, ఇది కాంస్యాన్ని సాధించడానికి మరియు పాల్గొనే 77 దేశాల మధ్య భారతదేశ జెండాను ఎగురవేయడానికి నాకు సహాయపడింది" అని ఆమె జోడించారు.రాణిఖేట్లో పుట్టి పెరిగిన జోషి, అంతర్జాతీయ గుర్తింపు కోసం తన ప్రయాణం తన స్వస్థలంలోనే ప్రారంభమైందని, చిన్నప్పటి నుంచీ మార్షల్ ఆర్ట్స్ వైపు ఆకర్షితురాలైందని చెప్పారు. "సశస్త్ర సీమా బల్ (%యూదీ%)తో జూడోలో శిక్షణ పొందిన నా తండ్రి, నేను చిన్నతనంలోనే నా మొదటి మార్షల్ ఆర్ట్స్ యూనిఫామ్ను కుట్టడం ద్వారా నా ఆసక్తిని ప్రోత్సహించారు. నా కోచ్ సతీష్ జోషి నా సామర్థ్యాన్ని త్వరగా గుర్తించి నాకు తీవ్రంగా శిక్షణ ఇవ్వడం ప్రారంభించారు" అని ఆమె చెప్పారు. సంవత్సరాలుగా, జోషి బహుళ ఛాంపియన్షిప్లను గెలుచుకోగలిగారు. ఆమె 10 సార్లు రాష్ట్ర ఛాంపియన్గా, జాతీయ ఛాంపియన్గా నిలిచింది మరియు తరువాత అంతర్జాతీయంగా భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. కరాటేలో ఆమెకున్న ఆసక్తి మరియు ప్రారంభ విజయం ఉత్తరాఖండ్ పోలీస్లో ఉద్యోగం పొందడానికి సహాయపడింది, అక్కడ ఆమెకు స్పెషల్ సర్వీస్ మెడల్ కూడా లభించింది. కానీ, ఆమె పోలీసు కెరీర్ డిమాండ్ల కారణంగా శిక్షణ కోసం చాలా తక్కువ సమయం మిగిలి ఉందని, కాబట్టి ఆమె పూర్తి సమయం మార్షల్ ఆర్ట్స్ను అభ్యసించడానికి స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకుందని ఆమె అన్నారు. నేడు, జోషి రిషికేశ్లో తన సొంత ఆత్మరక్షణ అకాడమీని నడుపుతోంది, అక్కడ ఆమె మహిళలు మరియు బాలికలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి ఉచితంగా శిక్షణ ఇస్తుంది. "యుద్ధ క్రీడల ద్వారా మహిళలకు సాధికారత కల్పించడం మరియు వారికి ఆత్మవిశ్వాసం మరియు స్వాతంత్ర్యాన్ని నేర్పడం నా లక్ష్యం" అని ఆమె అన్నారు. "మార్షల్ ఆర్ట్స్ నేర్చుకునే ఏ అమ్మాయికైనా తనను తాను రక్షించుకోవడానికి మరెవరూ అవసరం లేదు. ఇప్పుడు నాకు కాంస్యం వచ్చింది, నా తదుపరి లక్ష్యం దానిని బంగారంగా మార్చడం" అని జోషి జోడించారు.

# మయాంక్ శతకంతో డ్రా




రంజీ ట్రోఫీ 2025-26లో కర్ణాటక కెప్టెన్ మయాంక్ అగర్వాల్ సూపర్ ఫామ్లో ఉన్నాడు. ఈ ఎడిషన్లో ఇప్పటికే రెండు హాఫ్ సెంచరీలు చేసిన అతను.. ఇవాళ (నవంబర్ 11) మహారాష్ట్రపై అద్భుతమైన శతకాన్ని (103) బాదాడు. ఈ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్లో ఇది వచ్చింది. ఇదే మ్యాచ్ తొలి ఇన్నింగ్స్లోనూ (80) మయాంక్ సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు.తాజా సెంచరీ మయాంక్కు ఫస్ట్ క్లాస్ క్రికెట్లో 20వది. ఈ ఇన్నింగ్స్లో అతను 8500 ఫస్ట్ క్లాస్ పరుగుల మార్కును (118 మ్యాచ్లో 8533 పరుగులు) కూడా దాటాడు. ఈ మ్యాచ్ డ్రాగా ముగిసింది.తొలుత బ్యాటింగ్ చేసిన కర్ణాటక 313 పరుగులకే ఆలౌటైంది.మయాంక్, స్మరణ్ రవిచంద్రన్ (54), శ్రేయస్ గోపాల్ (71) అర్ధ సెంచరీలతో రాణించారు. అభినవ్ మనోహర్ (47), అనీశ్ (34) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. మహారాష్ట్ర బౌలర్లలో జలజ్ సక్సేనా 4, ముకేశ్ చౌదరీ 3, విక్కీ ఓత్సాల్ 2, రామకృష్ణ ఘోష్ ఓ వికెట్ తీశారు.అనంతరం బ్యాటింగ్కు దిగిన మహారాష్ట్ర కర్ణాటక స్కోర్కు ధీటుగా బదులిచ్చే ప్రయత్నం చేసింది. పృథ్వీ షా (71), జలజ్ సక్సేనా (72) రాణించడంతో ఆ జట్టు తొలి ఇన్నింగ్స్లో 300 పరుగులు చేసింది. కర్ణాటక బౌలర్లలో శ్రేయస్ గోపాల్ 4, మొహిసిన్ ఖాన్ 3, విధ్వత్ కావేరప్ప 2 వికెట్లు తీశారు.13 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన కర్ణాటక మ్యాచ్ ముగిసే సమయానికి 8 వికెట్ల నష్టానికి 309 పరుగులు చేసింది. మయాంక్ సెంచరీతో సత్తా చాటగా.. అభినవ్ మనోహర్ (96) తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. మహారాష్ట్ర బౌలర్లలో ముకేశ్ చౌదరీ 3, విక్కీ ఓస్వాల్ 2, జలజ్, రజనీష్, సిద్దేశ్ వీర్ తలో వికెట్ తీశారు.

# 2026 ప్రపంచకప్‌కి స్పెయిన్, ఫ్రాన్స్, పోర్చుగల్



స్పెయిన్ మరియు లామిన్ యమల్, ఫ్రాన్స్ మరియు కైలియన్ మ్బాప్పేతో పాటు పోర్చుగల్ మరియు క్రిస్టియానో రొనాల్డో 2026 ప్రపంచ కప్లో తమ స్థానాలను నిర్ధారించుకోవడానికి దగ్గరగా ఉన్నారు. ఎర్లింగ్ హాలండ్ ఇప్పటివరకు చేసిన 12 గోల్స్ నార్వే అతను పుట్టకముందే జట్టు యొక్క మొదటి ప్రపంచ కప్ అర్హతను ముగించడానికి మరింత దగ్గరగా ఉన్నాయి మరియు గత రెండు ఎడిషన్లలో నాలుగుసార్లు ఛాంపియన్గా ఉన్న ఈ ఆటగాడు ఆశ్చర్యకరంగా నిష్క్రమించిన ప్లేఆఫ్ల వైపు ఇటలీని ఓడించాడు. జర్మనీ కూడా యూరోపియన్ గ్రూప్ విజేతగా నేరుగా ముందుకు సాగకపోయే ప్రమాదం ఉంది. లీప్జిగ్లో స్లోవేకియాతో సోమవారం జర్మన్లు ఘర్షణకు దిగే అవకాశం ఉంది. యూరప్లో ప్రపంచ కప్ అర్హత గురువారం తిరిగి ప్రారంభమవుతుంది మరియు ఆరు రోజుల తర్వాత, యునైటెడ్ స్టేట్స్, కెనడా మరియు మెక్సికో కలిసి నిర్వహించే మొదటి 48 జట్ల ఫైనల్స్ టోర్నమెంట్లో ఇంగ్లాండ్తో పాటు మరో 11 గ్రూప్-విజేత జట్లు చేరుకుంటాయి.విస్తరించిన ప్రపంచ కప్లో యూరప్ 16 స్థానాలను కలిగి ఉంది - 2022లో ఖతార్లో జరిగే చివరి 32 జట్ల ప్రపంచ కప్లో 13 ఉన్నాయి - మరియు చివరి నాలుగు ఎంట్రీలు మార్చిలో ప్లేఆఫ్ బ్రాకెట్ల ద్వారా నిర్ణయించబడతాయి.క్రొయేషియా, నెదర్లాండ్స్, స్విట్జర్లాండ్ మరియు బెల్జియం జట్లు ప్రపంచ కప్కు తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నాయి.డెన్మార్క్ మరియు ఆస్ట్రియా తమ గ్రూపుల్లో అగ్రస్థానంలో నిలిచేందుకు అనుకూలమైన చివరి వారంలోకి అడుగుపెడుతున్నాయి, అయితే వరుసగా స్కాట్లాండ్ మరియు బోస్నియా-హెర్జెగోవినాతో జరిగిన చివరి ఆటలలో వాటిని అధిగమించవచ్చు.స్పెయిన్ నాలుగు విజయాలు, 15 గోల్స్ సాధించి, ఏదీ గోల్స్ చేయని ఖచ్చితమైన రికార్డును కలిగి ఉంది, శనివారం జార్జియాలో మరియు మూడు రోజుల తర్వాత టర్కీకి ఆతిథ్యం ఇస్తున్న రెండు క్లిష్టమైన ఆటలు ఇంకా ఉన్నాయి.2023 సెప్టెంబర్లో 16 సంవత్సరాల రెండు నెలల కంటే తక్కువ వయస్సు ఉన్న స్పెయిన్లో అతి పిన్న వయస్కుడిగా యమల్ అంతర్జాతీయ కెరీర్ టిబిలిసిలో ప్రారంభమైంది. ఆ తర్వాత, యూరో 2024 అర్హత పోటీలో జార్జియాపై 7-1 తేడాతో విజయం సాధించిన మ్యాచ్లో అతను ప్రత్యామ్నాయంగా గోల్ చేశాడు.స్పెయిన్ తరపున యమల్ ఆడిన 23 ఆటల్లో మూడు జార్జియాతో జరిగాయి, వాటిలో అతను యూరో 2024లో చివరి ఛాంపియన్గా నిలిచిన 4-1 రౌండ్-ఆఫ్-16 విజయంలో గోల్ చేయడం కూడా ఉంది.యూరో 2024 క్వార్టర్ ఫైనలిస్ట్ అయిన టర్కీ, ముందుగా బల్గేరియాను ఓడించి, వచ్చే వారం మంగళవారం సెవిల్లెలో జరిగే చివరి ఆటలో తలపడే ముందు స్పెయిన్పై కొంత ఒత్తిడి తీసుకురావచ్చు.గోల్ తేడా మొదటి టైబ్రేకర్ కావడంతో, టర్కీ జార్జియాలో స్పెయిన్ పాయింట్లు కోల్పోవాలి లేదా సెవిల్లెలో పెద్ద విజయం సాధించాలి. సెప్టెంబర్లో టర్కీలో స్పెయిన్ 6-0 తేడాతో గెలిచిన తర్వాత అది అసంభవం.2018లో ప్రపంచ కప్ ఛాంపియన్గా నిలిచి, నాలుగు సంవత్సరాల తర్వాత అర్జెంటీనాపై ఫైనలిస్ట్ను ఓడించిన ఫ్రాన్స్, పార్క్ డెస్ ప్రిన్సెస్లో గురువారం ఉక్రెయిన్ను ఓడించి ఒక రౌండ్ మిగిలి ఉండగానే ముందుకు సాగుతుంది.పారిస్లో, బటాక్లాన్ కచేరీ వేదికలో మరియు ఫ్రాన్స్ జర్మనీతో ఆడుతున్న స్టేడ్ డి ఫ్రాన్స్లో జరిగిన ఘోరమైన ఉగ్రవాద దాడుల నుండి ఈ ఆటకు 10 సంవత్సరాలు. వార్షికోత్సవాన్ని గురువారం గౌరవించనున్నారు.ఆదివారం అజర్బైజాన్తో ముగిసిన నాలుగు జట్ల గ్రూప్లో ఫ్రాన్స్ అగ్రస్థానంలో నిలిచేందుకు రెండు డ్రాలు సరిపోతాయి.గురువారం ఐర్లాండ్లో జరిగిన మ్యాచ్లు మరియు ఆదివారం చివరి స్థానంలో ఉన్న అర్మేనియాకు ఆతిథ్యం ఇచ్చిన మ్యాచ్ల నుండి పోర్చుగల్కు కేవలం రెండు పాయింట్లు మాత్రమే అవసరం.అది ఫిబ్రవరిలో 41 ఏళ్లు నిండుతున్న రొనాల్డోను తన ఆరవ ప్రపంచ కప్కు పంపుతుంది.రొనాల్డో మరియు లియోనెల్ మెస్సీ తమ రికార్డు ఆరవ టోర్నమెంట్లకు వెళుతున్నారు, 1982-98లో పశ్చిమ జర్మనీ తరపున మూడు మ్యాచ్లు మరియు తిరిగి ఐక్యమైన జర్మనీతో రెండు మ్యాచ్లు ఆడిన లోథర్ మాథ్యూస్తో టైను బద్దలు కొట్టడానికి.నార్వే చివరిసారిగా 1998లో పురుషుల ప్రపంచ కప్లో ఆడింది మరియు రెండు సంవత్సరాల తర్వాత హాలండ్ పుట్టింది.గ్రూప్ ద్వారా హాలండ్ నార్వే యొక్క యూరోపియన్-బెస్ట్ 29లో 12 స్కోర్ చేసింది, దీనిని గురువారం ఓస్లోలో ఎస్టోనియాను ఓడించడం ద్వారా సమర్థవంతంగా గెలవాలి.ఆదివారం శాన్ సిరోలో జరిగే రిటర్న్ గేమ్ ఆడే ముందు నార్వే గోల్ తేడా ఇప్పటికే ఇటలీ కంటే 16 పాయింట్లు ఎక్కువగా ఉంది - జూన్లో 3-0 తేడాతో ఓడించింది. ఇటలీ మొదట ఓవర్మ్యాచ్డ్ మోల్డోవాతో వెళుతుంది.సెప్టెంబర్లో స్లోవేకియాతో 2-0 తేడాతో ప్రారంభమైన జర్మనీ తన గ్రూప్లో తిరిగి అగ్రస్థానంలో ఉంది. గత నెలలో ఉత్తర ఐర్లాండ్ చేతిలో ఓడిపోయిన స్లోవేకియా జట్టు పాయింట్లతో జర్మనీతో సమంగా ఉంది, ఇది శుక్రవారం లక్సెంబర్గ్లో జరిగిన మ్యాచ్లో తన గోల్ తేడాను మరింత పెంచుతుంది.డిసెంబర్ 5న వాషింగ్టన్, డి.సి.లో జరిగే టోర్నమెంట్ డ్రాలో 2023 సెప్టెంబర్లో 16 సంవత్సరాల రెండు నెలల కంటే తక్కువ వయస్సు ఉన్న స్పెయిన్లో అతి పిన్న వయస్కుడిగా యమల్ అంతర్జాతీయ కెరీర్ టిబిలిసిలో ప్రారంభమైంది. ఆ తర్వాత, యూరో 2024 అర్హత పోటీలో జార్జియాపై 7-1 తేడాతో విజయం సాధించిన మ్యాచ్లో అతను ప్రత్యామ్నాయంగా గోల్ చేశాడు.స్పెయిన్ తరపున యమల్ ఆడిన 23 ఆటల్లో మూడు జార్జియాతో జరిగాయి,టాప్ 10 ర్యాంకింగ్స్లో కొనసాగడానికి మరియు టాప్-సీడ్ హోదాను పొందాలంటే జర్మనీ తన రెండు ఆటలను గెలవాలని కోరుకుంటుంది.శుక్రవారం పోలాండ్లో జరిగే మ్యాచ్ డ్రాతో నెదర్లాండ్స్ దాదాపు అర్హత సాధిస్తుంది మరియు శనివారం జెనీవాలో స్వీడన్ను ఓడించి స్విట్జర్లాండ్ తన స్థానాన్ని దాదాపుగా నిర్ధారించుకోవచ్చు.ఇంగ్లీష్ ఆటగాడు గ్రాహం పాటర్లో కొత్త కోచ్ ఉన్న స్వీడన్, గత సంవత్సరం నేషన్స్ లీగ్ గ్రూప్ను గెలుచుకున్న తర్వాత 16 జట్ల ప్లేఆఫ్లకు హామీ ఇస్తుంది.ప్లేఆఫ్ జట్లు 12 క్వాలిఫైయింగ్ గ్రూప్ రన్నరప్లతో పాటు ప్రపంచ కప్ క్వాలిఫైయింగ్ గ్రూపులలో మూడవ లేదా అంతకంటే దారుణంగా నిలిచిన నాలుగు ఉత్తమ ర్యాంక్ పొందిన నేషన్స్ లీగ్ గ్రూప్ విజేతలుగా ఉంటాయి.మార్చి 26-31 వరకు సింగిల్-గేమ్ సెమీఫైనల్స్ మరియు ఫైనల్స్ ఆడటానికి నాలుగు జట్లు నాలుగు బ్రాకెట్లలో డ్రా చేయబడతాయి.మంగళవారం జరిగే మ్యాచ్ల తర్వాత ప్లేఆఫ్ల లైనప్ నిర్ధారించబడుతుంది. నవంబర్ 20న జ్యూరిచ్లోని ప్రధాన కార్యాలయంలో జరిగే డ్రా కోసం మరుసటి రోజు ఉదయం నవీకరించబడిన ర్యాంకింగ్లు జట్లను నిర్ణయిస్తాయి.



# బ్రెజిల్ జీపీలో లాండో నోరిస్ విజయం




క్వాలిఫయింగ్లో కనబరిచిన జోరును ప్రధాన రేసులోనూ కొనసాగించిన మెక్లారెన్ జట్టు డ్రైవర్ లాండో నోరిస్ ఈ సీజన్లో ఏడో విజయాన్ని అందుకున్నాడు. భారత కాలమానం ప్రకారం ఆదివారం అర్ధరాత్రి దాటాక ముగిసిన బ్రెజిలియన్ గ్రాండ్ప్రి ఫార్ములావన్ రేసులో లాండో నోరిస్ విజేతగా నిలిచాడు. నిర్ణీత 71 ల్యాప్ల రేసును 'పోల్ పొజిషన్' నుంచి ప్రారంభించిన నోరిస్ అందరికంటే వేగంగా, అందరికంటే ముందుగా 1 గంట 32 నిమిషాల 01.596 సెకన్లలో ముగించి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు.మెర్సిడెస్ డ్రైవర్ కిమి ఆంటోనెల్లి (మెర్సిడెస్) రెండో స్థానాన్ని పొందగా... డిఫెండింగ్ ప్రపంచ చాంపియన్ మాక్స్ వెర్స్టాపెన్ (రెడ్బుల్) మూడో స్థానాన్ని సొంతం చేసుకున్నాడు.

suryachitramagazine@gmail.com
సూర్య
హైదరాబాద్
బుధవారం
12 నవంబర్ 2025

సూర్య

# సినిమా



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటించిన "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా ఇటీవల గ్రాండ్ రిలీజ్‌కు వచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. యూత్‌తో పాటు ఫ్యా మిలీ ఆడియెన్స్ ఈ చిత్రాన్ని ఆదరిస్తున్నారు. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మించారు. దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందించారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి

## దుర్గ పాత్రలో నటించడం ఎంతో సంతృప్తిని కలిగించింది

నిర్మాతలుగా వ్యవహించిన "ది గర్ల్ ఫ్రెండ్" సూపర్ హిట్ అయిన నేపథ్యంలో ఈ మూవీలో దుర్గ క్యారెక్టర్ లో నటించిన ఎక్స్‌పిరీయన్స్ తెలిపారు యంగ్, టాలెంటెడ్ హీరోయిన్ అను ఇమ్మాన్యుయేల్.

"ది గర్ల్ ఫ్రెండ్" సినిమా కోసం ఫస్ట్ ప్రొడ్యూసర్ ధీరజ్ నుంచి కాల్ వచ్చింది. ఆ తర్వాత రాహుల్ కలిసి స్క్రిప్ట్ చెప్పారు. స్క్రిప్ట్, నా క్యారెక్టర్ గురించి విన్న తర్వాత తప్పకుండా ఈ మూవీలో నటించాలని అనిపించింది. అమ్మాయిల గురించి ఒక మంచి విషయం చెప్పే మూవీ ఇది. ఈ చిత్రంలో నటించడం ఎంతో సంతృప్తిని ఇచ్చింది. ఇది గీతా ఆర్ట్స్ సినిమా కాబట్టి బాగా చూసుకుంటారనే నమ్మకం ఉంది. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమాకు వస్తున్న రెస్పాన్స్ హ్యాపీగా ఉంది. అయితే నేను ఏ సినిమా చేసినా ఆ మూవీకి ఎలాంటి ప్రశంసలు వస్తాయని ఆశించను.

నేను తెలుగు తమిళంలో స్టార్ హీరోలతో నటించాను. పవన్ కల్యాణ్, అల్లు అర్జున్, నాని, నాగ చైతన్య, శివకార్తికేయన్, కార్తి, విశాల్..ఇలా హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకున్నాను. అయితే నా కెరీర్ లో కొన్ని సినిమాలు చేసి ఉండకూడదు అని ఇప్పుడు రిగ్రెట్ ఫీల్ అవుతున్నా. కొన్ని కమర్షియల్ మూవీస్ లో నటించడం వల్ల నటిగా నాకు ఎలాంటి సంతృప్తి లభించదు. నాలుగు డ్యాన్స్ స్టెప్స్ వేసి, ఏవో డైలాగ్స్ చెప్పిస్తారు. ఈ రొటీన్ మూవీస్ చేసేప్పుడు నేను రియలైజ్ కాలేదు గానీ ఇకపై అలాంటి మూవీస్ చేయకూడదు అని నిర్ణయించుకున్నా. "ది గర్ల్ ఫ్రెండ్" లాంటి మూవీస్‌ను మన సంతృప్తి కోసం, ఏదైనా కొత్తగా నేర్చుకునేందుకు చేశాను.

ఈ చిత్రంలో దుర్గ క్యారెక్టర్ లో నటించాను. ఫస్టాఫ్ లో కొన్ని సీన్స్ చూస్తున్నప్పుడు నా క్యారెక్టర్ ను ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో అనే భయం వేసింది. కానీ ఆ తర్వాత డైరెక్టర్ రాహుల్ నా క్యారెక్టర్‌ను తీర్చిదిద్దిన విధానంతో హ్యాపీగా ఫీలయ్యా. రాహుల్ చాలా సెన్సిటివ్ డైరెక్టర్. నా క్యారెక్టర్ ఒక్కటే కాదు, అన్ని పాత్రలను చేయి పట్టి నడిపించారు. కమర్షియల్ మూవీస్‌లో మాతో ఓవర్ యాక్షన్ చేయిస్తారు. దుర్గ పాత్రలో నటించేప్పుడు ఫస్ట్ నేను అలాగే ఓవర్ ఎక్స్ ప్రెషన్స్ ఇస్తూ నటించా. రాహుల్ వచ్చి, ఎంత తక్కువ వీలైతే అంత తక్కువ టోన్ డౌన్ చేసి యాక్ట్ చేయమని అన్నారు. అలా ఆంథెటిక్‌గా, సహజంగా దుర్గ క్యారెక్టర్‌లో నటించ గలిగాను. నా క్యారెక్టర్ నాతోనే డబ్బింగ్ చెప్పించారు. అమెరికన్ యాక్సెంట్‌లో మాట్లాడమన్నారు. దాంతో దుర్గ పాత్ర మరింత నేచురల్‌గా స్క్రీన్ మీద కనిపించింది. థియేటర్‌లో మూవీ చూశాను. కొన్ని సీన్స్ కైతే అబ్బాయిలు క్లాప్స్ కొడుతున్నారు.

కింగ్ నాగార్జున ఆల్ టైం కల్ట్ క్లాసిక్ 'శివ' బాక్సాఫీసు రికార్డులని తిరగరాస్తూ ఇండియన్ సినిమాను 'బిఫోర్ శివ', 'ఆఫ్టర్ శివ'గా రీడిఫైన్ చేసింది. రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో1989లో విడుదలైన శివ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ లో నిర్మాతలు అక్కినేని వెంకట్ %ఠ సురేంద్ర యార్లగడ్డ నిర్మించారు. అన్నపూర్ణ స్టూడియోస్ 50 ఇయర్స్ సందర్భంగా శివ చిత్రాన్ని 4కె డాల్బీ అట్మాస్ లో నవంబర్ 14న థియేటర్లలో గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నారు. ఈ రోజు స్పెషల్ ప్రిమియర్ షో నిర్వహించారు. అనంతరం జరిగిన ప్రెస్ మీట్ లో కింగ్ నాగార్జున, దర్శకుడు రామ్ గోపాల్ వర్మ పాల్గొన్నారు. రాము గారు.. 36 ఏళ్ల తర్వాత మళ్లీ థియేటర్స్ లో అంతే ఎక్సయిట్మెంట్ ఉంది. ముఖ్యంగా మ్యూజిక్ క్వాలిటీ చాలా అద్భుతంగా ఉంది. రిలీజ్ కోసం సౌండ్ లో ఎలాంటి కేర్ తీసుకున్నారు?

సౌండ్ క్వాలిటీ ఎన్హెన్స్ అయ్యిందని చెప్పడం చాలా ఆనందంగా ఉంది. ఒరిజినల్ లో ఉండే ఫ్లేవర్ పోకుండా ఏఐ టెక్నాలజీని వాడి బెటర్ ఎఫెక్ట్ ఇవ్వడం కోసం వర్క్ చేసాము. అది మీ అందరికీ నచ్చడం హ్యాపీగా ఉంది.

నాగార్జున గారు 36 ఏళ్ల తర్వాత మళ్లీ సినిమా చూస్తున్నప్పుడు ఏమనిపించింది?

36ఏళ్ల తర్వాత రీరిలీజ్ లో ఇలా కలుస్తామని నేను కలలో కూడా అనుకోలేదు. శివకి ఇంత ఆదరణ కల్ట్ ఫాలోయింగ్ ఉంటుందని కలలో కూడా అనుకోలేదు. రాము అప్పుడు ఎంత ఇష్టపడి ప్రతి కేర్ తీసుకుని చేశాడో రీ రిలీజ్ కోసం కూడా గత ఆరు నెలల నుంచి అంతే ఇష్టంతో వర్క్ చేశారు. సౌండ్ అద్భుతంగా వినిపిస్తుంది అని అంటున్నారు.

## 4కె డాల్బీ అట్మాస్ రీరిలీజ్ వెర్షన్ లో 'శివ'



ఇదంత రాము చేసిన ఎఫర్ట్. డాల్బీ అట్మాస్ కి తగ్గట్టుగా ఈ సౌండ్ ని రీ క్రియేట్ చేశారు. అన్నపూర్ణ స్టూడియోస్ టీం చాలా అద్భుతంగా చేశారు. మీరు చూసి ఎంత ఇంప్రెస్ అయ్యారు మొన్న నేను చూసి అంతే కొత్తగా ఫీలయ్యా. కొత్త సినిమా చూసినట్టుగా అనిపించింది. సినిమా రిలీజ్ అయినప్పుడు కూడా సౌండ్ బాగుందనే కాంప్లిమెంట్స్ వచ్చాయి. ఫస్ట్ టైం నేను సౌండ్ బాగుంది అనే టాకు శివ సినిమా కోసం విన్నాను.

శివ మాకు చాలా పర్సనల్. ఇది 50 ఇయర్స్ ఆఫ్ అన్నపూర్ణ స్టూడియోస్. 50 ఇయర్స్ యానివర్సరీ రోజున సినిమాని రీరిలీజ్ చేయాలనుకున్నాం. నిజానికి పదేళ్ల క్రితమే 4కె చేసాము .అయితే అప్పుడు డాల్బీ జరగలేదు. ఇప్పుడు అన్ని హంగులతో ఒక స్పెషల్ అకేషన్ లో సినిమా రిలీజ్ చేస్తున్నాం. నిజానికి ఇది ఏదో ప్రాఫిట్ వస్తుందని చేయలేదు. సినిమాకి ఏం కావాలో అన్ని రాము అడిగాడు. మేమిచ్చాం.

నాగార్జున గారు శివ ఒక ట్రెండ్ సెట్టర్ ఫిల్మ్ అవ్వడానికి కారణం ఏమని భావిస్తున్నారు?

రాము స్ట్రాంగ్ విజన్, కన్విక్షన్‌తో వచ్చారు. సినిమాని ఇలా కూడా తీయొచ్చని చూపించారు. నేను కూడా చాలాసార్లు ఎందుకు ఇది కల్ట్ సినిమా అయిందని భావిస్తుంటాను. సంథింగ్ మ్యాజిక్ జరిగింది.

రాము గారు సైకిల్ చైన్ ఐడియా ఎలా వచ్చింది?

నాగార్జున క్యారెక్టర్ ఒక స్టూడెంట్. తన రౌడీ కాదు. కానీ ఒక సిచుయేషన్ లో తన చేతిలో వెపన్ ఉండాలను కున్నప్పుడు, అది నేచురల్‌గా ఉండాలి. అలాంటి సమయంలో తన దగ్గరలో ఉండే ఏదైనా ఒక వెపన్ లాంటిది కావాలనుకున్నాం. అలా సైకిల్ చైన్ ఐడియా క్రియేట్ అయింది.

## సెన్సిటివ్ సబ్జెక్ట్ "సంతాన ప్రాప్తిరస్తు" - డైరెక్టర్ బాబి



విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే అందించారు. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. హైదరాబాద్‌లో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్స్ బాబీ, సందీప్ రాజ్, శైలేష్ కొలను, బీవీఎస్ రవి, ప్రొడ్యూసర్ లగడపాటి శ్రీధర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైటర్, డైరెక్టర్ బీవీఎస్ రవి మాట్లాడుతూ – "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను చూసి చాలా ఎంజాయ్ చేశాను. ఒక సున్నితమైన అంశంతో దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని ఎంటర్ టైనింగ్ గా చెప్పారు. పెళ్లయ్యాక పిల్లల కోసం కపుల్స్ పై ఫ్యామిలీ, సొసైటీ నుంచి ఒత్తిడి ఉంటుంది. ఆ ప్రెస్ ఎలా ఉంటుందో ఫన్నీగా తెరకెక్కించారు. చాందినీ చౌదరి చాలా మంచి మూవీస్ చేస్తోంది. తెలుగు హీరోయిన్స్ కు ఇన్స్పిరేషన్ గా నిలుస్తోంది. విక్రాంత్ బాగా నటించాడు. మురళీధర్ గౌడ్, వెన్నెల కిషోర్ క్యారెక్టర్స్ ఆకట్టుకుంటాయి. వెన్నెల కిషోర్ క్యారెక్టర్ లో ఒక ట్విస్ట్ ఉంటుంది. సాంగ్స్ బాగున్నాయి. అజయ్ అరసాడ కంపోజ్ చేసిన తెలుసా నీ కోసమే పాట అందరికీ ఫేవరేట్ సాంగ్ అయ్యింది. ఈ సినిమా మంచి విజయం అందుకుంటుందని ఆశిస్తున్నా అన్నారు. డైరెక్టర్ బాబీ మాట్లాడుతూ – "సంతాన ప్రాప్తిరస్తు" ట్రైలర్ చాలా బాగుంది. ఇలాంటి సెన్సిటివ్ సబ్జెక్ట్ అందరికీ నచ్చేలా చెప్పే ప్రయత్నం చేశారు. ఈ కథను స్క్రీన్ మీదకు తీసుకొచ్చేందుకు ఆరేళ్లు వెయిట్ చేశారు డైరెక్టర్ సంజీవ్ గారు. ఓపిక అనేది చాలా గొప్ప విషయం. మీకు తప్పకుండా సక్సెస్ దక్కుతుంది. అలాగే ఇలాంటి మంచి మూవీ చేసిన ప్రొడ్యూసర్స్ శ్రీధర్ గారికి, హరిప్రసాద్ గారికి విజయం దక్కాలి. హీరో విక్రాంత్ ఇందాక బాగా మాట్లాడాడు. మనం కష్టపడి ప్రయత్నిస్తే తలెత్తుకునే రోజు వస్తుందని అన్నాడు. విక్రాంత్ కు కూడా "సంతాన ప్రాప్తిరస్తు" గుర్తింపు తీసుకురావాలని కోరుకుంటున్నా. చాందినీ డెడికేషన్ ఉన్న హీరోయిన్. గాయంతో కాలు నొప్పి ఉన్నా మా దాకా మహారాజ్ మూవీలో పరుగెత్తే సీన్స్ చేసింది.



ఎస్ఎస్ దుష్యంత్, ఆశికా రంగనాథ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఎపిక్ ఫాంటసీ డ్రామా గత వైభవం. సింపుల్ సుని దర్శకత్వంలో సర్వగార సిల్వర్ స్క్రీన్స్, సుని సినిమాస్ బ్యానర్స్ పై దీపక్ తిమ్మప్ప, సుని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రం ఈ నెల 14న విడుదలకు సిద్ధమవుతోంది. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో, ఉత్తర అమెరికా, కెనడాలో విడుదల చేయనున్నారు. మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. కింగ్ నాగార్జున ముఖ్య అతిథిగా హాజ

## 'గత వైభవం' విజువల్స్ అద్భుతంగా వున్నాయి

రైన ఈ వేడుక గ్రాండ్‌గా జరిగింది. కింగ్ నాగార్జున మాట్లాడుతూ.. గత వైభవం సినిమా గురించి ఆషికా చెబుతూనే ఉంది. తను ఈవెంట్ కి రావాలని అడగడం, నేను వచ్చేయడం వెంటనే జరిగిపోయాయి. నాకు గత జన్మల సినిమాలంటే చాలా ఇష్టం. నాన్నగారి సినిమా మూగమనసులు నాకు బాగా పరిచయం. నేను అదే ఇష్టంతో జానకి రాముడు సినిమా చేశాను. రెండు సినిమాలు చాలా సూపర్ హిట్ అయ్యాయి.గత జన్మలు అనేది జరిగిపోయాయి. నాకు గత జన్మల సినిమాలంటే చాలా ఇష్టం. మనం చిన్నప్పుడు నుంచి వింటుంటాం. గత వైభవం నాలుగు జనరేషన్ల కథ. ట్రైలర్ చూస్తుంటే ఎంత కష్టపడ్డారో తెలుస్తుంది. టీం అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. దుష్యంత్ స్క్రీన్ మీద ఫెంటాస్టిక్ గా కనిపిస్తున్నాడు. ఆషికా అద్భుతమైన నటి. ఈ సినిమా కోసం ఇద్దరు చాలా కష్టపడ్డారు. ఈ సినిమా బాగా ఆడాలి. హనుమాన్ లాంటి సినిమాను అందించిన చైతన్య ఈ సినిమాని రిలీజ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. విజు వల్స్ చాలా అద్భుతంగా ఉన్నాయి. ఈ సినిమా పెద్ద బ్లాక్ బస్టర్ కావాలని కోరుకుంటున్నాను.

## డిఫరెంట్ స్క్రీన్‌ప్లేతో థ్రిల్ చేసే 12ఎ రైల్వే కాలనీ

అల్లరి నరేష్ అప్ కమింగ్ థ్రిల్లర్ '12ఎ రైల్వే కాలనీ' ఎక్సయిటింగ్ ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. నాని కాసరగడ్డ దర్శకత్వంలో, శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి నిర్మించారు. పవన్ కుమార్ సమర్పణలో పొలిమేర సిరీస్ తో పాపులరైన డాక్టర్ అనిల్ విశ్వనాథ్ షోరన్నర్‌గా పనిచేస్తున్నారు. ఆయన ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ రాశారు. తాజాగా లాంచ్ చేసిన "12ఎ రైల్వే కాలనీ" ట్రైలర్ సినిమా టోన్ , మెయిన్ కాన్ఫ్లిక్ట్ ని అద్భుతంగా



ప్రజెంట్ చేసింది. మిస్టరీ మర్డర్స్ సిరీస్ చుట్టూ తిరిగే కథలో ప్రతి పాత్ర అనుమానాస్పదంగా కనిపిస్తుంది. ఈ ట్రైలర్ సస్పెన్స్ ని నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్ళింది. మూఢనమ్మకాలు, హీరోకి ఎదురైన భయానక అనుభవాలతో పాటు వాస్తవం %-% మానసిక భ్రమలు మరింత థ్రిల్ ని క్రియేట్ చేశాయి. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ...నా సామి రంగ సక్సెస్ తర్వాత నిర్మాత శ్రీనివాస్ గారు నాతో మరో సినిమా చేయాలని అన్నారు. నచ్చిన కథ ఉంటే చూదామని చెప్పారు. తర్వాత మేము చాలా రకాల కథలు విన్నాము. తర్వాత అనిల్ దగ్గర మంచి కథ ఉందని చెప్పారు. నేను ఇప్పుడు వరకు చాలా జానర్స్ చేశాను కానీ ఇలాంటి థ్రిల్లర్స్ ఎప్పుడు చేయలేదు. ఫస్ట్ టైం ఇలాంటి జానర్ ట్రై చేస్తే బాగుంటుందనిపించింది. చాలా మల్టీ లేయర్స్ ఉండే కథ. ఏ కథ ఎటు నుంచి ఓపెన్ అవుతుందని ఎండ్ అవుతుందనేది చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది. చాలా రేసి ఎక్సైటింగ్ సినిమా ఇది. అని అనిల్ గారు రైటింగ్ స్టైల్ నాకు చాలా ఇష్టం. డైరెక్టర్ నాని సినిమాని చాలా అద్భుతంగా తీశాడు. తను పెళ్లి కూడా చేసుకోకుండా పని చేశాడు. కంగ్రాచులేషన్స్. ఈ సినిమా సక్సెస్ తో తనకి మంచి గిఫ్ట్ ఇస్తాం. చాలా టాలెంటెడ్ టీం తో పనిచేసిన సినిమా ఇది. కామాక్షి చాలా నేచురల్ పెర్ఫార్మెన్స్ ఇస్తుంది. డీవోపి రమేష్ చాలా అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు.



## కుమారి క్యారెక్టర్ కంప్లీట్ పెర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ క్యారెక్టర్

దుల్కర్ సల్మాన్ మోస్ట్ ఎవైటెడ్ పీరియాడికల్ డ్రామా 'కాంత'. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. రానా, సముద్రఖని కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్. దుల్కర్ సల్మాన్ 'వేఫేరర్ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్', రానా దగ్గుబాటి 'స్పిరిట్ మీడియా' సంయుక్తంగా నిర్మిస్తున్నారు. నవంబర్ 14న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సంద ర్భంగా భాగ్యశ్రీ బోర్సే సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**కాంతలో మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది? ఈ కథ చెప్పినప్పుడు మీకు ఏం అనిపించింది?**

కాంత నాకు చాలా స్పెషల్ ఫిల్మ్. ఫుల్ పెర్ఫార్మెన్స్ కి స్కోప్ ఉన్న క్యారెక్టర్. చాలా ఎక్సైటెడ్ ఫీల్ అయ్యాను. దుల్కర్ గారు రానాతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం అనేది మరింత ఆనందాన్ని ఇచ్చింది.

న్యూ కమ్మర్‌కి ఇలాంటి క్యారెక్టర్ దొరకడం అదృష్టం. ఒక ఛాలెంజ్‌గా ఈ క్యారెక్టర్ ని తీసుకున్నాను. కుమారి క్యారెక్టర్ కి ఏం కావాలో గ్రౌండ్ వర్క్ చేశాను. 1960 టైమ్స్ ని రీ క్రియేట్ చేయాలి. అది చాలా టఫ్ జాబ్. ఈ సినిమా కోసం పాత తెలుగు తమిళ్ సినిమాలు చూశాను. శ్రీదేవి సావిత్రి నటన గమనించాను. వాటన్నిటినీ ఇన్స్పిరేషన్‌గా తీసుకుని కుమారిని కొత్తగా రీక్రియేట్ చేయడం జరిగింది. డైరెక్టర్ చాలా సపోర్ట్ చేశారు. కుమారి క్యారెక్టర్ చాలా అద్భుతంగా వచ్చింది.

**మీరు ఫస్ట్ సైన్ చేసిన సినిమా ఇదేనా?**

నేను ఫస్ట్ కాంత కథనే విన్నాను. అయితే కొన్ని కారణాలవల్ల ఈ సినిమా కాస్త ఆలస్యంగా మొదలైంది. ఆ గ్యాప్‌లో వేరే రెండు సినిమాలు చేయడం జరిగింది. టెక్నికల్ గా నేను ఫస్ట్ సైన్ చేసిన కథ కాంతనే.

**ఈ షూటింగ్ ఎక్స్పీరియన్స్ ఎలా అనిపించింది?**

షూటింగ్ అంతా చాలా పాజిటివ్‌గా జరిగింది. అందరం ఫ్రెండ్స్‌లా ఉండేవాళ్ళం. ఇది 2023లో విన్న కథ అప్పటి నుంచి మాకు జర్నీ ఉంది. చాలా మంచి వర్కింగ్ ఎక్స్పీరియన్స్ ఉంది. ఫ్యూర్ పెర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ క్యారెక్టర్. ఒక న్యూ కమ్మర్ కి ఇలాంటి అవకాశం దొరకడం చాలా అరుదు.

**రానా గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

రానా గారికి సినిమా అంటే చాలా ప్యాషన్. ఆయన ఎప్పుడూ సినిమా గురించే మాట్లాడుతారు. ఆయన సినిమాకి సంబంధించిన ప్రతి విషయంలో కేర్ తీసుకుంటారు. ఒక యాక్టర్‌గా రానా దగ్గర నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. ఆయన గ్రేట్ పెర్ఫార్మర్.

డైరెక్టర్ సెల్వ గురించి?

డైరెక్టర్ సెల్వ చాలా టాలెంటెడ్. చాలా మంచి మనిషి. ఆయన మంచితనం ఆయన రైటింగ్ లో కూడా కనిపిస్తుంది. కుమారి క్యారెక్టర్‌ని ఆయన రాసుకున్న విధానం నన్ను ఆశ్చర్యపరిచింది.

## క్రైమ్ ఎంటర్‌టైనర్ "రాబందు"



శ్రీమతి పులిజాల సరసమ్మ సమర్పణలో పులిజాల ఫిల్మ్స్ పతాకంపై ప్రీతి నిగమ్, రామ్, భాను ప్రసాద్, సురేష్ రాజ్, బ్రహ్మానందం రెడ్డి నటీనటులుగా జయశేఖర్ కట్ల. దర్శక త్వంలో పులిజాల సురేష్ నిర్మించిన చిత్రం "రాబందు". అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని విడుదలకు సిద్ధమైన సందర్భంగా చిత్ర ట్రైలర్ విడుదల కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. సినిమాటోగ్రఫి మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ట్రైలర్ రిలీజ్ చేసి యూనిట్ అభినందనలు తెలియ చేశారు. అనంతరం గెస్ట్‌గా వచ్చిన దర్శకుడు సముద్ర టైటిల్ సాంగ్‌ను విడుదల చేయగా చిత్ర నటి ప్రీతి నిగమ్ టీజర్ లాంచ్ చేశారు. ఇంకా సెన్సార్ బోర్డు మెంబర్ ఉపేంద్ర, రేణుకుమార్ మరియు చిత్ర యూనిట్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ప్రముఖ దర్శకుడు సముద్ర మాట్లాడుతూ..డైరెక్టర్ జయశేఖర్ నాకు మంచి మిత్రుడు..పూర్తిగా క్రైమ్ ఎంటర్‌టైన్మెంట్ గా వస్తున్న ఈ సినిమా తనకిది నాలుగో సినిమా. యానిమల్ సినిమా లాగా రాబందు టైటిల్ చాలా మాస్ ఉంది. టైటిల్ లాగే ఈ సినిమా కూడా వైలెంట్‌గా ఉంటుందనుకుంటున్నాను. ఇందులో నటించిన ప్రీతి, మా జానియర్ రాజశేఖర్ ఇలా ఈ సినిమాకు పని చేసిన ప్రతి ఒక్కరికి ఈ సినిమా మంచి లైఫ్ ఇవ్వాలని ప్రొడ్యూసర్‌కి, మా డైరెక్టర్‌కి మంచి హిట్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## 14న 'రోలుగుంట సూరి'

తెలుగు తెరపైకి వినేజ్ బ్యాక్ డ్రాప్‌లో రియలిస్టిక్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కిన మూవీ 'రోలుగుంట సూరి'. అనిల్ కుమార్ పల్లా దర్శక త్వంలో నాగార్జున పల్లా, ఆధ్యారెడ్డి, భావన నీలప్ హీరో హీరోయిన్లుగా తపస్వీ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై సౌమ్య చాందిని పల్లా నిర్మించిన ఈ



సినిమా ఈ నెల 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ హైదరాబాద్ తెలుగు ఫిలింఛాంబర్‌లో ప్రీ రిలీజ్ కార్యక్రమాన్ని నిర్వహించింది. దర్శకుడు అనిల్ కుమార్ పల్లా మాట్లాడుతూ "ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ సినిమాపై ప్రశంసలు కురిపించారు.

## గోపి గాళ్ళ గోవా ట్రిప్

తెలుగు ప్రేక్షకులు డిఫరెంట్ కాన్సెప్ట్ సినిమాలు చూడటానికి ఇష్టపడుతుంటారు. అలానే ఒరిజినాలిటీకి దగ్గరగా ఉన్న సినిమాలకి ఎప్పుడూ బ్రహ్మరథం పడుతుంటారు. అలా వచ్చిన ఎన్నో సినిమాలను ప్రేక్షకులు ఆదరించారు. ఇక తెలుగులో ఇండిపెండెంట్ ఫిలిమేకర్స్ రోహిత్ క్యాంప్ శశి గురించి ప్రత్యేకించి పరిచయాలు చేయాల్సిన అవసరం లేదు. వీళ్లు చేసిన ఎన్నో ఇండిపెండెంట్ ఫిలిమ్స్ కి మంచి ఫ్యాన్ బేస్ ఉంది. చాలామంది తెలుగు ఫిలిం ఇండస్ట్రీ దర్శక నిర్మాతలు కూడా వీళ్ళ వర్క్ చూసి ఫిదా అవుతుంటారు. స్టోరీ డిస్కషన్స్, నిరుద్యోగ నటులు వంటి సిరీస్ వీళ్లకు మంచి పేరు తీసుకొచ్చింది. ఇక ప్రస్తుతం రోహిత్, శశి దర్శకత్వం వహించిన గోపి గాళ్ళ గోవా ట్రిప్. ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతున్న తరుణంలో సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కి డైరెక్టర్ రోహిత్ శశి, మ్యూజిక్ డైరెక్టర్ రవి నిడిమర్తి, ప్రొడ్యూసర్, నటుడు సాయికుమార్, రాజు శివ రాత్రి, అతిక్ మోహన్, సాయి కుమార్, పవన్ రమేష్ హాజరయ్యారు. డైరెక్టర్ రోహిత్ అండ్ శశి మాట్లాడుతూ... ఈ సినిమాకి మొత్తం ముగ్గురు ప్రొడ్యూసర్లు, ఈ సినిమాను మొదటిసారి



మొదలుపెట్టారు. ఈ ఐడియా చెప్పిన 15 రోజు షూటింగ్‌లో ఉన్నాం. గద్వాల్ డిస్ట్రిక్ట్‌లోని ఒక రిమోట్ విలేజ్‌లో ఈ షూటింగ్ స్టార్ట్ అయింది. ఇది ఒక రకమైన రూట్ ఫిలిం. హైవే మీద ట్రావెల్ చేస్తూ గోవా దాకా రీచ్ మధ్యలో షూటింగ్ చేసాం. ఎక్కడ పర్మిషన్లు కూడా లేవు. సినిమా 90% సినిమా అవుట్ డోర్ లోనే ఉంటుంది. ఇది చాలా మెమొరబుల్ షూట్.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044